RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 128, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 19 - ఆగష్టు - 2025 , వెల రూ.5/-

## యుద్ధం ముగియాలంటే క్రిమియా, నాటో ఆశలు వదులుకోవాలి



ఉక్రెయిన్ ఆ రెండూ వదులుకోవాల్సిందే.. అప్పుడే గంటల్లో యుద్ధం ఆగిపోతుంది

ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీకి సోషల్ మీడియా ద్వారా స్పష్టమైన సందేశం

వైట్‌హౌస్‌లో జెలెన్స్కీ, ఐరోపా నేతలతో ట్రంప్ కీలక భేటీ

## భారత్‌కు అమెరికా తీవ్ర హెచ్చరిక రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు...

భారత్ చర్య ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు సమకూర్చినట్టేనని ఆరోపణ

రష్యా, చైనాలతో భారత్ సన్నిహితంగా ఉంటోందన్న వైట్‌హౌస్ సలహాదారు

వ్యూహాత్మక భాగస్వామిగా ఉండాలంటే అందుకు తగ్గట్టు నడుచుకోవాలని సూచన



అమెరికా ఆరోపణలను తిప్పికొట్టిన భారత విదేశాంగ శాఖ

## ఏపీలో భారీ వర్షాలు.. వాయుగుండంగా మారిన అల్పపీడనం...

- మంత్రులు అనగాని, గొట్టిపాటి కీలక ఆదేశాలు
- అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రులు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశాలు



- ఐదు రోజుల పాటు సముద్రంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచన

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు లీజుకు ఇచ్చాయి

- పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి
- బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్న సీఎం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్: గత ప్రభుత్వాలు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను మైనింగ్ లీజుకు ఇచ్చాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. తద్వారా జనగామ జిల్లాలోని ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలిపేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. ట్యాంక్‌బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, పాపన్న విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారని అన్నారు. చరిత్ర కలిగిన కోటలను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామని రేవంత్ రెడ్డి తెలిపారు. గాంధీ కుటుంబం ఈ దేశానికి గొప్ప వరమని, శాంతితో యుద్ధాన్ని గెలవొచ్చని మహాత్మా గాంధీ నిరూపించారని ఆయన అన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని ఆయన గుర్తు చేశారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడపాలనే ఉద్దేశంతో సోనియా గాంధీ పదవులు త్యాగం చేశారని ప్రశంసించారు.

మిగతా..2లో

## రేవంత్ చేతకానితనం వల్లే పరిశ్రమలు పారిపోతున్నాయి



- రూ. 2,800 కోట్ల కేన్స్ పెట్టుబడి గుజరాత్‌కు తరలిపోయింది
- 2 వేలమంది తెలంగాణ యువత ఉద్యోగాలకు రేవంత్ సర్కార్ గండికొట్టింది
- పదేళ్ల బీఆర్ఎస్ శ్రమ.. రేవంత్ చేతకానితనం వల్ల బూడిదలో పోసిన పన్నీరుగా మారింది



## తెలంగాణలో సంస్కరణలు.. దేశానికి దశాదిశ నిర్దేశించేలా ఉన్నాయి

హైదరాబాద్: తెలంగాణలో చేపడుతున్న సంస్కరణలు, నిర్ణయాలు.. దేశానికి దశాదిశ నిర్దేశించే స్థాయిలో ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశచరిత్రలో

# దీపావళికి 'డబుల్ బొనాంజా'

## ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ

### వాహనదారులకు కేంద్రం శుభవార్త... దీపావళికి చౌకగా కార్లు, బైకులు!

భారీగా తగ్గనున్న కార్లు, ద్విచక్ర వాహనాల ధరలు

28 శాతం జీఎస్టీ శ్లాబును 18 శాతానికి తగ్గించేందుకు కేంద్రం ప్రతిపాదన

మధ్యతరగతి, సామాన్యులకు ఊరట కల్పించడమే లక్ష్యమన్న కేంద్రం




సెప్టెంబర్‌లో భేటీ కానున్న జీఎస్టీ కౌన్సిల్, తుది నిర్ణయానికి అవకాశం

ఢిల్లీ: పండగ సీజన్‌కు ముందు సొంత వాహనం కొనాలనుకునే సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించనుంది. మిగతా..2లో



## ముంబై గణేశుడికి రూ. 474 కోట్ల బీమా..

- ముంబై జీఎస్‌బీ సేవా మండల్ గణేశుడికి రూ. 474.46 కోట్ల భారీ బీమా
- గతేడాదితో పోలిస్తే భారీగా పెరిగిన ఇన్సూరెన్స్ కవరేజీ
- విపరీతంగా పెరిగిన బంగారం, వెండి ధరలే ప్రధాన కారణం
- స్వామివారికి 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాలు

# మోదీ - షాలకు ఈసీ సాయం చేస్తోంది

ఎన్నికల సంఘాన్ని ఏమీ అనడానికి వీల్లేకుండా చట్టం తెచ్చారు

ఈసీపై చర్యలకు అవకాశం లేకుండా 2023లో కేంద్రం చట్టాన్ని తీసుకొచ్చిందన్న రాహుల్ గాంధీ

"ఒక వ్యక్తి - ఒక ఓటు" సూత్రాన్ని కాపాడడం కోసమే తమ పోరాటమని వ్యాఖ్య



ఢిల్లీ: ఎన్నికల సంఘాన్ని ఏమీ అనడానికి, ఎటువంటి చర్యలు తీసుకోవడానికి వీలులేకుండా కేంద్రం 2023లో ఓ చట్టాన్ని తీసుకువచ్చిందనిబీ ప్రధాని మోదీ, అమిత్ షాలకు ఈసీ సాయం చేయడం వల్లే ఇలా చట్టం చేసిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓటర్ల జాబితా అవకతవకలపై ప్రతిపక్షాల ఆరోపణల పట్ల ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించిన అనంతరం రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర మిగతా..2లో



## జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్... మద్దతిస్తారా?

- ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నికకు సహకరించాలని విజ్ఞప్తి
- ఎన్డీఏ అభ్యర్థిగా బరిలో ఉన్న రాధాకృష్ణన్
- బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి నేపథ్యంలో జగన్ నిర్ణయంపై ఉత్కంఠ

# ఏపీలో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలి

ఇటీవల ఏపీ ప్రభుత్వ బృందం సింగపూర్ పర్యటన వివరాలను మంత్రికి తెలియజేసిన లోకేశ్

ఏపీ అభివృద్ధి కోసం సింగపూర్ ప్రభుత్వంతో జరిపిన చర్చల గురించి వివరణ



అమరావతి: ఏపీ నుంచి ఉద్యోగాల కోసం ఇతర దేశాలకు వెళ్లే యువతకు సాఫ్ట్ స్కిల్స్ లో శిక్షణ ఇచ్చేందుకు విశాఖపట్నంలో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, డాటా సిటీ ఏర్పాటుకు కేంద్ర సహకారం అందించాలని కేంద్ర విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌కు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ విజ్ఞప్తి చేశారు. న్యూఢిల్లీలో ఈ రోజు కేంద్ర విదేశాంగశాఖ మంత్రితో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... విశాఖపట్నంలో డేటా సిటీని అభివృద్ధి చేయడం వల్ల భవిష్యత్తులో ఏపీ టెక్నాలజీ హబ్ గా తయారవుతుందని చెప్పారు. దీనికి సహకారం కావాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వలస వెళ్లే కార్మికుల సంక్షేమం, భద్రత, గౌరవాన్ని కల్పించేందుకు ప్రవాస భారతీయ బీమా యోజన వంటి పథకాలను విస్తరించాలని, సంబంధిత ఫిర్యాదుల పరిష్కారం కోసం ఏపీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఏపీలో జాతీయ, మిగతా..2లో




## పార్టీ శ్రేణులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు

పార్టీ వర్గాలతో సూపర్ సిక్స్ పథకాలపై సమీక్ష నిర్వహించిన సీఎం చంద్రబాబు

తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్న సీఎం చంద్రబాబు

స్త్రీ శక్తి పథకంపై మహిళల నుంచి మంచి స్పందన వస్తోందన్న నేతలు

## ఏపీకి 29 వేల మెట్రిక్ టన్నుల
# యూరియా కేటాయింపు

అమరావతి: కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖల మంత్రి జేపీ నడ్డాతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ముమ్మరంగా వ్యవసాయ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో యూరియా కొరత ఉందని, వెంటనే రాష్ట్రానికి అవసరమైన యూరియా కేటాయించాలని కోరారు. దీనిపై కేంద్రమంత్రి నడ్డా స్పందిస్తూ... ఈనెల 21నాటికి ఆంధ్రప్రదేశ్ కు 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయిస్తామని, రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో స్థానిక పరిశ్రమల అభివృద్ధి, యువతకు ఉపాధి కోసం ప్లాస్టిక్ పార్క్ ఏర్పాటుకు సహకారం అందించాలని మంత్రి లోకేశ్ కోరగా, జేపీ నడ్డా ఆమోదం తెలిపారు. విశాఖపట్నంలో నేషనల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన 100 ఎకరాల భూమి సిద్ధంగా ఉందని లోకేశ్ చెప్పారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 14 నెలలుగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని లోకేశ్ ఈ సందర్భంగా కేంద్రమంత్రికి వివరించారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు సహకారం అందించాలని విజ్ఞప్తిచేశారు. కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం, అమరావతి రాజధాని పనులు మళ్లీ పట్టాలెక్కాయని చెప్పారు. డబుల్ ఇంజన్ సర్కారుతో ఆంధ్రప్రదేశ్ వేగవంతంగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు.

# దీపావళికి 'డబుల్ బొనాంజా'

ఢిల్లీ: పండగ సీజన్‌కు ముందు సొంత వాహనం కొనాలనుకునే సామాన్యులు, మధ్యతరగతి ప్రజలకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించనుంది. కార్లు, ద్విచక్ర వాహనాలపై ప్రస్తుతం ఉన్న వస్తు, సేవల పన్ను (జీఎస్టీ)ను గణనీయంగా తగ్గించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ దీపావళికి సామాన్యులకు 'డబుల్ బొనాంజా' అందిస్తామని, వస్తువుల ధరలు తగ్గేలా జీఎస్టీలో సంస్కరణలు తీసుకొస్తామని స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించడంతో ఈ వార్తకు మరింత ప్రాధాన్యత చేకూరింది. ప్రస్తుతం దేశంలో అమలవుతున్న నాలుగు అంచెల జీఎస్టీ విధానాన్ని రెండు శ్లాబులకు పరిమితం చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. 5 శాతం, 18 శాతం శ్లాబులను మాత్రమే కొనసాగించాలని తన ప్రతిపాదనను జీఎస్టీ కౌన్సిల్‌కు పంపింది. రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో కూడిన ఈ కౌన్సిల్ సెప్టెంబర్‌లో సమావేశమై ఈ ప్రతిపాదనపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఈ మార్పులు అమలైతే ప్రస్తుతం 28 శాతం పన్ను పరిధిలో ఉన్న అనేక వస్తువులు, ముఖ్యంగా కార్లు, బైకులు 18 శాతం శ్లాబులోకి వస్తాయి. ప్రస్తుతం ప్యాసింజర్ కార్లపై 28 శాతం జీఎస్టీతో పాటు ఇంజిన్ సామర్థ్యం, పొడవును బట్టి 1 శాతం నుంచి 22 శాతం వరకు పరిహార సెస్సు విధిస్తున్నారు. దీనివల్ల మొత్తం పన్ను భారం 50 శాతం వరకు ఉంటోంది. అదేవిధంగా, ద్విచక్ర వాహనాలపై కూడా 28 శాతం జీఎస్టీ అమలవుతోంది. కొత్త విధానంలో 12 శాతం, 28 శాతం శ్లాబులను తొలగించనుండటంతో మాస్ మార్కెట్ కార్లు, బైకుల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది. అయితే, లగ్జరీ కార్లు వంటి కొన్ని వస్తువులపై 40 శాతం వరకు ప్రత్యేక పన్ను విధించే అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. ఈ దీపావళికి ప్రజలకు మేం ఓ బహుమతి అందిస్తున్నామని, సామాన్యులకు అవసరమైన వస్తువులపై పన్నులు భారీగా తగ్గుతాయని ప్రధాని మోదీ తెలిపారు. "దీనివల్ల రోజువారీ వస్తువులు చాలా చౌకగా మారతాయి. ఇది ఆర్థిక వ్యవస్థకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తుంది" అని ఆయన వివరించారు. పెరిగిన ఉత్పాదక వ్యయం, అధిక వడ్డీ రేట్ల కారణంగా కొన్నేళ్లుగా ఎంట్రీ-లెవెల్ కార్లు, బైకుల అమ్మకాలు తగ్గుముఖం పట్టాయి. ఈ నేపథ్యంలో పన్నులు తగ్గించాలని మారుతీ సుజుకీ, హీరో మోటోకార్ప్ వంటి ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీలు చాలాకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. జీఎస్టీ తగ్గింపు వార్తల నేపథ్యంలో నిఫ్టీ ఆటో ఇండెక్స్ ఒక్కరోజే 4.61 శాతం మేర లాభపడటం గమనార్హం.

# ఏపీలో డేటా సిటీ ఏర్పాటుకు సహకారం అందించాలి

మొదటి పేజి తరువాయి

ఏపీలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్కిల్ కాంక్లేవ్ నిర్వహణలో భాగస్వామ్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వలస కార్మికులకు ఓవర్సీస్ ట్రైనింగ్, మైగ్రేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ కోసం ఫాస్ట్ ట్రాక్ అనుమతులతో పాటు నిధులు మంజూరు చేయాలని మంత్రి నారా లోకేశ్ కోరారు. ఇటీవల సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బృందం సింగపూర్ పర్యటన వివరాలు.. వివిధ రంగాల్లో రాష్ట్ర అభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో జరిగిన చర్చల గురించి లోకేశ్ వివరించారు. దీనికి మీ పూర్తి సహకారం కావాలని లోకేశ్ మంత్రి జైశంకర్‌ను కోరారు. ఏపీకి చెందిన సుమారు 35 లక్షల మంది ప్రవాసాంధ్రులు విదేశాల్లో ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఉన్నారు. అమెరికాలో 10 లక్షలు, గల్ఫ్ దేశాల్లో 8 లక్షలు, ఐరోపా దేశాల్లో 4 లక్షల మంది ప్రవాసాంధ్రులు ఉన్నారు. యూఎస్ లో అక్కడి ప్రజల తలసరి ఆదాయం 70 వేల డాలర్లు కాగా, ప్రవాసాంధ్రుల తలసరి ఆదాయం 1,26,000 డాలర్లుగా ఉందన్నారు. ఐరోపా దేశాలు, ఆస్ట్రేలియా, జపాన్, కొరియా, తైవాన్ లతో మొబిలిటీ, మైగ్రేషన్ భాగస్వామ్యాలను ఏర్పాటు చేయడంలో కేంద్ర చర్యలు అభినందనీయమని, ప్రపంచ నైపుణ్య రాజధానిగా భారత్ ను తీర్చిదిద్దే ప్రయత్నాలకు ఏపీ పూర్తి మద్దతునిస్తుందని తెలిపారు. కార్మికుల భద్రత, ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి అవసరమైన పర్యావరణ వ్యవస్థను నిర్మించడం, రాష్ట్రస్థాయిలో ఆయా ఒప్పందాలను అమలు చేయడంలో ఏపీ ముందంజలో ఉంటుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. స్కిల్ డెవలప్ మెంట్, ఇనిస్టిట్యూషనల్ పార్టనర్ షిప్స్ కోసం నైపుణ్య భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడంలో ఏపీ ప్రభుత్వం చురుగ్గా పనిచేస్తోందని తెలిపారు. ఇందులో రష్యా, ఆస్ట్రేలియా వంటి దేశాలతో కలిసి జాయింట్ ట్రైనింగ్ అండ్ ఎసెస్ మెంట్ పై ట్విన్నింగ్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. వివిధ పారిశ్రామిక సంస్థలు, ఉద్యోగార్థులను అనుసంధానించే ఏకీకృత వేదికగా నైపుణ్యం పోర్టల్ ను త్వరలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. నైపుణ్యం కలిగిన యువతకు విదేశాల్లో ఉద్యోగావకాశాలను కల్పించడానికి, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రప్పించడానికి జపాన్, కొరియా, తైవాన్లతో కలసి మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్టనర్ షిప్ అరేంజ్ మెంట్ ఉమ్మడి ప్రాజెక్టుల ఏర్పాటుపై దృష్టి సారించామని వివరించారు. ఏపీ యువతకు మెరుగైన విదేశీ ఉద్యోగావకాశాల కల్పనకు కేంద్రం నుంచి రాష్ట్రానికి డేటా షేరింగ్ సహకారాన్ని అందించాల్సిందిగా కేంద్రమంత్రి జైశంకర్ కు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో సంస్కరణలు..
## దేశానికి దశాదిశ నిర్దేశించేలా ఉన్నాయి

హైదరాబాద్: తెలంగాణలో చేపడుతున్న సంస్కరణలు, నిర్ణయాలు.. దేశానికి దశాదిశ నిర్దేశించే స్థాయిలో ఉన్నాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా కులగణన చేపట్టామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చట్టం చేశామని తెలిపారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు దేశంలోనూ అమలుకు దారి తీశాయని వివరించారు. ప్రభుత్వ విధాన నిర్ణయాలను ప్రతి గ్రామం, ఇంటికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజాప్రభుత్వం తెలంగాణలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తోందని వివరించారు. కాంగ్రెస్ మూల సిద్ధాంతం సామాజిక న్యాయమని తెలిపారు.

## మోదీ - షాలకు ఈసీ
# సాయం చేస్తోంది

బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ఆయన ఆరోపణలు చేశారు. బిహార్‌లో ఓట్ల చోరీకి ఇది ఒక మార్గం కావచ్చని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు ఎన్నికల సంఘం సహాయం చేస్తోందని విమర్శించారు. బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' తొలిరోజు ముగింపు సభలో రాహుల్ మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఎన్నికల సంఘం మీడియా సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. 2023లో కేంద్రం ఓ చట్టం తీసుకొచ్చింది. దాంతో, ఎన్నికల కమిషనర్లపై కేసులు పెట్టలేని పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే మోదీ, షాలకు ఈసీ సహకరిస్తోందని, ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సీసీ టీవీ ఫుటేజీ విషయంలో ప్రభుత్వం చట్టాన్ని ఎందుకు మార్చిందని ఆయన ప్రశ్నించారు. "ఒక వ్యక్తి - ఒక ఓటు" సూత్రాన్ని కాపాడేందుకు తాము పోరాటం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అయితే, రాహుల్ గాంధీ ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండించింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. "ఈసీకి ఎలాంటి పక్షపాతాలు లేవు. అన్ని పార్టీలను సమానంగా చూస్తాం. ఓట్ల చోరీ అని అనవసర అనుమానాలు లేవనెత్తడాన్ని ఖండిస్తున్నాం. రాజ్యాంగ సంస్థలను అవమానించకూడదు. రాహుల్ గాంధీ వారం రోజుల్లోగా దీనిపై అఫిడవిట్ సమర్పించాలి. లేనిపక్షంలో ఆయన ఆరోపణలను నిరాధారమైనవిగా పరిగణిస్తాం" అని స్పష్టం చేశారు.

# ముంబై గణేశుడికి రూ. 474 కోట్ల బీమా..

ఢిల్లీ: దేశంలోనే అత్యంత సంపన్న గణేష్ మండలిగా పేరుగాంచిన ముంబై కింగ్స్ సర్కిల్‌లోని జీఎస్‌బీ సేవా మండల్, ఈ ఏడాది గణేష్ చతుర్థి ఉత్సవాల కోసం భారీ బీమా చేయించింది. ఈ సంవత్సరం ఏకంగా రూ. 474.46 కోట్ల విలువైన బీమా పాలసీని తీసుకోవడం విశేషం. గత ఏడాది ఈ మొత్తం రూ. 400 కోట్లుగా ఉండగా, ఈసారి గణనీయంగా పెరిగింది.

బంగారం ధరలే కారణం

ఈ బీమా కవరేజీ ఇంత పెద్ద మొత్తంలో పెరగడానికి ప్రధాన కారణం బంగారం, వెండి ఆభరణాల విలువ పెరగడమేనని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం స్వామివారికి అలంకరించే 66 కిలోల బంగారం, 336 కిలోల వెండి ఆభరణాల విలువ అధికంగా ఉంది. గత సంవత్సరం 10 గ్రాముల బంగారం ధర రూ. 77,000 ఉండగా, ప్రస్తుతం అది రూ. 1,02,000కి చేరింది. ఈ కారణంగానే కేవలం ఆభరణాల రక్షణ కోసం తీసుకున్న 'ఆల్-రిస్క్' పాలసీ విలువ గత ఏడాది రూ. 43 కోట్ల నుంచి ఈసారి రూ. 67 కోట్లకు పెరిగింది.

విభాగాల వారీగా బీమా వివరాలు

ఈ మొత్తం రూ. 474.46 కోట్ల పాలసీలో అధికభాగం వాలంటీర్లు, పూజారులు, వంట సిబ్బంది, భద్రతా సిబ్బంది వంటి వారి వ్యక్తిగత ప్రమాద బీమా కోసమే కేటాయించారు. దీని విలువ రూ. 375 కోట్లుగా ఉంది. మండపానికి వచ్చే భక్తులు, పండల్, ఇతర నిర్మాణాల రక్షణ కోసం ప్రజా బాధ్యత (పబ్లిక్ లయబిలిటీ) కింద రూ. 30 కోట్ల కవరేజీని తీసుకున్నారు. అగ్నిప్రమాదాలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి రక్షణ కోసం తీసుకున్న బీమా విలువలో మార్పు లేదు. ఇది గత సంవత్సరం మాదిరిగానే రూ. 2 కోట్లుగా ఉంది. అదనంగా, ఉత్సవాలు జరిగే ప్రాంగణం కోసం మరో రూ. 43 లక్షల పాలసీని కూడా తీసుకున్నట్లు న్యూ ఇండియా అస్యూరెన్స్ సంస్థ వెల్లడించింది.

## ఢిల్లీలో మంత్రి లోకేశ్...
# ఏపీ రోడ్ల అభివృద్ధిపై గడ్కరీకి కీలక ప్రతిపాదనలు

అమరావతి: విజయవాడ బెంజి సర్కిల్ వద్ద ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా కానూరు -మచిలీపట్నం నడుమ 6లైన్ల రోడ్డు విస్తరణకు వెంటనే ఉత్తర్వులు జారీచేయాలని కేంద్ర ఉపరితల రోడ్డు రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. లోకేశ్ నేడు ఢిల్లీలో కేంద్రమంత్రితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఇప్పటికే సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన కానూరు -మచిలీపట్నం రోడ్డు విస్తరణ ద్వారా విజయవాడలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతో పాటు రాజధాని ప్రాంత అభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తెలిపారు. హైదరాబాద్ - అమరావతి మధ్య కనెక్టివిటీలో ఎన్ హెచ్ - 65 కీలక పాత్ర పోషిస్తుందని, ఇప్పటికే మంజూరైన హైదరాబాద్- గొల్లపూడి రహదారి విస్తరణ ప్రాజెక్టును అమరావతితో అనుసంధానించేలా అదనపు పోర్టు లింకేజిని డీపీఆర్ లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. విజయవాడ నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి తూర్పు బైపాస్ రోడ్డు నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు "ఎన్ హెచ్ -16 వెంట విశాఖపట్నంలో 20 కి.మీ.లు, విజయవాడలో 14.7 కి.మీ.ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్ ప్లస్ మెట్రో కారిడార్లను నాగపూర్ మోడల్ లో అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైంది. ఇందుకు సంబంధించి ఎన్ హెచ్ఏఐ, రాష్ట్ర మెట్రో రైల్ కార్పొరేషన్ ఉమ్మడి భాగస్వామ్యంతో డీపీఆర్ రూపకల్పన, వ్యయాన్ని భరించే అంశంపై చర్చ జరిగింది. ఏపీలో రీజనల్ కనెక్టివిటీ, డెవలప్ మెంట్ కారిడార్ల అభివృద్ధిలో భాగంగా కర్నూలు - ఎమ్మిగనూరు రహదారి విస్తరణ, బైపాస్ రోడ్డు నిర్మాణం, వినుకొండ-గుంటూరు నడుమ ఎన్ హెచ్ 544డి, కాకినాడ పోర్టు-ఎన్ హెచ్ 216 నడుమ దక్షిణ రహదారి, కాణిపాక వినాయక దేవాలయం లింకు రోడ్డు నిర్మాణ పనుల చేపట్టాలి" అని గడ్కరీని కోరారు. బెంగుళూరు - చెన్నై (ఎన్ఇ-7) రహదారికి డైరెక్టర్ కనెక్టవిటీ కోసం కుప్పం-హొసూరు - బెంగుళూరు నడుమ 56 కి.మీ.ల మేర రూ.3వేల కోట్లతో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి వేగంగా అనుమతులు మంజూరు చేయాలని లోకేశ్ కేంద్రమంత్రికి విన్నవించారు. కుప్పం ఏరియా డెవలప్ మెంట్ అథారిటీ (కాడా) ప్రాంతంలో పారిశ్రామిక పార్కు అభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా మంత్రి లోకేశ్... గడ్కరీ దృష్టికి తీసుకెళ్లారు. రోడ్డు భద్రతా ప్రమాణాల మెరుగుదల, ట్రాఫిక్ రద్దీ నిర్వహణ, లాజిస్టిక్స్, పాసింజర్ కారిడార్ల ఇంటిగ్రేషన్ ఆవశ్యకతను వివరించారు. కేంద్రప్రభుత్వ సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతమైన భూసేకరణకు ఏపీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. స్థిరమైన మోడరన్ కనెక్టివిటీ కోసం గ్రీన్ కారిడార్లు, అధునాతన టోలింగ్, రియల్ టైమ్ ట్రాఫిక్ సమాచార వ్యవస్థల అభివృద్ధిలో కేంద్రం భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తిచేశారు.

# జగన్‌కు రాజ్‌నాథ్ సింగ్ ఫోన్... మద్దతిస్తారా?

అమరావతి: జాతీయ రాజకీయాల్లో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ఫోన్ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థి రాధాకృష్ణన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు సహకరించాలని ఆయన జగన్‌ను కోరారు. ఇటీవలే కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీపై జగన్ పరోక్ష విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ ఫోన్ కాల్‌కు రాజకీయంగా ప్రాధాన్యత ఏర్పడింది. ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియ జరుగుతున్న సమయంలో, ఎన్డీఏ తమ అభ్యర్థిగా రాధాకృష్ణన్‌ను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆయన ఎన్నికను ఏకగ్రీవం చేసే ప్రయత్నాల్లో భాగంగా బీజేపీ నాయకత్వం వివిధ పార్టీల మద్దతు కూడగడుతోంది. ఈ క్రమంలోనే రాజ్‌నాథ్ సింగ్ స్వయంగా జగన్‌తో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ప్రస్తుతం తెలుగుదేశం, జనసేన పార్టీలతో కూటమిలో కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో తన రాజకీయ ప్రత్యర్థులతో కలిసి ఉన్న బీజేపీకి జగన్ మద్దతు ఇస్తారా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. దీంతో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జగన్ తీసుకోబోయే నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# రేవంత్ చేతకానితనం వల్లే పరిశ్రమలు పారిపోతున్నాయి

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్ధత, సీఎం రేవంత్ రెడ్డి చేతకాని పాలనతో పరిశ్రమలు తెలంగాణ నుంచి పారిపోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ చేతకాని పాలనతో రూ. 2,800 కోట్ల కేన్స్ పెట్టుబడి గుజరాత్‌కు తరలిపోయిందని విమర్శించారు. ప్రత్యక్షంగా 2 వేలమంది తెలంగాణ యువత ఉద్యోగాలకు రేవంత్ సర్కార్ గండికొట్టిందని ధ్వజమెత్తారు. పదేళ్ల బీఆర్ఎస్ శ్రమ.. రేవంత్ చేతకానితనం వల్ల బూడిదలో పోసిన పన్నీరుగా మారిందన్నారు. ఢిల్లీకి ఏటీఎంలా రాష్ట్రాన్ని వాడుకోవడమే కాంగ్రెస్ ఏకైక అజెండా అని కేటీఆర్ మండిపడ్డారు.

ఇదొక "చెత్త" సర్కారు!

రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్తకుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయని ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు కేటీఆర్ "ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాలు రోగులతో కిటకిటలాడుతున్నాయి. బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం "ఆర్ఆర్ ట్యాక్స్" వసూళ్లలో బిజీగా ఉన్నారు! ' అని విమర్శించారు.

## భారత్‌కు అమెరికా తీవ్ర హెచ్చరిక
## రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు...

ఢిల్లీ: రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్న విషయంలో భారత్‌పై అమెరికా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ చర్యలను తక్షణమే నిలిపివేయాలని, లేనిపక్షంలో అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్య హోదాపై ప్రభావం పడుతుందని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో హెచ్చరించారు. అయితే, ఈ ఆరోపణలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. తమను అన్యాయంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని, అమెరికా సహా ఐరోపా దేశాలు కూడా రష్యాతో ఇప్పటికీ వాణిజ్యం చేస్తున్నాయని గుర్తు చేసింది. 'ఫైనాన్షియల్ టైమ్స్' పత్రికలో రాసిన ఒక వ్యాసంలో పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనడం వల్ల, పరోక్షంగా ఉక్రెయిన్‌పై మాస్కో చేస్తున్న యుద్ధానికి నిధులు సమకూరుస్తున్నట్టే అవుతుందని ఆయన ఆరోపించారు. "భారత్ ఒకే సమయంలో రష్యా, చైనాలతో సన్నిహితంగా మెలుగుతోంది. అమెరికాకు వ్యూహాత్మక భాగస్వామిగా కొనసాగాలనుకుంటే, అందుకు తగినట్టుగా భారత్ ప్రవర్తించడం మొదలుపెట్టాలి" అని ఆయన స్పష్టం చేశారు. నవారో చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ, తమ దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది. కేవలం భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం సరికాదని, అమెరికా, ఐరోపా సమాఖ్య దేశాలు కూడా రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. భారత్-అమెరికా మధ్య 25-29 తేదీల్లో జరగాల్సిన వాణిజ్య చర్చలు రద్దయిన తర్వాత పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో ట్రంప్ విధించిన అదనపు టారిఫ్‌లు ఈ నెల 27 నుంచి అమలులోకి రానున్నాయి. దీంతో భారత వస్తువులపై అమెరికా సుంకాలు 50 శాతానికి చేరనున్నాయి.

## ఏపీలో భారీ వర్షాలు..
## వాయుగుండంగా మారిన అల్పపీడనం...

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా బలపడటంతో ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేసింది. మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్ వేర్వేరుగా సమీక్షలు నిర్వహించి, క్షేత్రస్థాయి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వర్షాల కారణంగా ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రానున్న ఐదు రోజుల పాటు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని ఆయన స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. కృష్ణా, గోదావరి నదుల పరీవాహక ప్రాంతాలతో పాటు తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద పరిస్థితిని నిరంతరం గమనిస్తూ, అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని రెవెన్యూ, పోలీస్ అధికారులకు మంత్రి ఆదేశాలిచ్చారు. ప్రజల ఆస్తి, ప్రాణ నష్ట నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. మరోవైపు, రాష్ట్రంలో విద్యుత్ సరఫరాపై ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమీక్ష నిర్వహించారు. భారీ వర్షాలు, ఈదురు గాలుల వల్ల విద్యుత్ వ్యవస్థకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా కరెంట్ స్తంభాలు దెబ్బతింటే తక్షణమే పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వర్ష ప్రభావిత జిల్లాల్లోని పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తనకు నివేదికలు పంపాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు అందుబాటులో ఉండాలని మంత్రి గొట్టిపాటి గట్టిగా సూచించారు.

# పార్టీ శ్రేణులకు సీఎం చంద్రబాబు కీలక సూచనలు

అమరావతి: తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలకు పార్టీ అధినేత, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై జరుగుతున్న తప్పుడు ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల అమలు తీరు, ప్రజల నుంచి వస్తున్న స్పందనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా అన్నదాత సుఖీభవ పథకంపై నిర్వహించిన ర్యాలీలు, ప్రచార కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉచిత బస్సు ప్రయాణ సేవలకు (స్త్రీశక్తి పథకం) అన్ని ప్రాంతాల్లో ప్రజల నుంచి విశేషమైన స్పందన లభిస్తోందని పార్టీ విభాగాల ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు వివరించారు. దీనిపై సంతోషం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి.. ప్రజల్లో పథకాలపై పెరుగుతున్న విశ్వాసం ప్రభుత్వానికి మరింత మేలు చేస్తుందని అన్నారు.

### వైసీపీ తప్పుడు ప్రచారాలపై ఆగ్రహం

వైసీపీ, అనుబంధ మీడియా ఉచిత బస్సు పథకం విషయంలో తప్పుడు ప్రచారం చేస్తోందని పార్టీ వర్గాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చాయి. దీనిపై స్పందించిన చంద్రబాబు నాయుడు.. ఈ తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని, వాస్తవాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని నేతలకు సూచించారు. పథకాల అమలులో ఎమ్మెల్యేలు, మంత్రులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని స్పష్టం చేశారు. ప్రజలతో మమేకం అవ్వడం ద్వారానే ప్రభుత్వ పథకాలకు విశ్వసనీయత పెరుగుతుందని చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# యుద్ధం ముగియాలంటే
# క్రిమియా, నాటో ఆశలు వదులుకోవాలి

అమెరికా: రష్యాతో యుద్ధాన్ని ముగించాలంటే ఉక్రెయిన్ రెండు కీలకమైన అంశాలను వదులుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. రష్యా ఆక్రమించిన క్రిమియాను తిరిగి దక్కించుకోవాలనే ఆలోచనను, నాటో కూటమిలో చేరాలనే ఆశను విరమించుకుంటే యుద్ధం దాదాపు తక్షణమే ముగిసిపోతుందని ఆయన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి సూచించారు. ఈ రోజు జెలెన్‌స్కీ, పలువురు ఐరోపా అగ్రనేతలతో వైట్‌హౌస్‌లో జరగనున్న అత్యంత కీలక సమావేశానికి ముందు ట్రంప్ ఈ సంచలన వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆదివారం తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ చేశారు. "ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తలుచుకుంటే యుద్ధాన్ని వెంటనే ఆపవచ్చు. లేదా పోరాటాన్ని కొనసాగించవచ్చు. కానీ ఒబామా హయాంలో కోల్పోయిన క్రిమియా తిరిగి రాదు. ఉక్రెయిన్ నాటోలో చేరలేదు. కొన్ని విషయాలు ఎప్పటికీ మారవు" అని ఆయన పేర్కొన్నారు. ఈ షరతులు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఎప్పటినుంచో పెడుతున్న డిమాండ్లకు దగ్గరగా ఉండటంతో ఐరోపా దేశాల్లో ఆందోళన మొదలైంది. సోమవారం జెలెన్‌స్కీతో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, జర్మనీ నేత ఫ్రెడ్రిక్ మెర్జ్, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ వంటి అగ్రనేతలు వైట్‌హౌస్‌కు రానున్నారు. ఈ భేటీలో పుతిన్ షరతులను అంగీకరించేలా జెలెన్‌స్కీపై ట్రంప్ ఒత్తిడి తీసుకురావొచ్చని వారు ఆందోళన చెందుతున్నారు. శాంతి ఒప్పందంలో భాగంగా అమెరికా ఎలాంటి భద్రతా హామీలు ఇస్తుందనే దానిపై స్పష్టత కోరాలని ఐరోపా నేతలు భావిస్తున్నారు. ఇటీవలే అలస్కాలో ట్రంప్, పుతిన్‌తో సమావేశమయ్యారు. ఆ తర్వాత యుద్ధ విరమణ కాకుండా పూర్తిస్థాయి శాంతి ఒప్పందంపై దృష్టి పెట్టినట్టు ట్రంప్ ప్రకటించారు. ఈ ఒప్పందంలో భాగంగా తూర్పు ఉక్రెయిన్‌లోని డాన్‌బాస్ ప్రాంతం (దొనెట్స్క్, లుహాన్స్క్) పూర్తి నియంత్రణను రష్యాకు అప్పగించి, బదులుగా దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖేర్సన్, జపోరిజియా ప్రాంతాల్లో రష్యా దాడులను నిలిపివేయాలనే ప్రతిపాదనను ట్రంప్ సమర్థించినట్లు సమాచారం. ఈ పరిణామాలపై జెలెన్‌స్కీ స్పందిస్తూ, పుతిన్ ఇచ్చే హామీల కంటే ట్రంప్ ఇచ్చే భద్రతా హామీలే తమకు ముఖ్యమని అన్నారు. మరోవైపు, ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ మాట్లాడుతూ, రష్యా ప్రతిపాదిస్తున్న శాంతి కేవలం ఉక్రెయిన్ లొంగిపోవడమే అవుతుందని విమర్శించారు. అయితే, ఈ ఆరోపణలను రష్యా తీవ్రంగా ఖండించింది. ఏదేమైనా, ఈ రోజు జరగనున్న వైట్‌హౌస్ సమావేశం ఉక్రెయిన్ భవిష్యత్తును నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించనుంది.

## కొత్త ప్రాజెక్టులకు మద్దతు ఇవ్వండి
## నిర్మలా సీతారామన్ కు మంత్రి లోకేశ్ విజ్ఞప్తి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సోమవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి కేంద్రం అందిస్తున్న ఆర్థిక సహకారానికి లోకేశ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని, ప్రభుత్వ ప్రాధాన్యతలను నిర్మలా సీతారామన్‌కు వివరించారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తలపెట్టిన కొత్త ప్రాజెక్టులకు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా లోకేశ్ ఆమెను కోరారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. నారా లోకేశ్ ఇవాళ ఢిల్లీ పర్యటనలో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఆయన కేంద్రమంత్రులు జై శంకర్, జేపీ నడ్డా, నితిన్ గడ్కరీలను కలిసి రాష్ట్ర ప్రాజెక్టులపై కీలక ప్రతిపాదనలు చేశారు.

# సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు లీజుకు ఇచ్చాయి

సోనియా గాంధీ పదవులు త్యాగం చేశారని ప్రశంసించారు. భారతదేశం మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించిందని వ్యాఖ్యానించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమేనని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలో కులగణన సర్వే చేశామని, అందులో తప్పులుంటే చూపాలని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు శాసనసభ వేదికగా సవాల్ విసిరామని ఆయన గుర్తు చేశారు. తప్పులు చూపితే క్షమాపణ కూడా చెబుతానని చెప్పానన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణనను తప్పుపట్టవద్దని విజ్ఞప్తి చేశారు. దీనిని తప్పుపడితే బహుజనులకు వందేళ్ల వరకు న్యాయం జరగదని వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఐదు నెలలుగా పెండింగ్‌లో పెట్టిందని విమర్శించారు. బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీలు కలిపితే రిజర్వేషన్లు 70 శాతానికి చేరుకుంటాయని అన్నారు. కానీ గత ప్రభుత్వం తెలంగాణలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వకుండా చట్టం చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన చట్టమే ఇప్పుడు అడ్డంకిగా మారిందని ఆరోపించారు

రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. దేశంలో ఏ రాష్ట్రం చేయని పనిని తెలంగాణలో మేం చేసి చూపించాం. పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా కులగణన చేసి చూపించాం. కులగణన ద్వారా బహుజనుల సంఖ్య 56.33 శాతంగా తేల్చాం. విద్య, ఉద్యోగ, ఉపాధితో పాటు రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు వేర్వేరు చట్టాలు చేసి కేంద్రానికి పంపాం.

గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపంగా మారింది.అందుకే చట్టాన్ని సవరిస్తూ ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపితే.. గవర్నర్ రాష్ట్రపతికి పంపారు.ఐదు నెలలు గడిచినా



బిల్లులను ఆమోదించకపోవడంతో బహుజనుల కోసం ఢిల్లీలో ధర్నా చేశాం.బహుజనుల కోసం బీజేపీ, బీఆర్ఎస్ ఆ ధర్నాకు ఎందుకు రాలేదు? బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది కిషన్ రెడ్డి, మోదీ కాదా?. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టంలోనే లేదు.ఎందుకు అబద్ధాలతో బహుజనులకు అన్యాయం చేయాలని చూస్తున్నారు?.నాగ్ పూర్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ లో బీసీలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించగలరా?. 56 ఏళ్లుగా ఇవి అమలు జరుగుతున్నాయి. మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపై చూపండి.. ఆయన సిద్ధాంతాలపై చూపొద్దు.రాహుల్ గాంధీ సూచనలను అమలు చేయడం మా బాధ్యత. సమస్య వచ్చినపుడు పోరాడేందుకు మీ నైతిక మద్దతు ఉండాలి.విద్య ఒక్కటే బహుజనుల తలరాతలు మారుస్తుంది. మీకు నాణ్యమైన చదువు ఇచ్చి, ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుంది. మీరంతా ఉన్నత చదువులు చదివి రాజ్యాధికారం సాధించాలి. బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుంది. విగ్రహాలు వర్ధంతులు, జయంతుల కోసం కాదు.. వారి స్ఫూర్తిని రగిలించిందుకే.అందుకే రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయం సమీపంలో పాపన్న విగ్రహం ఏర్పాటు చేస్తున్నాం.మీ ఆకాంక్షలు నెరవేర్చే బాధ్యత ఈ ప్రభుత్వానిది, రాహుల్ గాంధీది. దొంగ ఓట్లతో, కుట్రలు కుతంత్రాల ద్వారా కాంగ్రెస్ మహారాష్ట్రలో ఎన్నికల కమిషన్ నాలుగు నెలల్లో కోటి ఓట్లు నమోదు చేసింది. అంబేద్కర్ పుట్టిన గడ్డ మీద రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు.దొంగ ఓట్లతో మహారాష్ట్రలో బీజేపీ అధికారంలోకి వచ్చింది. దేశ నలుమూలలా ఓట్ల చోరీ జరుగుతోంది.బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారు. బ్రతికున్న వారిని చనిపోయినట్లుగా చూపారు. ఈ కుట్రను రాహుల్ గాంధీ బయటపెట్టారు. తప్పు చేసినవారిని వదిలేసి తప్పును ప్రశ్నించిన రాహుల్ గాంధీని ఎన్నికల కమిషన్ అఫిడవిట్ అడుగుతోంది.ఇది ఎంతవరకు న్యాయం. ఓటు హక్కును దొంగిలించిన వారిని శిక్షించాలని రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారు. త్వరలో నేను, డిప్యూటీ సీఎం ఆ పాదయాత్రలో పాల్గొని మద్దతు ఇస్తాం. అక్కడే కాదు.. ఇక్కడ కూడా ఓట్ల చోరీ చేసే కుట్ర చేస్తున్నారు. అందరం కలిసికట్టుగా ఓట్ల చోరీకి పాల్పడేవారి భరతం పడదాం' అని వ్యాఖ్యానించారు.

## ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వద్దు మట్టి వినాయకుడే ముద్దు

### సూర్య పీఠం ట్రస్టు పౌండర్ ట్రస్టి - తోట సాయిబాబా.



గోకవరం నేటి శుభోదయ: గణపతి నవరాత్రుల సందర్భంగా సూర్య పీఠం ట్రస్టు ఫౌండర్ ట్రష్టి తోట సాయిబాబు పత్రికా ముఖంగా గణేష్ మండప నిర్వాహకులకు ధార్మిక సూచనలు అందించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ఆనాడు పర్యావరణ పరిరక్షణార్థం భారతీయ ఋషులు ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రులు ఈనాడు పర్యావరణానికి పెను ప్రమాదంగా మారాయని దానికి ఏకైక కారణం మట్టి గణేశునికి బదులుగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వాడడమని అన్నారు. ఔషధ లక్షణాలు కలిగిన 21 రకాల పత్రములతో పూజించిన మట్టి గణేశ ప్రతిమను నీటి యందు నిమజ్జనం చేయడం ద్వారా జల కాలుష్యము భూ కాలుష్యము నివారింపబడి జలశుద్ధి భూశుద్ధి జరుగుతాయని ఫలితంగా సమస్త జీవరాసులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతాయని ఈ విలువైన అంశమే గణేశ నిమజ్జనంలో అంతర్లీనంగా దాగివున్న అసలు సిసలైన ఆరోగ్య సూత్రమని అన్నారు. ప్రమాదకరమైన రసాయనాలతో కూడిన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు నీటి యందు నిమజ్జనం చేయడం ద్వారా నీటి కాలుష్యము భూ కాలుష్యము ఏర్పడి దాని ఫలితంగా సమస్త జీవరాసుల ఆయురారోగ్యాలపై తీవ్ర ప్రభావం ఏర్పడి అన్ని జీవరాసులు అనారోగ్యాల పాలవుతున్నాయని ఇది ధర్మ విరుద్ధమని ఇది అంత మంచి కార్యక్రమం కాదని అన్నారు. కావున ఇకనైనా గణేష మండప నిర్వహకులు విశేషించి యువకులు గణేశ నిమజ్జనంలో అంతర్లీనంగా దాగి ఉన్న అసలు సిసలైన ఆరోగ్య సూత్రాన్ని గ్రహించి వైదిక ధర్మాన్ని అనుసరించి మట్టి గణేశ ప్రతిమతోనే గణేష్ నవరాత్రులు జలపవలసిందిగా పిలుపునిచ్చారు.

## పాపన్న గౌడ్ చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివి

### నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్






నేటి శుభోదయ ప్రతినిధి శంషాబాద్: శంషాబాద్ మండలం పరిధిలోని పెద్దగోల్కొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతిని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఆయన నివాళులు అర్పించారు అనంతరం గ్రామంలో పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనే గౌడ్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాలను ఏకంచేసి తనకున్న కొద్దిపాటి సైన్యంతో ఆయుధసంపత్తితో గోల్కొండ కోటతో పాటు తెలంగాణ ప్రాంతంలోని 32 కోటలను జయించి,బడుగు బలహీనర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన భారతదేశపు తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యాదయ్య గౌడ్,శ్రీశైలం గౌడ్,వెంకటయ్య గౌడ్,నరసింహ గౌడ్,కుమార్ గౌడ్,సాత్విక్ గౌడ్ మరియు గౌడ సంఘం సభ్యులు గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణాష్టమి ఊరేగింపు ప్రమాదం పట్ల మాజీ ఎంపీ నామ విచారం

### గోఖలే నగర్ విషాదం బాధాకరం : మాజీ ఎంపీ నామ

### రామంతపూర్ ఊరేగింపు ప్రమాదంపై మాజీ ఎంపీ నామ సంతాపం



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: హైదరాబాద్ రామంతపూర్ గోఖలే నగర్ శ్రీకృష్ణాష్టమి సందర్భంగా జరిగిన ఊరేగింపులో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పవిత్రమైన వేడుకలో రథం హైటెన్షన్ విద్యుత్ వైర్‌ను తాకి ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం, పలువురు గాయపడడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ సంఘటనలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా ప్రభుత్వం, అధికారులు ముందస్తు భద్రతా చర్యలు పటిష్టం చేయాలని సూచించారు. బాధిత కుటుంబాలకు తగిన ఆర్థిక సాయం, గాయపడిన వారికి మెరుగైన వైద్యసేవలు అందేలా చూడాలని నామ ప్రభుత్వాన్ని కోరారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి, ఆగస్టు -18, (నేటి శుభోదయ): సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఘన నివాళులు అర్పించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవిత చరిత్ర, ముఖ్య అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు పాటుపడాలని జిల్లా కలెక్టర్ కోరారు. వీరోచిత పోరాటానికి, సమానత్వానికి ప్రతీకగా పాపన్న గౌడ్ నిలిచారని అన్నారు. గోల్కొండ కోట నుంచి ఈ ప్రాంతాన్ని ఆయన పాలించారని, ప్రతి వర్గాన్ని తన పాలనలో కలుపుకొని వెళ్లారని అన్నారు. ఔరంగ జేబ్ ప్రపంచంలో మంచి కీర్తి సంపాదిస్తున్న సమయంలో ఒక సామాన్య వ్యక్తి నుంచి గోల్కొండ కోటను స్వాధీనం చేసుకుని పరిపాలన చేసే స్థాయికి పాపన్న గౌడ్ ఎదిగారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం పాపన్న గౌడ్ పోరాటాలను గుర్తు చేసుకుంటూ ఆయన జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగా రెడ్డి, జిల్లా గౌడ సంఘం అధ్యక్షులు ఎం.అంజయ్య గౌడ్, మాజీ ఎం పి పి గోపగాని సారయ్య గౌడ్, గౌడ సంఘాల నాయకులు బాలసాని వెంకటేశం గౌడ్, జాగిరి అంజి గౌడ్, పడాల సతీష్ గౌడ్, మూల మల్లేశం గౌడ్,బొబ్బిలి రాజమౌళి గౌడ్, కొండ సుజాత గౌడ్, బీసీ నాయకులు తాడూరి శ్రీమాన్, నరేంద్ర, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు






# మల్కాజిగిరి సర్కిల్ లో అక్రమ నిర్మాణాల జాతర..

### ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..
### రెసిడెన్షియల్ అనుమతులతో
### కమర్షియల్ నిర్మాణాలు...
### మున్సిపల్ సిబ్బంది చేతివాటం...
### నిబంధనలకు పాతర...

నేరేడ్ మెట్, ఆగస్టు 18,నేటి శుభోదయ ప్రతినిధి : మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా రెసిడెన్షియల్ అనుమతులతో వాణిజ్య భవనాల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. కొందరు మున్సిపల్ సిబ్బంది అండదండలతో ఈ అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందని,దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు లక్షలాధి రూపాయల నష్టం వాటిల్లుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని మౌలాలీ, గౌతంనగర్, ఈస్ట్ ఆనంద్‌బాగ్, వినాయక్ నగర్, నేరేడ్‌మెట్ డివిజన్ల పరిధిలో ప్రధాన రహదారులకు ఇరువైపులా ఈ అక్రమ నిర్మాణాలు విచ్చల విడిగా వెలుస్తున్నాయి. గృహ నిర్మాణాలకు అనుమతులు పొంది, వాణిజ్య సముదాయాలుగా మార్చేస్తున్నారు. జీ ప్లస్ వన్, జీ ప్లస్ టూ అంతస్తులకు అనుమతులు తీసుకుని, అదనపు అంతస్తులు నిర్మిస్తున్నా అధికారులు కన్నెత్తి




చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ అక్రమ నిర్మాణాల వెనుక కొందరు మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది ప్రమేయం ఉన్నట్లు స్పష్టమవుతోంది. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాల్సిన అధికారులు, సిబ్బంది మామూళ్ల మత్తులో జోగుతున్నారని, అందుకే ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడటం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు చేసినా నామమాత్రపు చర్యలు తీసుకుని చేతులు దులుపుకుంటున్నారని, పారదర్శకత ఎక్కడా కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి: రెసిడెన్షియల్, కమర్షియల్ భవనాలకు పన్నుల విధానంలో చాలా వ్యత్యాసం ఉంటుంది. కమర్షియల్ భవనాలకు ఆస్తి పన్ను, ఇతర రుసుములు చాలా అధికంగా ఉంటాయి. రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహించడం వలన ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి భారీగా గండి పడుతోంది. ఈ లెక్కన ఏటా కోట్ల రూపాయల పన్నును ప్రభుత్వం కోల్పోతోంది.నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేపడితే వాటిని కూల్చివేయడంతో పాటు, వందశాతం జరిమానా విధించే అధికారం మున్సిపల్ అధికారులకు ఉంది. కానీ, మల్కాజిగిరి సర్కిల్‌లో ఈ నిబంధనను ఏమాత్రం పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. ఇదే అక్రమార్కులకు అలుసుగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను గుర్తించి ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. లేనిపక్షంలో, ఈ అక్రమ కట్టడాల జాతర యథావిధిగా కొనసాగుతూనే ఉంటుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగానికి అవమానం!

- రెడ్ బుక్ రాజ్యాంగంతో అరాచకం!!
- వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య
- కూటమి ప్రభుత్వ విధానాలపై విద్యార్థి లోకం కన్నెర్ర
- విద్యార్థుల నుంచి విద్యార్థి సంఘాలను దూరం చేసే కుట్ర
- అది రాజ్యాంగ వ్యతిరేకమని నినదిస్తూ అంబేద్కర్ పాదాల చెంత దర్నా
- ప్రభుత్వ జీవోలు తగులబెట్టి నిరసన



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: "ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మన భారతదేశం సంక్షేమం కోసం ప్రపంచంలోనే గొప్పదిగా కీర్తించబడుతున్న రాజ్యాంగాన్ని మనకు అందించారు. ఆ రాజ్యాంగం వలనే మన దేశంలో



ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. దురదృష్టం ఏమిటంటే మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మాత్రం అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవమానించే రీతిలో పాలన కొనసాగిస్తుంది. విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ ఏకంగా అంబేద్కర్ రాజ్యాంగం మాకు అక్కర్లేదని సొంతంగా రెడ్ బుక్ రాజ్యాంగాన్ని తయారు చేసుకుని రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారు." అని వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య ఆరోపించారు. కూటమి ప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్ర వ్యాపిత పిలుపులో భాగంగా వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం లాడ్జి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం పాదాల చెంత విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ విధానాలపై దుమ్మెత్తి పోశారు. కాళీ ప్లేట్లలో ప్రభుత్వ ఆర్డర్ కాపీలు పెట్టి నినాదాలతో హోరెత్తించారు. అనంతరం జీవో కాపీలను తగులబెట్టి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య మీడియాతో మాట్లాడుతూ, రెడ్ బుక్ రాజ్యాంగంతో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అవహేళన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నించే గొంతులపై కత్తి పెడుతున్నారనీ.. అక్రమ కేసులు పెడుతున్నారనీ.. అన్యాయంగా జైల్లో నిర్బంధిస్తున్నారనీ.. నిందించారు. ఆఖరికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన నిరుపేద విద్యార్థులు చదువుకునే హాస్టళ్లు, గురుకుల విద్యాలయాలు, విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసేంత నీచానికి దిగజారారని ధ్వజమెత్తారు. ఒక పక్క విద్యాసంస్థల్లో పెచ్చుమీరిన ర్యాగింగ్ విష సంస్కృతి కారణంగా అణగారిన వర్గాలకు చెందిన నిరుపేద విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని పానుగంటి ఆరోపించారు. మరోపక్క కనీసం మౌళిక వసతులు కూడా లేక సంక్షేమ హాస్టళ్లన్నీ సంక్షోభంలో కూరుకుపోయాయన్నారు. కడుపు నిండా తిండి, కంటి నిండా నిద్ర కరువై విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వారి తరుపున ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన గురుతర బాధ్యత విద్యార్థి సంఘాలపైనే ఉందన్న వాస్తవం ప్రజాస్వామ్యవాదులందరికీ తెలుసని ఆయన వ్యాఖ్యానించారు. అసలు విద్యార్థి సంఘాల ఏర్పాటు వెనకున్న ప్రధానమైన ఆవశ్యకత కూడా అదేనని ఆయన స్పష్టం చేశారు. అయితే ఒక విద్యార్థి సంఘం నాయకుడిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యార్థి సంఘాల అస్తిత్వాన్ని దెబ్బతీయాలని కుట్రలు పన్నుతోందని పానుగంటి చైతన్య ఆరోపించారు. నారా లోకేష్ గారూ ఎందుకీ నిషేధం...!? మీ అసమర్ధ పాలనలోని డొల్లతనం బయటపడుతుందనా..? కూటమి పాలనలో విద్యార్థులు పడుతున్న కష్టాలు అందరికీ తెలుస్తాయనా..? లోపభూయిష్టంగా మారిన విద్యా రంగం గుట్టు రట్టవుతుందనా..? లోకేష్ గారూ ఎందుకు నిషేధించారో చెప్పాలని పానుగంటి చైతన్య డిమాండ్ చేశారు. ఎక్కడా ఏ సమస్యా లేకుండా విద్యార్థులు హాయిగా చదువుకుంటున్న వాతావరణమే సర్వత్రా నెలకొని ఉంటే అసలు నిషేధించాల్సిన అవసరమే లేదు కదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. అంటే ఈ నిషేధం ద్వారా సంక్షేమ హాస్టళ్లన్నీ సమస్యల వలయంలో చిక్కి విలవిలలాడుతున్నాయని స్వయంగా ఒప్పుకున్నట్లేగా లోకేష్ గారూ...!? అని నిలదీసారు. ఇంత చిన్న లాజిక్ మీరెలా



మిస్సయ్యారు సార్...?? విద్యా శాఖా మంత్రిగా మీరు నిజాయితీ గల వారే అయితే ముందుగా విద్యాసంస్థలు, వసతిగృహాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. అది మానేసి విద్యార్థి సంఘాల ప్రవేశంపై నిషేధం వంటి దుర్మార్గపూరితమైన చర్యలకు దిగితే సహించేది లేదని స్పష్టం చేశారు. విద్యార్థి వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకని పక్షంలో పోరుబాట పట్టాల్సి ఉంటుందని పానుగంటి చైతన్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంపతి నాగరాజు, గుంటూరు నగర అధ్యక్షుడు గుడిశెట్టి రవీంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు రాజేష్, కరీం, కిరణ్, రామకృష్ణ, మస్తాన్, జిల్లా కార్యదర్శులు అరుణ్, సన్ని, వినయ్, సతీష్ యాదవ్, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేటేటి నవీన్, గుంటూరు తూర్పు నియోజకవర్గ అధ్యక్షుడు సాజిద్, తెనాలి నియోజకవర్గం అధ్యక్షుడు శామ్యూల్, ప్రత్తిపాడు నియోజకవర్గం అధ్యక్షుడు కెనడి, మంగళగిరి నియోజకవర్గం అధ్యక్షుడు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేస్తాం!...

### ప్రతీ సమస్యపై పోరాడేది కమ్యూనిస్టులే!...
### 16,17తేదీల్లో సి.పి.ఐ, పార్టీ జిల్లా మహాసభలు ముగిశాయి!...
### పార్టీ బలోపేతం పై దృష్టి పెడతాం!...
### పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పక్షాన నిలిచి పోరాటం చేస్తాం!...
### సి.పి.ఐ, పార్టీ మండల కార్యదర్శి కర్నాటి ఏసు!...




వి.ఆర్.పురం, ఆగస్టు 18(నేటి శుభోదయప్రతినిధి): రంపచోడవరం నియోజకవర్గం పరిధిలోని ఏజెన్సీ ప్రాంతంలో కమ్యూనిస్టు (సి.పి.ఐ) పార్టీని బలోపేతం దిశగా అడుగులు వేస్తామని ప్రతీ గ్రామంలో కమిటీలు వేసి,సి.పి.ఐ, పార్టీని నిర్మాణం



చేస్తామని,సి.పి.ఐ, పార్టీ మండల నాయకులు కర్నాటి ఏసు, స్పష్టంచేశారు. సోమవారం నేటి శుభోదయ ప్రతినిధి మాట్లాడుతూ ఏజెన్సీలోని ప్రతీ పల్లెలో సి.పి.ఐ, పార్టీ గ్రామ కమిటీల ఏర్పాటు కోసం కృషి చేస్తానని ఆయన వివరించారు. రంపచోడవరంలో జరిగిన జిల్లా మహాసభల్లో తీసుకున్న ప్రతీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ కోసం పని చేస్తామని చెప్పారు. పేదల కోసం, కార్మికుల కోసం నిరంతరం ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేస్తామని ఆయన



పేర్కొన్నారు.మండలంలో నెలకొన్న సమస్యలపై గళం విప్పుతామని,పాలక పక్షాన్ని ప్రశ్నించేది కమ్యూనిస్టులేనని ఆయన గుర్తు చేశారు. పోలవరం నిర్వాసితులు గందరగోళ సమస్య ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. త్యాగాలు మేంచేస్తే మాకు న్యాయంచేయకుండా,పాలక పక్షం రోజుకో మాట,పూటకో మాట చెప్పుతూ నిర్వాసితులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు.భయం గుప్పిట్లో బిక్కుబిక్కుమంటూ శబరి, గోదావరి,సంఘమంలో పోలవరం బ్యాక్ వాటర్ చూస్తూ!చస్తూ!జీవిస్తున్నారని అయినా కూటమి ప్రభుత్వానికి కనికరం లేకుండాపోయిందని ఆయన విమర్శలు చేశారు.2022లో అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,వరద బీభత్సాన్ని కళ్ళారాచూశారని అప్పుడుఇచ్చిన హామీలు గుర్తుకు రావడం లేదాని ఆయన ప్రశ్నించారు. పోలవరం జిల్లా అన్నారు ఏమైందని ఆయన గుర్తు చేశారు.నేను చూశాను నేను విన్నాను నాకు అధికారం ఇవ్వండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ గ్రామాలన్నింటికీ ఇంటి నిర్మాణాలు చేసి ఆర్-ఆర్ ఇచ్చి న్యాయం చేస్తామని చెప్పారు,ఏం చేశారని ఆయన ప్రశ్నించారు.అధికారంలోకి వచ్చి ఏడాదిగడిచిపోయింది, రెండో ఏడాదిలో అడుగు పెట్టాం!చూస్తూఉంటే ఈఏడాది గడిచిపోతుంది పోలవరం నిర్వాసితుల సమస్యలు ఎప్పుడూ తీర్చుతారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఎన్ని ప్రభుత్వాలు మారినా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల తలరాతలు మాత్రం మారడం లేదని ఆయన విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో అన్యాయమే, ఉచిత బస్ ప్రయాణంలో అన్యాయమే, ఏజెన్సీ వాసులన్నా! పోలవరం నిర్వాసితులన్నా ఎందుకింత సులకనభావమని ఆయన కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు.విజన్ ఉన్న నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, పోలవరం నిర్వాసితుల సమస్యలను ఒక్కసారైనా ఆలోచన చేసే టైం ముఖ్యమంత్రి లేదాని ఆయన డిమాండ్ చేశారు.పాలకపక్షం దిగిరాకపోతే ఉద్యమాలను ఉదృతం చేస్తామని పేదలను సమీకరిస్తామని కమ్యూనిస్టుల సత్తాచాటుతామని ఆయన హెచ్చరించారు.మాట్లాడిన వారిలో సీనియర్ సి.పి.ఐ, పార్టీ నాయకులు శివగిరి కామేశ్వర రావు,తోటకూర శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. మలేరియా, డెంగ్యూ, వైరల్ ఫీవర్, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు విస్తరించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. అధికారులు తక్షణమే ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. వర్షాల కారణంగా రోడ్లపై నీరు నిల్వ ఉండటం, కాలువలు పొంగిపోవడం జరుగుతున్నందున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో తగిన శానిటేషన్ చర్యలు చేపట్టాలని, డ్రైనేజీలు శుభ్రపరచడం, చెత్త పారవేయడం, బ్లీచింగ్ చల్లడం వంటి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆయన కోరారు. ప్రజలకు వైద్య సదుపాయాలు సకాలంలో అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, వైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున వీరిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కూడా నామ ప్రభుత్వాన్ని కోరారు.

### ఆశ్రమ పాఠశాలలో విద్యార్థునుల అస్వస్థత

ఇటీవల కల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థునులు వరుసగా అస్వస్థతకు గురవుతున్న సంఘటనపై నామ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థునులు ఆరోగ్యంగా ఉండేలా పాఠశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, తాగునీరు, భోజనం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన సూచించారు. ప్రభుత్వం తక్షణమే సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యం ఉంటే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

**– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొని, సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పోరాట యోధుడు పాపన్న గౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని, వారి అడుగుజాడల్లో నడవాలన్నారు. సమానత్వం, స్వాభిమానం కోసం 400 సంవత్సరాల క్రితమే గొంతెత్తిన మహనీయుడన్నారు. సర్వాయి పాపన్న కనబర్చిన పోరాటం, తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. అసమానత, వివక్షపై ధిక్కార స్వరం వినిపించి, హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారన్నారు. వివక్షకు గురియైన వర్గాలను ఐకమత్యం చేసి ముందుకు సాగారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సంక్షేమ హాస్టళ్లలో ఉచిత విద్యాబోధన, వసతితో పాటు, స్కాలర్ షిప్ లు అందజేస్తున్నామన్నారు. కుల వివక్ష లేకుండా, సమానావకాశాలు గల సమాజ స్థాపన కోసం సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో ముందుకెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్, బీసీ కుల సంఘ నాయకులు కత్తి నెహ్రూ గౌడ్, జిల్లా గౌడ సంఘ అధ్యక్షులు బొమ్మా రాజేశ్వర రావు, జి శంకర్ రావు, ఎన్. స్వరూప, ఎం. లింగయ్య, ఎన్. సురేష్, ఎ. కృష్ణ, డి. ఉపేందర్, జి. వెంకన్న, జి.ఎస్. వాసు, వెంకటప్పయ్య, జి. గోపగాని శంకర్ రావు, ఎం. మహేష్, తాటి వెంకటేశ్వర రావు, యడవల్లి సైదులు గౌడ్, అంబాల వెంకటేశ్వర్లు గౌడ్, అంబాల వెంకట నారాయణ గౌడ్, మేకల శ్రీనివాసరావు, బండి నాగేశ్వరరావు, పొడకంటి రాంబాబు, షేక్ షకీన, బలగం శ్రీనివాసరావు, మొక్క శేఖర్ గౌడ్, పెరుగు వెంకన్న, కొండెం కరుణాకర్ గౌడ్, , బీసీ కుల సంఘ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## పోమల్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో

# వీధి దీపాల ఏర్పాటుకు కృషి

**పోమల్ పల్లి గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేపిస్తున్న తాజా మాజీ డిప్యూటీ సర్పంచ్,కేశంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనుమగల్ల రమేష్**




కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): గత కొన్ని రోజులుగా విధి దీపాలు వెలగడం లేదని గ్రామస్తులు తన దృష్టికి తీసుకురాగా స్పందించి గ్రామంలో ప్రతిష్టకంగా చేపట్టే బోనాల పండుగను దృష్టిలో పెట్టుకొని రాత్రి సమయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు గ్రామంలో అన్ని వార్డ్ లలో 1నుండి 8 వార్డ్ ల లో గ్రామంలో ప్రతి కాలనీలో విద్యుత్ స్తంభాలకు విద్యుత్ దీపాలు అమర్చి ప్రజలకు ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నారు గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనుంజయకి లైట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాజా మాజీ సర్పంచ్ నిదురం కృష్ణయ్య యాదవ్,గ్రామస్థులు నిదురం చెన్నయ్య,తిరుమలయ్య,పబ్బె నరేందర్,బావండ్ల రమేష్,లైన్ మెన్ వెంకటయ్య,శివ,పబ్బె వెంకటయ్య ,పబ్బె యాదయ్య ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని/పెద్దపల్లి, ఆగస్టు -18 (నేటి శుభోదయ) : అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన స్వరూప భారీ వర్షాలకు తన ఇండ్లు కూలిపోయిందని, తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి మండలం రాఘవ పూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త బొబ్బిలి సత్యనారాయణ పెద్ద బొంకూరు గ్రామంలో సర్వే నెంబర్ 534 లో 6 ఎకరాల భూమి ఎల్.ఆర్.ఎస్ అనుమతులు తీసుకోకుండా విచ్చలవిడిగా ఓపెన్ ప్లాట్లు అమ్మకాలు కొనుగోలు జరుగుతున్నాయని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా పంచాయతీ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గోనెల రవి, ఎన్.లక్ష్మీ, ఓదెలు , రాజమల్లు గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి 59వ సర్వే నెంబర్ లో భూమి గత 40 సంవత్సరాలుగా పూర్వీకుల నుండి సాగు చేసుకుంటున్నారని, ఆ భూమి ప్రస్తుతం తన కబ్జాలో ఉందని, తనకు ఎటువంటి పట్టా లేదని మోకా పై సర్వే చేయించి పట్టాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పని చేసే అన్ని శాఖల సిబ్బందికి ఫేస్ రికగ్నిషన్ సిస్టం ద్వారా హాజరు నమోదు చేయాలని, అందరూ సమయపాలన పాటించాలని, దీనిని డిఆర్ఓ, కలెక్టరేట్ ఏఓ స్థాయిలో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. జనవరి ఒకటి నుండి ఇప్పటి వరకు మున్సిపల్ కార్పోరేషన్ వద్ద 37, జిల్లా విద్యా శాఖ అధికారి వద్ద 28, సర్వే ల్యాండ్ రికార్డ్స్ 26, ఎన్.పి.డి.సి.ఎల్ 22, జి.జి.హెచ్. 17, వైద్య ఆరోగ్య శాఖ 8, పంచాయతీ రాజ్ శాఖ వద్ద 7 జిల్లా ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీటితో పాటు సి.ఎం. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను జిల్లా అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. మన కార్యాలయాలకు ప్రజా ప్రతినిధులు పంపే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో పని వెంటనే పూర్తి చేయాలని, మనం



చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనల వివరాలను తెలుపుతూ లేఖ రాయాలని కలెక్టర్ సూచించారు. వార్తా పత్రికలో ప్రచురితమయ్యే వ్యతిరేక వార్తలపై క్షేత్రస్థాయిలో తీసుకుంటున్న చర్యల వివరాలు అందించాలని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మంగలగూడెం గ్రామానికి చెందిన కొప్పుల బుచ్చమ్మ తన భర్త నుండి



వారసత్వంగా సంక్రమించిన భూమి తన పేరు మీద రెవెన్యూ రికార్డులలో నమోదు చేయడానికి తన కుమార్తెలు అడ్డుపడుతూ, వృద్ధాప్యంలో ఉన్న తనను ఇబ్బంది పెడుతున్నారని చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖమ్మం నగరానికి చెందిన జోగుపర్తి వెంకమ్మ తన ఇద్దరు కుమారులపై గతంలో ఫిర్యాదు చేశానని, కలెక్టర్, ఫిబ్రవరి 2025 లో జారీ చేసిన ఆర్డర్ ను తన కుమారులు పాటించడం లేదని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి రాస్తూ, సీనియర్ సిటిజన్ సంరక్షణ చట్టం ప్రకారం కలెక్టర్ జారీ చేసిన అవార్డు అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు. నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ



డాక్ సేవక్ (ఎన్.యూ.జే.డి.ఎస్.) ఖమ్మం డివిజన్ సెక్రటరీ ఎం. రామ్ ప్రసాద్ రావు, భారత తపాలా శాఖలో దామాషా ప్రకారం పని చేసే గ్రామీణ తపాల సేవకులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏ.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వేంసూర్ మండలం మర్లపాడు గ్రామానికి చెందిన పిల్లి సర్వేష్ తనకు దివ్యాంగ ఫించన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం వికలాంగుల కాలనీకి చెందిన వేముల చంద్రకళ తాను ఆన్ లైన్ లో కొత్త కరెంట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకున్నా ననీ, సాధ్యమైనంత త్వరగా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి:ఏసిపి శ్రీనివాస్




రాజేంద్రనగర్, ఆగస్టు18 (నేటి శుభోదయ):గణేశ్ మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి అనుమతి తీసుకోవాలని రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు.అనుమతులు ఉంటేనే మండపంలో గణనాథులను ప్రతిష్ఠించాలని,గతేడాది రాజేంద్రనగర్,మైలార్దేవ్ పల్లి,అత్తాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో 1,005 మండపాలకు అనుమతులు ఇచ్చామన్నారు.మండపాల్లో వినాయకులను ప్రతిష్ఠించేవారు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## హైదరాబాద్ విమానాశ్రయంలో స్మార్ట్ కీయోస్కు, డిజిటల్ మ్యాప్స్‌తో ప్రయాణికులకు మరింత సునాయసం




రాజేంద్ర నగర్,ఆగస్టు 18(నేటి శుభోదయ): భారతదేశంలో వేగంగా ఎదుగుతున్న విమానాశ్రయాల గణాంకాల్లో ముందుండే రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో డిజిటల్ మార్పు దిశగా మరో పెద్ద అడుగు వేసింది.జిఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లిమిటెడ్ తాజాగా వర్చువల్ ఇన్ఫర్మేషన్ కీయోస్కు ఇంటరాక్టివ్ టర్మినల్ మ్యాప్స్‌ను ప్రారంభించింది.ప్రధాన చెక్-ఇన్ హాల్స్, బోర్డింగ్ గేట్‌లు,అరైవల్స్,బ్యాగేజ్ క్లెయిమ్ ప్రాంతాల్లో మొత్తం 10 కీయోస్కు ఏర్పాటు చేయబడినాయి.వీటి ద్వారా ప్రయాణికులకు రియల్ టైమ్ ఫ్లైట్ అప్‌డేట్స్,3డీ నావిగేషన్,ఎమర్జెన్సీ సాయంపై సమాచారం,అంతర్జాతీయ ప్రయాణికుల కోసం వైఫై యాక్సెస్,వెంటనే ఫీడ్‌బ్యాక్ ఇచ్చే అవకాశాలు లభిస్తాయి.అన్ని కీయోస్కుకు ఒకే కేంద్ర వ్యవస్థ ద్వారా సమాచారం సమకాలీకరణ జరుగుతుంది. కీయోస్కుతో కూడిన ఈ విస్తృత వ్యవస్థను కలిసి,జి హెచ్ ఐ ఎల్ తమ అధికారిక వెబ్‌సైట్ www.hyderabad.aero లో ఇంటరాక్టివ్ టర్మినల్ మ్యాప్స్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చింది.వీటివల్ల ప్రయాణికులు తాము ప్రయాణించే ముందు గేట్లు,రిటైల్ దుకాణాలు,భోజన కేంద్రాలు మరియు ఇతర ముఖ్య వసతులపై ముందుగా తెలుసుకునే వీలుంటుంది.ప్రధాన ఫీచర్లు:-స్మార్ట్ ఫ్లైట్ మేనేజ్‌మెంట్-టచ్‌స్క్రీన్ లేదా బోర్డింగ్ పాస్ స్కాన్ ద్వారా రియల్ టైమ్ ఫ్లైట్ అప్‌డేట్స్. వైఫై యాక్సెస్-అంతర్జాతీయ ప్రయాణికుల కోసం పాస్‌పోర్ట్ ఆధారిత లాగిన్.అభివృద్ధి చెందిన నావిగేషన్-మొబైల్‌కు క్యూఆర్ కోడ్ ద్వారా మార్చుకునే 3డీ మ్యాప్‌లు.ఎమర్జెన్సీ ఇంటిగ్రేషన్-మెడికల్, ఫైర్ లేదా సెక్యూరిటీ అత్యవసరాలకు ఎస్ ఓఎస్ అలర్ట్‌లు.ప్రయాణికుల ఫీడ్‌బ్యాక్ సర్వీస్‌ల మెరుగుదలకు వెంటనే అభిప్రాయం ఇచ్చే వీలుఉంది.డిజిటల్ మ్యాప్స్,పార్కింగ్, అరైవల్స్,డిపార్చర్స్ సహా ఇతర కీలక టచ్‌పాయింట్ల వివరాలతో వినియోగదారులకు అనుకూలమైన డిజైన్ జిహెచ్ ఐఎల్ సీఈఓ ప్రదీప్ పాణికర్ మాట్లాడుతూ... ఐనోవేషన్ మా ఆపరేషన్లకు, వృద్ధికి ఆధారం. ప్రపంచ స్థాయి విమానయాన హబ్‌గా మారే దిశగా ఇంత ఏళ్లిస్ మైన క్యాస్కులు,డిజిటల్ మ్యాప్స్ అమలు చేయడం మా డిజిటల్ మార్పు ప్రణాళికలో ఒక కీలక మెరుగు.ఇవి సాదా సమాచారం ఇచ్చే వ్యవస్థలు కాకుండా,ప్రయాణంలో ప్రతి దశలో ప్రయాణికులకి నిరంతర సహకారం అందించేందుకు రూపొందించబడ్డాయి.ఫ్రీక్వెంట్ ఫ్లయర్ అయినా,మొదటిసారి ప్రయాణించేవాడైనా,మా లక్ష్యం ఒకే,తేలికైన,సమర్థవంతమైన,ఇంట్యూటివ్ ప్రపంచ స్థాయి విమానాశ్రయ అనుభవాన్ని అందించడం” అని అన్నారు.




## విశ్వవిద్యాలయంలో వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీల డ్యూయల్ డిగ్రీ కౌన్సిలింగ్ ప్రారంభం



రాజేంద్ర నగర్,ఆగస్టు18(నేటి శుభోదయ): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆస్ట్రేలియా కు చెందిన వెస్టర్న్ సిడ్నీ యూనివర్సిటీలు సంయుక్తంగా అందిస్తున్న బిఎస్ సి(ఆనర్స్) అగ్రికల్చర్ కోర్స్ కి సంబంధించిన కౌన్సిలింగ్ ప్రారంభమైంది.రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయానికి చెందిన సహజ వనరులు,పర్యావరణ కేంద్రం ఆడిటోరియంలో ఉదయం పది గంటలకు ఈ కౌన్సిలింగ్ ప్రారంభమైంది.అక్షయ ప్రియ అనే అభ్యర్థికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ మొదటి సీటు కేటాయింపు పత్రాన్ని అందజేశారు.ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య చాలా దూరదృష్టితో ఆలోచించి



ఈ ఏడాది నుంచి ఈ కోర్సుని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని వచ్చారని రిజిస్ట్రార్ తెలిపారు.విదేశీ విద్యని అందిపుచ్చుకునే ఈ మహత్తర అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విద్యాసాగర్ పిలుపునిచ్చారు.ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ కె.ఝాన్సీ రాణి,డీన్ ఆఫ్ పిజి స్టడీస్ డాక్టర్ కె బి ఈశ్వరి,కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎం.మల్లారెడ్డి,విశ్వవిద్యాలయం మానవ వనరుల అభివృద్ధి కేంద్రం సంచాలకులు డాక్టర్ కె.సురేష్,పరీక్షల నియంత్రణ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## గువ్వల స్థాయిని మరిచి మాట్లాడుతున్నావు

**శంషాబాద్ బిఆరెస్ సీనియర్ నాయకులు ఉద్యమ కారులు**




రాజేంద్ర నగర్,ఆగస్టు18(నేటి శుభోదయ): నిన్న గువ్వల బాలరాజు,డాక్టర్ అర్ ఎస్ ప్రవీణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండించిన బిఆరెస్ సీనియర్ నాయకులు రాచమల్ల జయసింహ,చిన్నగండు రాజేందర్,రాచమల్ల రమేష్,గుంటి చరణ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..గువ్వల బాలరాజు తన స్థాయిని మరిచి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ గురించి పిచ్చి కూతలు కూస్తున్నాడని,ప్రవీణ్ కుమార్ గారు లక్షల మంది పేద విద్యార్థుల భవిష్యత్తును బంగారు బాటగా మార్చి ఎంతో మంది డాక్టర్లు ఇంజినీర్లు,ప్రభుత్వ ఉద్యోగులు కాంట్రాక్టర్లుగా తయ్యారూ చేశారని కానీ గువ్వల జాతికి ఎం చేశారో చెప్పాలని సవాల్ చేశారు.కార్యకర్తలు ఏడుస్తూ పార్టీ మారొద్దని మోర పెట్టుకున్నా కార్యమర్థల అభిప్రాయాలకు విలువ ఇయ్యకుండా తన సొంత ప్రయోజనాల కోసం పార్టీ మరిన గువ్వల ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు.గువ్వల మాటలు అదుపులో పెట్టుకుని తన మూలాలను గుర్తుపెట్టుకుని మాట్లాడాలని డిమాండ్ చేశారు.జాతిని పార్టీని అడ్డం పెట్టుకుని ఎదిగిన గువ్వల ఇప్పుడు జాతిని పార్టీని వదిలి ఒంటరిగా మిగిలిపోయాడని అన్నారు.

## యాదాద్రిలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు....

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**




యాదాద్రి భువనగిరి, ఆగస్టు 18 : బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గారి 375వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోల గాని జయరాములు పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం కలెక్టర్ హనుమంతరావు స్మారక చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ – “సర్దార్ సర్వాయి పాపన్న బహుజన సమాజ ఆత్మగౌరవానికి ప్రతీక. ఆయన పేదల కోసం, కూలీల కోసం, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం యుగయుగాల పాటు స్ఫూర్తిదాయకం” అని పేర్కొన్నారు. యువత ఆయన జీవితం నుండి ప్రేరణ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా, మండల నాయకులు, వివిధ ప్రజా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం, ఆయన పోరాట విశిష్టతను గుర్తు చేసుకుంటూ సభ జరిగింది.

## ఆ రోడ్డులో ప్రయాణం నరకయాతన...

**బురదలోనే ప్రయాణాలు కోనసాగిస్తున్న సాయిప్రియాంక కాలనీ వాసులు..**

**చిత్తడి రోడ్డులో విద్యార్థులు గర్భిణీలు నరకయాతన..**

**చిత్తడి రోడ్డుపై రోజు పదుల సంఖ్యలో జారిపడుతున్న వాహనదారులు..**



గోకవరం నేటి శుభోదయ: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గోకవరం పంచాయతీలోని సాయి ప్రియాంక కాలనీలో గోతులమయంగా ఉన్న రోడ్డు కాలనీవాసులకు నరకం చూపిస్తుంది.. బురద పేరుకుపోయి చిత్తడి చిత్తడిగా ఉండడంతో అటుగా వెళుతున్న వాహనదారులు జారి పడిపోతున్నారు.. ఎన్నో ఏళ్లుగా ఉంటున్న కాలనీవాసులకు ఈ రోడ్డు నరక కూపంగానే ఉంటుంది.. అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా రోడ్డు దుస్థితి మారలేదు.. వర్షాకాలం వస్తే కనీసం వెళ్లేందుకు అడుగులు ఆచితూచి నడిచి వెళ్లాల్సి వస్తుంది.. రోడ్డు మొత్తం పెద్ద పెద్ద గోతులతో బురద నీరు నిండి భయంకరంగా దర్శనమిస్తుంది.. మండలం వ్యాప్తంగా ఇటీవల రోడ్డు నిర్మాణాలు చేపట్టినప్పటికీ.. ఈ కాలనీ మాత్రం రోడ్డుకు నోచుకోలేదు.. జాతీయ రహదారినీ ఆనుకుని ఉన్న ఈ కాలనీకి, అటు పంచాయతీకి ఆదాయం ఇక్కడ నిర్మాణం నుంచే ఎక్కువగా వస్తుంది.. అయినప్పటికీ కనీసం కాలనీ వైపు అధికారులు కన్నెత్తి కూడా చూడకపోవడం, వర్షాకాలం వస్తే బురదలోనే ప్రయాణాలు కొనసాగించడం ఇబ్బందికరంగా మారుతుంది.. అనుమతులు లేని కొన్నిచోట్ల రోడ్డు నిర్మాణాలు చేపట్టారని, ఇక్కడ మాత్రం రోడ్డు మరమ్మత్తులు చేయడానికి ఎందుకు నిరాకరిస్తున్నారో తెలియడం లేదంటూ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..ఇప్పటికైనా డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్,జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా కలెక్టర్ ప్రశాంతి జోక్యం చేసుకొని మా కాలనీకు రోడ్డు నిర్మాణాన్ని చేపడతారని కాలనీ వాసులు కోరుచున్నారు..



# గత ఐదేళ్లలో బ్యాంకుల్లో 341 సైబర్ మోసాలు

### దేశవ్యాప్తంగా 2024లో 82 సైబర్ బ్యాంకింగ్ మోసాలు
### బ్యాంకు లావాదేవీలకు సైబర్ సెక్యూరిటీ ఏర్పాట్లు
### డిజిటల్ చెల్లింపులపై ఆర్ బి ఐ మాస్టర్ డైరెక్షన్
### సిఈఆర్టి - ఇన్ ఎంప్యానెల్డ్ ఆడిటింగ్ సంస్థలతో పర్యవేక్షణ
### ఎంపీ పుట్టా మహేష్ ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం



ఏలూరు, నేటి శుభోదయ ::: 2020 నుంచి దేశంలో బ్యాంకింగ్ రంగంలో సైబర్ నేరాల సంఖ్య భారీగా పెరిగిందని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి లిఖితపూర్వకంగా జవాబిచ్చారు. సైబర్ భద్రతకు సంబంధించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్ బి ఐ)కు చెందిన సైబర్ సెక్యూరిటీ అండ్ ఐటీ రిస్క్ గ్రూప్ (సిఎస్ ఐటిఈ) నిరంతరం పర్యవేక్షణ చేస్తుందని, సైబర్ భద్రతా చట్రాన్ని బలోపేతం చేయడానికి వివిధ సర్క్యులర్‌లు/మార్గదర్శకాలను ఆర్బీఐ జారీ చేస్తోందని మంత్రి తెలిపారు. ఎంప్యానెల్ చేయబడిన 200 సంస్థల ద్వారా ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం (సిఈఆర్టి- ఇన్ ) భారతీయ బ్యాంకింగ్ రంగంలోని వివిధ సంస్థల కంప్యూటర్ సిస్టమ్‌లు, నెట్‌వర్క్‌లు, వెబ్‌సైట్‌లు, క్లౌడ్ అప్లికేషన్‌లను నిరంతరం ఆడిటింగ్ చేస్తోందని, ఈ సంస్థలు గత ఐదేళ్లలో 29,751 ఆడిట్‌లను నిర్వహించాయని, ఏమైనా లోపాలు గమనిస్తే వెంటనే సంబంధిత బ్యాంకులకు తెలియచేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి బ్యాంకుల్లో సైబర్ మోసాలపై ఎంపీ పుట్టా మహేష్ అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా, రాష్ట్రాల వారీగా డేటా అందుబాటులో లేదని కేంద్ర మంత్రి చెప్పారు. మొత్తంగా దేశవ్యాప్తంగా వాణిజ్య బ్యాంకుల్లో గత ఐదేళ్లలో జరిగిన సైబర్ మోసాలను పరిశీలిస్తే 2020 లో 36, 2021 లో 59, 2022లో 98, 2023లో 66, 2024లో 82 సైబర్ నేరాలు నమోదవ్వగా, ఈ ఐదేళ్లలో ఖాతాదారులు నష్టపోయిన మొత్తం విలువ 132.97 కోట్లు అని కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి వివరించారు.

## వైభవంగా సర్ధార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు

### గ్రామంలో పండుగ వాతావరణం సంఘ చైర్మన్ " గంధసిరి ఉపేందర్"



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయ పాలెం,తెలుగునాటి చరిత్రలో ఓ వెలుగునక్షత్రంలా ప్రకాశించిన వీరశూరుడు, మొఘల్ సామ్రాజ్యాన్ని సవాల్ చేసిన మహావీరుడు, బహుజన బంధువు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 375వ జయంతి వేడుకలు ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామంలో వైభవంగా జరిగాయి.గ్రామ ప్రజల సమిష్టి కృషితో తొలిసారిగా నిర్వహించిన ఈ వేడుకలు సుబ్లేడు గ్రామంలో పండుగ వాతావరణాన్ని సృష్టించాయి. ఉదయం నుంచే మహిళలు, యువకులు, విద్యార్థులు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని డప్పు చప్పుళ్లు, డీజే పాటల, ఊరేగింపుతో గ్రామమంతా సందడి చేశారు. అనంతరం సర్ధార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలదండలు సమర్పించి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ,సర్ధార్ సర్వాయి పాపన్న మహరాజ్ పోరాటం, త్యాగం, పరాక్రమం సమాజానికి శాశ్వత స్ఫూర్తి అని పేర్కొన్నారు. ఆయన కేవలం గౌడ సమాజానికే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు ఆత్మగౌరవం, సమానత్వం నేర్పిన మహనీయుడు అని కీర్తించారు. ఆయన కిలాషాపూర్, రఘునాధపురంలో 18 ఆగస్టు 1650 సంవత్సరంలో జన్మించాడు. ఖిలసపూర్ నుంచి గోల్కొండ కోటను జయించి, కరీంనగర్ ఎలగందుల కోట, ధూల్మిట్ట బౌద్ధ విద్యాలయం, నల్లగొండ, వరంగల్ మొదలైన ప్రదేశాలలో బౌద్ధమందిరాలు, ఎల్లమ్మతల్లి దేవాలయాలను నిర్మించిన తొలి బహుజన వేగుచుక్క ఆయన అని గుర్తుచేశారు.ఈ సందర్భంగా బీరోలు సొసైటీ చైర్మన్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు రామ సహాయం నరేష్ రెడ్డిని గ్రామంలో శాశ్వత సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గ్రామ గౌడ సంఘం కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు.ప్రముఖుల సందడి జయంతి వేదికపై గ్రామ పెద్దలు కీసర సంకీర్తన రెడ్డి శుభాకాంక్షలు తెలియజేసి, సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం చైర్మన్ గంధసిరి ఉపేందర్, వైస్ చైర్మన్ పుల్లూరి బిక్షం, డైరెక్టర్లు బొల్లెపల్లి పుల్లయ్య, తాళ్ల మల్లయ్య, గంధసిరి సత్యనారాయణ, పంచాయతీ గ్రామ సెక్రటరీ రాజకుమార్, మాజీ సర్పంచ్ భూక్య వీరన్న, వనవాసం నరసింహారెడ్డి తదితరులు పాల్గొని జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

### ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు - నాణ్యత, ధరలపై భరోసా



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో నూతన మినరల్ వాటర్ ప్లాంట్‌ను బోడపట్ల శ్రీను ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దల సమక్షంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి ఈ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే మంచి ఉద్దేశంతో ఈ ప్లాంట్ ఏర్పాటైంది. నీరు శుద్ధి చేసే ప్రక్రియలో క్లోరిన్, క్లోరిడిన్, ఇతర కెమికల్స్ వినియోగిస్తారు. వీటి మోతాదును సమతుల్యం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మాత్రమే వినియోగించాలి. ప్రతి బిందువూ నాణ్యతతో ఉండేలా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. తక్కువ ధరకు నీరు అందించేందుకు కృషి చేయాలి అని సూచించారు. ప్లాంట్ యజమాని బోడపట్ల శ్రీను మాట్లాడుతూ - ఈ ప్లాంట్‌లో 2000 లీటర్ల కెపాసిటీ గల ట్యాంక్‌ను ఉపయోగిస్తున్నాం. నీటి శుద్ధి అధికారుల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించి, అన్ని నిబంధనలను పాటిస్తూ ప్లాంట్‌ను ప్రారంభించాం. ప్రజలకు శుద్ధి చేసిన మంచి నీటిని ఎటువంటి ఆరోగ్య సమస్యలు రాకుండా అందించడం మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ప్రజలకు అందించే ధరల విషయాన్ని తెలియజేస్తూ ఆయన అన్నారు. "20" లీటర్ల క్యాన్ కు కేవలం ఐదు రూపాయలకే అందిస్తాం. గ్రామ ప్రజల సౌకర్యార్థం డోర్ డెలివరీ కోసం పది రూపాయలు నిర్ణయించాం. ఎవరూ అధిక ఖర్చు పెట్టకుండా స్వచ్ఛమైన నీరుపొందేలా చూసుకుంటాం అనివివరించారు. గ్రామస్థులు మాట్లాడుతూ - ఇప్పటివరకు తాగునీటి కోసం చాల ఇబ్బందులు పడ్డాం. చాలా సార్లు దూరం వెళ్లి నీరు తెచ్చుకోవాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ ప్లాంట్‌తో సమస్య కొంతవరకు పరిష్కారం కానుంది. ముఖ్యంగా ఆరోగ్యకరమైన నీరు అందించడం మాకు పెద్ద సహాయం అవుతుంది అని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బోడ పట్ల వెంకన్న, వీరభద్రం, విజయ, స్వప్న, మాజీ సర్పంచ్ భూక్య వీరన్న, మాజీ ఉపసర్పంచ్ వెంకటనారాయణ, గండమల్ల సుందర్రావు, కూరపాటి విజయ్ కుమార్, కామల్ల వీరయ్య, బి.పుల్లయ్య, గంధసిరి పిచ్చయ్య, వెంకన్న, ఉపేందర్, నాగయ్య, సురేష్, శ్రీను, మాజీ వార్డు నెంబర్ గుంజా ఎలమంద, గంధసిరి శ్రీకాంత్, సతీష్, విజయ్, సత్యనారాయణ, కంచం వీరన్న, బండారు నవీన్, స్నేహితులు, గ్రామ పెద్దలు, పలువురు నాయకులు, యువకులు, స్థానికులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.





# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలు

### ఉత్తమ ఉద్యోగ అవార్డు పొందిన నాగుపల్లి వాసి నాయుడు రాధాకృష్ణకి సన్మానం



దమ్మపేట ప్రతినిధి నేటి శుభోదయ-: దమ్మపేట మండల కేంద్రం పానుగంటి సత్యం భవనంలో గౌడ కులస్తులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి, బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం ఫారెస్ట్ రేంజర్ అధికారి భాస్కర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 1680- 1720 సంవత్సరాల మధ్య వరంగల్, భువనగిరి, గోల్కొండ కోటలను పరిపాలించిన కాలంలో ప్రజామన్నన పొందిన రాజు అని, రాజ్యాంగం అమలు గాని రోజుల్లోనే అమలు చేశాడని, భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందే తను పరిపాలించిన పరిపాలించిన ప్రాంతాల్లో స్వాతంత్రం తీసుకొచ్చాడని, ప్రజలపై మొగలులు చేసే అన్యాయాన్ని ఎదుర్కొన్నాడని, పదిమందికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేసి, శతాబ్దాలు నడుస్తున్న బ్రిటిష్ దేశం లండన్ మ్యూజియంలో సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం కొలువై కొలువై ఉందని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని తెలియజేశారు. గౌడ సంఘం నాయకులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఇచ్చిన స్ఫూర్తితో గౌడ్స్ కి రావాల్సిన ప్రభుత్వ పథకాలను గౌడ కులస్తులకు అందేలాగా, అందరి సమిష్టి కృషితో సాధించుకోవాలని చెప్పారు. ప్రభుత్వం గౌడ కులస్తులకు కల్పించిన మద్యం టెండర్లలో రిజర్వేషన్ సద్వినియోగం చేసుకొని, దమ్మపేట మండలంలోని ఏజెన్సీ గ్రామాలలోని గౌడ కులస్తులకు కల్లుగీత సభ్యత్వం అమలు చేసే విధంగా ప్రభుత్వంపై పోరాటం చేయాలని, ఏజెన్సీలో నివసిస్తున్న గౌడు కులస్తులకు రాజ్యాంగంలో కల్పించిన ఎస్టీ రిజర్వేషన్ అమలుకు ప్రభుత్వం అభ్యర్థన చేయాలని, ప్రతి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని నెలకొల్పి, ఆ విగ్రహాన్ని చూసినప్పుడల్లా బహుజన వాదం, ఐక్యత కలిగి గౌడులు బహుజన వర్గాల ప్రజలతో కలిసిమెలిసి జీవనం సాగాలని కోరారు. తదనంతరం దమ్మపేట గౌడ సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన జయంతి వేడుకల్లో పాల్గొని, తదనంతరం నాగుపల్లి గ్రామంలో స్వర్గీయ కందిమళ్ళ వెంకట్రావు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలలో పాల్గొని ఉత్తమ ఉద్యోగ అవార్డు పొందిన నాయుడు రాధాకృష్ణ కి నాగుపల్లి పరిసర ప్రాంతాల నుండి వచ్చిన గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా నాయుడు రాధాకృష్ణ ఉద్యోగంలో ఉన్నత పదవులు చేపట్టాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందిమళ్ళ లక్ష్మీనారాయణ, సర్వేశ్వరరావు, పులిచర్ల శోభనాచలం, కందిమళ్ళ రామారావు, పులిచర్ల రామారావు, పడమటి శ్రీను, మారగాని వెంకట్రావు, కందిమళ్ళ పెద్ద శ్రీను, కెవి సత్యనారాయణ, కాసాని నాగప్రసాద్, పానుగంటి సుబ్బారావు, పానుగంటి రామారావు, రాజులపాటి చెన్నారావు, రాజులపాటి మల్లయ్య, మిడతా లక్ష్మీనారాయణ, పానుగంటి మహా లక్ష్మయ్య, చిలుకబత్తుల లక్ష్మణరావు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, నాయుడు రాధాకృష్ణ మారగాని నాగేశ్వరరావు, సొంటి విజయ్, మేకల శ్రీను, కందిమళ్ళ నాగప్రసాద్, కందిమళ్ళ శోభనాద్రి, కందిమళ్ళ వాసు, నాయుడు సతీష్, పానుగంటి వేణు, మిడతా శ్రీను, పామర్తి శ్రీను, పరస రామేశ్వరరావు, బొమ్మగాని శ్రీను, పానుగంటి ఆదినారాయణ, రాజులపాటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక విద్యార్థినులకు స్ఫూర్తినిచ్చిన ఇండక్షన్ డే

### ప్రియదర్శిని మహిళల కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థినుల ఇండక్షన్ ప్రోగ్రామ్




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక ఖమ్మం రూరల్ మండలంలోని ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థినుల కోసం ఇండక్షన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్, ప్రిన్సిపాల్,



అకాడమిక్ డైరెక్టర్,విభాగాధిపతులు, అధ్యాపక వర్గం హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఈ రోజు మా కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థినుల ఇండక్షన్ ప్రోగ్రామ్ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మీరు అందరూ ఇంజనీరింగ్ అనే మహత్తర ప్రయాణాన్ని ఆరంభిస్తున్న సందర్భంలో విద్యార్థినులకు స్వాగతం పలికారు. ఇంజనీరింగ్ చదువు కేవలం పుస్తకాలకే పరిమితం కాదు. ఇది మీ జ్ఞానం, సృజనాత్మకత, క్రమశిక్షణ, విలువలు పెంపొందించే ఒక వేదిక. ఈ నాలుగేళ్లలో మీరు నేర్చుకునేది భవిష్యత్తులో మీ జీవితం తీర్చిదిద్దుతుందని, మా కళాశాలలో ఉన్న అధ్యాపకులు, సదుపాయాలు, పరిశోధన వాతావరణం మీ అభివృద్ధికి బలంగా నిలుస్తాయని, మీరు కష్టపడి పనిచేసి, సాంకేతికతను నేర్చుకొని, సమాజానికి ఉపయోగపడే ఇంజనీర్లుగా ఎదగాలని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య అనేది కేవలం ఒక డిగ్రీ కోసం కాదు, విజ్ఞానాన్ని ఆచరణలోకి తేవడానికి ఒక మార్గం. మీరు ఈ నాలుగేళ్లలో నేర్చుకునేది మీ జీవితానికి బలమైన పునాది అవుతుందని, మా కళాశాలలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పరిశోధన అవకాశాలు, ప్రాజెక్ట్ వర్క్, ఇంటర్న్‌షిప్‌లు,



వ్యక్తిత్వ వికాస శిక్షణలు లాంటి అనేక అవకాశాలు ఉన్నాయని , వీటిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని విద్యార్థినులకు విజ్ఞప్తి చేశారు,విద్యార్థినులు ఎల్లప్పుడూ సమయపాలన, క్రమశిక్షణ, నిజాయితీ, కష్టపడి పనిచేసే ధోరణి అలవర్చుకుంటే తప్పకుండా విజయాన్ని సాధిస్తారని,ఈ నాలుగేళ్ల ప్రయాణంలో మా అధ్యాపక వర్గం ఎల్లప్పుడూ మీకు మార్గదర్శకులుగా ఉంటారని,మీరు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ, కొత్త సాంకేతికతలను నేర్చుకొని, సమాజానికి సేవ చేయగలిగే ఇంజనీర్లుగా ఎదగాలని, కళాశాలలో లభించే సౌకర్యాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, పరిశోధన, ప్రాజెక్ట్ వర్క్ అవకాశాల గురించి వివరించారు. అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని తనలోని ప్రతిభను వెలికి తీసుకొని, భవిష్యత్తు నాయకులుగా, సమాజానికి సేవ చేయగలిగిన ఇంజనీర్లుగా ఎదగాలని, విద్యార్థినులు పట్టుదలతో చదువుకోవాలని, కొత్త సాంకేతికతలను నేర్చుకొని సమాజానికి




ఉపయోగపడే ఇంజనీర్లుగా తయారుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, మొదటి, రెండోవ సంవత్సర విద్యార్థినులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక ప్రదర్శనలు, మోటివేషన్ సెషన్స్, ఇంటరాక్టివ్ ప్రోగ్రామ్స్ నిర్వహించబడ్డాయి. చివరగా విద్యార్థినులు తమ అభిప్రాయాలను పంచుకొని కళాశాల అధ్యాపక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

# కిట్స్ లో ప్రారంభమైన మొదటి సంవత్సర తరగతులు

### వింజనంపాడు: స్థానిక కె.కె.ఆర్ అండ్ కె.ఎస్.ఆర్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (కిట్స్ కళాశాల)లో 2025-2025 విద్యా సంవత్సరం బీటెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు 18-08-2025న క్లాసులు ప్రారంభమైయ్యాయి.




నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: కళాశాలలో నూతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రారంభించారు. కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరైనారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ శ్రీ కోయి సుబ్బారావు గారు మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యను అందించడమే కాకుండా ఉపాధి అవకాశాలు సాధించేందుకు అవసరమైన తర్ఫీదును తమ నిపుణులైన అధ్యాపకులతో అందిస్తామని, తద్వారా విద్యార్థులు బహుళ జాతి కంపెనీలు నిర్వహించే ప్రాంగణ ఎంపికలలో మంచి ఉపాధి అవకాశాలు సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీయడానికి వివిధ రకాల ఇన్నోవేషన్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాము. వీటి వలన మా కళాశాలకు జాతీయ స్థాయిలో వివిధ గుర్తింపులు వచ్చాయి అని అన్నారు. కేవలం ఉపాధి కల్పన మాత్రమే ధ్యేయంగా కాకుండా తమ విద్యార్థులు స్వయంగా కంపెనీలు స్థాపించేందుకు అవసరమైన నైపుణ్యాలను వివిధ స్టార్టప్ కంపెనీల సహకారంతో అందిస్తున్నామని తెలియజేశారు. సాంకేతిక సబ్జెక్టుకు సంబంధించి కాలేజీలో ఉన్న క్లబ్బులను పరిశీలించి అవసరమున్న వాటిలో చొరవగా భాగస్వాములవడం మేలు. వాటిలో చేరడం ద్వారా కోడింగ్, ఇన్నొవేషన్ బృందాలతో కలిసి పాల్గొనవచ్చు. సి ఎస్ ఐ క్లబ్, ఐ ఈ ఈ ఈ ,డేటా సైన్స్ క్లబ్స్, కంప్యూటర్ సైన్స్ క్లబ్స్,ఎన్ ఎస్ ఎస్,ఎన్ సి సి లో చేరటం ద్వారా విద్యార్థుల నైపుణ్యాలను రెట్టింపు చేస్తాయి. అంతే కాకుండా ఎందరో నిష్ణాతులతో చర్చించడానికి ఉపయోగపడతాయి. వాటిలో విరివిగా పాల్గొనడం మంచిది అని తెలిపారు. ఇప్పటివరకు: 25 పైగా స్టార్టప్లు స్థాపించబడ్డాయి.210 కి పైగా పేటెంట్లు ప్రచురించబడ్డాయి.410 విద్యార్థుల ప్రాజెక్టులు అభివృద్ధి అయ్యాయి, ఇవి వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, మెడికల్ టెక్నాలజీ, పట్టణాభివృద్ధి వంటి అనేక రంగాల్లో విలువైన పరిష్కారాలను అందిస్తున్నాయి తెలిపారు. కళాశాల సెక్రటరీ శ్రీ కోయి శేఖర్ గారు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులు ఉత్తమ క్రమశిక్షణతో విద్యానభ్యసిస్తున్నారని, ఆధునిక పోకడలతో విద్యను అలక్ష్యం చేయకుండా విద్యార్థులు మెలిగేలా తాము వారిని నియంత్రిస్తామని తెలిపారు. మరియు సాంకేతిక అంశాలపై విద్యార్థులు ఎక్కువగా అధ్యయనం చేయడం అలవర్చుకోవాలి. తమ ఎలక్టివ్ సబ్జెక్టులకు కావలసిన ప్రాథమిక పరిజ్ఞానంతోపాటు ఉన్నతస్థాయి పరిజ్ఞానం పెంపొందించుకోవడానికి నిరంతరం కృషి చేయాలి. అప్పుడు మాత్రమే లోతైన టెక్నికల్ నాలెడ్జ్ పొందగలుగుతారు. ఉన్నతస్థాయి పరిజ్ఞానం కోసం అధ్యాపకుల సహాయ సహకారాలు, ల్యాబ్లలో విస్తృతమైన పరిశోధన, స్టూడెంట్ సబ్జెక్ట్ క్లబ్బుల్లో విరివిగా పాల్గొనడంఅవసరం. మనలాంటి అభిరుచిఉన్నవిద్యార్థి బృందాలతో చర్చించడం చాలా ఉపకరిస్తుంది. కళాశాల ప్రిన్సిపల్ డా.పి.బాబు మరియు అకడమిక్ డైరెక్టర్ డా.కె.హరిబాబు గారు విద్యార్థులకు వారి కోర్సుల వివరాలను, పరీక్షా విధానాలను, శిక్షణా తరగతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాలకు చెందిన వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు హాజరైయ్యారు. ప్రిన్సిపల్ డా.పి.బాబు









## పీజీ కళాశాలలో టెక్ స్కై జాబ్ మేళ






ఖమ్మం, నేటి శుభోదయ ::: నగరంలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో విద్యార్థులకు ఐటీ హబ్ కు చెందిన ప్రముఖ సాఫ్ట్ వేర్ కంపెనీ టెక్ స్కై ఆధ్వర్యంలో సోమవారం జాబ్ మేళా నిర్వహించారు. మేనేజర్ సైదేశ్వర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చేకూరి రవికుమార్ సమక్షంలో నిర్వహించిన ఈ ఎంపికలకు పీజీ, బీపీఈడి కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరు కాగా విడతల వారీగా ఇంటర్వ్యూలు నిర్వహించి నైపుణ్యం, అర్హతలు కలిగిన పలువురిని రిక్రూటర్లుగా ఎంపిక చేశారు. వీరికి స్థానిక ఐటీ హబ్ లో చివరి దశ ఎంపికలు ఉంటాయాన్ని సెలక్ట్ అయిన వారికి తమ కంపినిలో ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు మేనేజర్ సైదేశ్వర్ తెలిపారు. యూకే,





యూఎస్ఏ లోని సాఫ్ట్ వేర్ కంపెనీలకు అనుసంధానం గా వీరి విధులు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తించి ఉపాధి కల్పించేందుకు తమ కళాశాలలో ప్లేస్ మెంట్ నిర్వహించిన టేక్ స్కై యాజమాన్యానికి ప్రిన్సిపల్ రవికుమార్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. సేల్స్ మెన్ సమీర్, హెచ్ ఆర్ లు రవితేజ, దుర్గాప్రసాద్, పృథ్వీ, అనుదీప్, సురేష్, హసీనా, హరికృష్ణ, కళాశాల అధ్యాపకులు లక్ష్మీ హరిత, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు

### మంథని కాంగ్రెస్ నాయకులు



మంథని, ఆగష్టు-18 (నేటిశుభోదయ): మంథని పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళు లర్పించిన మంథని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గౌడ సంఘం నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, రాష్ట్ర గౌడ సంఘం నాయకులు మాచిడి రవితేజ గౌడ్, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, బీసీ సెల్ మండల అధ్యక్షులు అయిలి శ్రీనివాస్, మాజీ మండల యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, అజీమ్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జీ ఆరెల్లి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ.... సర్దార్ సర్వాయి పాపన్న మొఘలు సామ్రాజ్య నిరంకుశ పాలన కు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వీరుడు అని అన్నారు.మొఘలు రాజులు వారు విధించినటువంటి పన్నులు హింసించిన తీరుపై సర్దార్ పాపన్న తిరుగుబాటు చేయడం జరిగింది.బడుగు బలహీన వర్గాలను కలుపు కొని గోల్కొండ కోటపైన బహుజన జండా ఎగరవేసి గోల్కొండ కోటను ఆస్థానంగా ఏర్పాటు చేసుకొని గోల్కొండ కోట నుండి పరిపాలన కొనసాగించారు. అనేక కోటలను సామంత రాజులను జయించి బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేసారు. ఆ మహనీయుని స్ఫూర్తితో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో బడుగుబలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్ల నాగరాజు, మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, రాజిరెడ్డి, గట్టయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి వరుణ్, ఎరుకల సురేష్, పోగుల సాగర్ గౌడ సంఘం నాయకులు టి.రాజు, పూదరి సమ్మయ్య గౌడ్, మాచిడి మోహన్, పోన్నం చంద్రయ్య, మాచిడి సదాశివ్, భీముని రాములు, మాచిడి లింగయ్య, కొండ్ర శ్రీనివాస్, వేగోల్లపు చిన్న శంకర్. తాటి శ్రీనివాస. ఆరెల్లి మల్లయ్య, మాచిడి కిష్టయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ, మాచిడి బాపు, తాటి శ్రీదర్, తాటి శంకర్, మాచిడి బాపు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చత్తీస్గడ్ లో మావోయిస్టు ల ఘాతుకం

### ఐ ఈ డి పేల్చివేత - ఒక డి ఆర్ జి జవాన్ మృతి, - ముగ్గురికి గాయాలు





ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: చత్తీస్గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ ఏరియా గోపాల్ పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉల్లూరు ఘాట్ రోడ్డుకు దగ్గరలోని చిల్లా మర్కం గ్రామ సమీపంలో మావోయిస్టులు జవానులను లక్ష్యంగా చేసుకుని ఇంప్రూవ్డ్ ఎక్స్ప్లోజివ్ డివైస్ ( ఐ ఈ డి ) లను పేల్చివేశారు. ఈ ఘటనలో ఒక డిఆర్జి జవాన్ మృతి చెందగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. బీజాపూర్ ఎస్పి జితేంద్ర యాదవ్ తెలిపిన వివరాలు ప్రకారం ఉల్లూరు పరిసర ప్రాంతాల్లో మావోయిస్టులు సంచరిస్తున్నారని తెలుసుకున్న తమ బలగాలు ఆదివారం నుండి ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టాయని అన్నారు. దురదృష్టవశాత్తు చిల్లా మర్కం గ్రామ సమీపంలో జవాన్ల ను టార్గెట్ చేస్తూ మావోయిస్టులు అమర్చిన ఐ ఈడి ప్రెషర్ బాంబులను పేల్చి వేశారని, ఈ ఘటనలో దినేష్ నాగ్ అనే జవాన్ అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు.పాయకు హేమ్లా, భరత్ తివారి, ముండరురామ్ కొవ్వసి,అనే ముగ్గురు జవాన్లకు గాయలైనా యని, వారిని బీజపూర్ జిల్లా ఆసుపత్రి కి తరలించి ప్రాథమిక చికిత్సలు నిర్వహించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం హెలికాప్టర్లో రాయపూర్ కి తరలించినట్టు తెలిపారు. అనంతరం అన్ని పోలీస్ స్టేషన్లను అప్రమత్తం చేసి విస్తృతంగా కుంబింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మృతి చెందిన జవాన్ దినేష్ నాగ్ భౌతిక ఖాయానికి మావోయిస్టుల అణిచివేతకు ప్రత్యేకంగా నియమింపబడ్డ డిఐజి సుందర్ రాజ్ పట్వ జిల్లా కేంద్రం బీజాపూర్ లో శ్రద్ధాంజలి ఘటించి, ఘనంగా నివాళులర్పించారు.





## మౌలాలి షఫీ నగర్ కాలనీలో ప్రభుత్వ భూములు కబ్జా..

# చోద్యం చూస్తున్న అధికారులు..!




మల్కాజిగిరి, ఆగస్టు 18,నేటి శుభోదయ ప్రతినిధి.: మల్కాజిగిరి పరిధిలోని మౌలాలి షఫీ నగర్ కాలనీలో భారీ స్థాయిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఘటన వెలుగులోకి వచ్చింది. స్థానికుల సమాచారం ప్రకారం సర్వే నంబర్లు 428, 429/1 పరిధిలోనీ సుమారు 2 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో షెడ్లు, షాపులు, షెటర్లు, గృహ నిర్మాణాలు నిర్బంధంగా సాగుతున్నట్లు తెలిసింది. ఇప్పటికే



కొంతమంది ఆక్రమణదారులు తాత్కాలికంగా షెడ్లు వేసుకొని వ్యాపారాలు మొదలుపెట్టగా, మరికొందరు శాశ్వత గృహ నిర్మాణాలకు పాల్పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అధికారుల అనుమతి లేకుండా భూములపై బలవంతపు కట్టడాలు జరగడం పట్ల ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### స్థానికుల ఆందోళన :

గత కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో ఆక్రమణలు అధికమవుతున్నాయని, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని వారు ఆరోపిస్తున్నారు. భూములు ప్రభుత్వానికి చెందినవా, ప్రైవేట్ వారికి చెందినవా అనే స్పష్టత లేకుండా కొంతమంది భూ దందాగాళ్లు వాటిని అమ్మకాలకు పెట్టి, కొనుగోలు చేసిన వారు కట్టడాలు కొనసాగిస్తున్నారని నివాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల పర్యవేక్షణ కొరత :

"ప్రభుత్వ భూములు అనుమతి లేకుండా ఆక్రమణకు గురవుతున్నా అధికారులు కళ్ళు మూసుకుని ఉన్నారు. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మరిన్ని సమస్యలు తలెత్తుతాయి" అని కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూములను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, అక్రమంగా కట్టడాలు చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### కాలనీ వాసుల డిమాండ్ :

కాలనీ వాసులు ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించాలని కోరుతున్నారు. భూ రికార్డులను పరిశీలించి వాస్తవాలను బయటపెట్టి, ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలని, అలాగే ఆక్రమణదారులను వెనక్కు పంపించి ప్రభుత్వ ఆస్తులను రక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్థానికుల వాదన ప్రకారం, ఇలాంటి అక్రమ నిర్మాణాలు క్రమంగా పెరిగిపోతే రహదారులు, కాలువలు, కాలనీ మౌలిక వసతులన్నీ దెబ్బతింటాయని, భవిష్యత్తులో మరింత భూ వివాదాలు తలెత్తే అవకాశం ఉందని చెబుతున్నారు.

# నేడు ప్రపంచఫోటోగ్రఫీ దినోత్సవం...

### మానవుడు సృష్టించిన ఎన్నో అద్భుతాల్లో ఒక అద్భుతం కెమెరా సృష్టించడం..

కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు,ఆగస్టు 18, (నేటి శుభోదయ): కెమెరా సృష్టి కర్త అయిన లూయిస్ డా గురే ఆయనఎంతోకాలం శ్రమ పడి 162ఏళ్ల క్రితం కెమెరా కనిపెట్టడం జరిగింది. పకృతి లో



క్షణ క్షణం జరిగే మార్పులు అనేకం ఆ దృశ్యాలు బందించాలంటే .కెమెరా తో మాత్రమే సాధ్యం అవుతుంది. ముల్లోకాలనుజయించి భూమ్మీద. అంతరిక్షం లో సముద్ర లోతుల్లోను ఫోటోగ్రఫీ అభివృద్ధి చెంది ముల్లోకాలను జయించిందిశాస్త్ర పరిశోదన లో ను వాణిజ్య ప్రకటన లోను జర్నలిజం రంగంలోను ఫోటోగ్రఫీ వెన్నుముకగా నిలిచింది. కమర్షియల్ ఫోటోగ్రఫీ ఆర్ట్ ఫోటోగ్రఫీ సైంట్ ఫోటోజర్నలిజం సినిమాటోగ్రాఫి వీడియో గ్రపి వంటి విభాగాలలో ఎందరికో ఈ ఫోటోగ్రఫీ రంగం ఉపాధిని అందిస్తుంది.





ఫోటో గ్రపి స్టడీ

నేడు పాఠశాలలు కళాశాలలు విశ్వావిద్యాలయాల్లో సైతం బోధ నాంసంగా ఫోటోగ్రఫీ మారిందినేటి విజువల్స్ డిజిటల్ యుగంలో జీవితంలో ని ప్రతీ సంఘటనకు ఫోటో వీడియో కాపలా కాస్తుంది. అనుభూతుల జల్లులను జ్ఞాపకాల హరివిల్లులను ఫోటోగ్రఫీ ఆవిష్కరిస్తుంది. ప్రత్తిపాడు లో ఈశ్వర్ స్టూడియో కి 76వసంతాలు మెట్ట ప్రాంతం అయిన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రత్తిపాడు గ్రామంలో1950వ సంవత్సరం లో మొదటిసారిగా దివంగత ఫోటోగ్రాఫర్ అయిన సలాది పెరుమాళ్ళ రావు ఈశ్వర్ స్టూడియో



స్థాపించి మండలంలో చుట్టూ ప్రక్కల గ్రామాలకి వెళ్లి ఫోటోలు తీసేవారు ఆ రోజుల్లో చుట్టు ప్రక్కల గ్రామాలవారు ఫోటో తీసుకోవాలి అంటే ప్రత్తిపాడు రావాల్సిఉండేది. 60 సంవత్సరాలపాటు ఫోటోగ్రఫీ ద్వారా ఆయన సేవలందించారు. ప్రస్తుతం ఆయన కుమారుడు సలాది కృష్ణ 76 సంవత్సరాలచరిత్ర కలిగిన ఈశ్వర్ స్టూడియో ను డిజిటల్ గా మార్చి నేటి కాలానికి అనుగుణంగా ఆధునిక కెమెరాల తోస్టూడియో ని నిర్వహిస్తు రాణిస్తున్నారు. కృష్ణ తీసిన అనేక ఫొటోస్ జాతీయ అంతర్జాతీయ



స్థాయి ఫోటో కాంపిటేషన్ లో ప్రదర్శన కు ఎంపిక కాబడి కృష్ణ కు ఎన్నో అవార్డులు పురస్కారాలు మెరిట్ సర్టిఫికెట్ లు కృష్ణ ను వరించాయి.కొస మెరుపు ఆ కాలంలో తన తండ్రి ఉపయోగించిన ఫీల్డ్ కెమెరా (ముసుగు కెమెరా)తో పాటు 23 అనేక పురాతన కెమెరాలు నేటికీ భద్రంగా ఉంచడం విశేషం ప్రతీ ఫోటోగ్రాఫర్ కి హృదయ పరిశీలన అవసరం చక్కని అభిరుచి తోఫొటోస్ తీస్తేఆణిముత్యాల వంటి ఫొటోస్ కెమెరా లో బందించ వచ్చునని కృష్ణ చెబుతున్నారు. ఆగస్టు 19 ప్రపంచఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా కృష్ణ తో ముచ్చటించడం జరిగింది.

# బహుజనులకు పోరాటస్ఫూర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### తెలంగాణ ఉద్యమంతోనే మహనీయులు వెలుగులోకి
### మహనీయుల స్ఫూర్తితో ఎదిగితే కుట్రలు చేస్తున్నరు
### సర్వాయి పాపన్నకు ఘనంగా నివాళులు
### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని/పెద్దపల్లి, ఆగష్టు -18 (నేటిశుభోదయ): బహుజన వర్గాలకు పోరాట స్ఫూర్తి సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. నవాబులను ఓడించి తొలి బహుజన రాజ్యాన్ని స్థాపించిన బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా మంథనిలోని సర్వాయి



పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 375ఏండ్ల క్రితమే సర్ధార్ సర్వాయిపాపన్న గొప్ప సందేశం ఇచ్చారని గుర్తు చేశారు. ఆనాడు ఖిలాసాపూర్ కేంద్రంగా పోరాటాన్ని ప్రారంభించి గోల్కొండ ఖిలా ఎక్కి రాజుల పరిపాలనను అంతమొందించి ఏడు నెలలు రాజ్యం ఏలాడని



ఆయన వివరించారు. దేశంలో మహనీయుల చరిత్రను తెలియనీయకుండా కప్పి పుచ్చే ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయని మనం ఆలోచన చేస్తే అర్థం అవుతుందన్నారు. తెలంగాణ ఉద్యమం మూలంగానే అనేక మంది మహనీయులు వెలుగులోకి వచ్చారని అన్నారు. చాకలి ఐలమ్మ, కొమురంభీం, దొడ్డికొమురయ్య, సర్వాయి పాపన్నలాంటి మహనీయులను స్మరించుకోవడానికి ఉద్యమమే కారణం అన్నారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణాన్ని ఏలా సాధించుకున్నామో అదే స్ఫూర్తితో గోల్కొండ ఖిల్లాను సర్వాయి పాపన్న ఏలాడన్నాడు. సర్వాయి పాపన్న వారసుడిగా మంథనిలో తాను బహుజనుల కోసమే ఆరాటపడుతున్నానని, సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన తాను మహనీయుల స్ఫూర్తితో ఎమ్మెల్యే అయి రాజులుగా చెలామణి అవుతున్న ఒక కుటుంబ కబంధ హస్తాల్లో నలిగిపోతున్న ఈ సమాజాన్ని మెల్కొల్పాని తపన పడుతున్నానని అన్నారు. ఈ నియోజకవర్గంలో రాజ్యాంగం అర్థం కాకపోవడం, మహనీయుల చరిత్రను తెలుసుకోకపోవడం మూలంగా కేవలం నాలుగేండ్ల మూడ నెలల్లోనే అధికారం కోల్పోయామన్నారు. ఇక్కడ మహనీయుల చరిత్రను తెలియకుండా చేస్తున్నారని, కేంద్రంలో రాహుల్ గాంధీ రాజ్యాంగం పట్టుకుని తిరుగుతుంటే ఇక్కడ మాత్రం రాజ్యాంగం ముట్టుకోవడం లేదన్నారు. రాజ్యాంగం అర్థం అయితే ఆ కుటుంబం పాలన సాగదనే ఆలోచనలో ఉన్నారని, అసలు రాజ్యాంగం వచ్చేందే బహుజనుల కోసమని, ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసమని ఆయన వివరించారు. రాజ్యాంగం లేకపోవడం, స్వాతంత్ర్యం రాకపోవడం మూలంగానే ఆనాడు సర్వాయి పాపన్న ఏడు నెలలే పాలన చేశారన్నారు. ఆతర్వాత ఆయనను ఎలా చంపేశారో అదే రీతిలో తనను అంతం చేయాలని కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. మహనీయుల చరిత్ర కంటే మా కుటుంబం చరిత్రపైనే చర్చ జరుగాలనే ఆలోచనలోకాంగ్రెస్ పార్టీ ఉందని, ఈ క్రమంలో తాను మహనీయుల వారసుడిగా ముందుకు వెళ్తేంటే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. నాలుగేండ్లు కాదని నలుబై ఏండ్లు అధికారంలో ఉండే దిశగా బహుజనులంతా ఆలోచన చేయాలన్నారు. సర్వాయి పాపన్న ఆశయాలను వందకు వందశాతం ముందుకు తీసుకెళ్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో శంకర్ గౌడ్, పుప్పాల తిరుపతి, ఎక్కేటి అనంతరెడ్డి, వంశీకృష్ణ, రవీందర్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## వేమూరు శాసనసభ్యులు మరియు. మక్కెన మల్లికార్జున రావు గుంటూరు జిల్లా జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వారి చేతుల మీదుగా పంపిణీ చేసారు



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: ఈరోజు భట్టిప్రోలు ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పి ఏ సి ఎస్), భట్టిప్రోలు నందు భట్టిప్రోలు ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పరిధిలోని రైతులకు 2025-2026 సంవత్సరానికి గాను 85 మంది రైతులకు సిసి మరియు వ్యవసాయ రుణాల క్రింద మొత్తం ?5,31,00,000/- (5 కోట్ల) రూపాయల చెక్కులను గౌఎం శ్రీ నక్కా ఆనంద బాబు గారు పోలిట్ బ్యూరో సభ్యులు- మాజీ మంత్రివర్యులు వేమూరు శాసనసభ్యులు మరియు.మక్కెన మల్లికార్జున రావు గుంటూరు జిల్లా జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ వారి చేతుల మీదుగా పంపిణీ చేసారు. భట్టిప్రోలు సంఘంలోని బొజ్జా ఏసుబాబు అను రైతు ట్రాక్టర్ ప్రమాదంలో మరణించగా వారి కుటుంభ సభ్యులకు ఇన్సూరెన్స్ క్లెయిమ్ క్రింద రూ 2,00,000/- రూపాయల చెక్కు అందజేసారు. ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేసారు.



## తంటికొండ దేవస్థాన అభివృద్ధికి నిధులు కేటాయించాలంటూ కలెక్టర్ కు వినతి



గోకవరం నేటి శుభోదయ::::: తంటికొండ దేవస్థాన అభివృద్ధికి నిధులు కేటాయించాలంటూ దేవస్థాన చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర ఆధ్వర్యంలో ఆలయ అధికారులు,ధర్మకర్తల మండలి, టిడిపి నాయకులు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాలు జరగనున్న నేపథ్యంలో పుష్కరాలకు ప్రభుత్వం నిధులు కేటాయించడం జరుగుతుందని, అందులో ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఉంటుందని ఇందులో భాగంగా ఎంతో చరిత్ర కలిగిన ప్రాముఖ్యమైన తంటి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి నిధులు కేటాయించాలని కలెక్టర్ ను కోరడం జరిగిందన్నారు. స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హయాంలో గుడి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని, ఇందులో భాగంగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందించమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు మలిరెడ్డి వెంకట శ్రీధర్ (సిరి), కమిటీ సభ్యులు బొట్టా రామకృష్ణ, చింతల నాగు, చప్పిడి పెంటరాజు, ఆలయ అధికారులు చిన్న, ఆలయ పురోహితులు ఫణి, టిడిపి నాయకులు చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వాట్స్ యాప్ లో అడ్రస్ ప్రూఫ్ చూపినా మహిళకు ప్రయాణం అనుమతి

### బి పొన్నూరు ఆర్ టి సి సిబ్బంది వైఖరి మీద
### టీడీపీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ ఆగ్రహం, డిపో మేనేజర్ కి ఆదేశాలు



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: ఆర్టీసీ మహిళా ప్రయాణికులకు కల్పించిన అసౌకర్యానికి డిపో మేనేజర్ తో చర్చించడం జరిగింది మహిళలకు ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం "మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం" అవకాశం కల్పించింది పదకం అమలులో ఆర్టీసీ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రభుత్వ మార్గదర్శకాలు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని సూచిస్తున్నా పత్రికలో వచ్చిన "టికెట్ తీసుకోండి.. లేదా దిగిపోండి" అంశం మీద సదరు సిబ్బందిని విచారణ చేయాలని డిపో మేనేజర్ కి ఆదేశాలివ్వడం జరిగింది మహిళా ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఏదేని చిరునామా ఆధారిత పత్రాలు ఒరిజినల్ , జిరాక్స్ కాపీ మరియు డిజిటల్ కార్డ్, వాట్స్ యాప్ లో చూపినా కూడా ప్రయాణం అనుమతించాలే ఆదేశాలు జారీ చేయాలని సూచించడం జరిగింది

## షేక్ మొయిద్దీన్ కు సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ అవార్డు 2025



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతిక కమిషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రాఫిక్ కౌన్సిల్ ఐ.ఐ.పి.సి ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా పి ఎ ఐ సంయుక్తంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని బాలోత్సావ్ భవన్ లో ఫోటో ఎగ్జిబిషన్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం, జింకలగూడెం గ్రామానికి చెందిన ఆర్ట్ ఫోటోగ్రాఫర్ షేక్ మొయిద్దీన్ కు ప్రతిష్టాత్మకమైన "సర్టిఫికేట్ అఫ్ మెరిట్ అవార్డు %-% 2025" ను అందుకున్నారు. ఈ అవార్డును కార్యక్రమ ముఖ్య అతిథులు ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ , పిఏఐ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కొంపల్లి సుందర్ , ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక చైర్మన్ తమ్మా శ్రీనివాసరెడ్డి , డా. అవనిగడ్డ ఎమ్మెల్యే, మాజీ డిప్యుటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ , మాజీ ఎంపీ డాక్టర్ గోకరాజు గంగరాజు , టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సీఈఓ ఆర్. మల్లిఖార్జునరావు అందజేశారు. కార్యక్రమంలో ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు గొల్ల నారాయణరావు, వెంకటరమణ , ఉపాధ్యక్షులు డాక్టర్ కొంపల్లి సుందర్ , వివిధ రాష్ట్రాలకు చెందిన ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఈ అవార్డు షేక్ మొయిద్దీన్ ప్రతిభకు, కళాత్మకతకు గౌరవ సూచకంగా నిలిచింది.

## అజ్మీర తండాలో ప్రత్యేక వైద్య శిబిరం

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తం చేస్తున్న వైద్యాధికారులు




తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలయపాలెం మండలం అజ్మీర తండా, రాకాసి తండాలలో ముందస్తు చర్యలలో భాగంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తత చేస్తూ ఎప్పటికప్పుడు మెరుగైన సేవలు అందిస్తున్న పల్లె దవాఖాన వైద్యాధికారులు ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రస్తుతము ఉన్న పరిస్థితుల రీత్యా వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ శుభ్రత పరిశుభ్రత పై అవగాహన కల్పిస్తుంది డెంగ్యూ,మలేరియా, విష జ్వరాల లాంటివి ప్రబలకుండా తండాలలో తిరుగుతూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. నిత్యం ప్రజల చెంతనే ఉంటూ వైద్య పరంగా ఇల్లు ఇల్లు తిరుగుతూ ఎక్కడ కూడా దోమలు నిల్వ ఉండకుండా ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటిని తొలగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్న పల్లెదవన సిబ్బంది గత సంవత్సరాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఏరియాలో డెంగ్యూ మలేరియా ప్రబలకుండా ముందస్తు చర్యలు చేస్తున్నారు. గ్రామాలలో వీధులు వీరితోపాటు గ్రామపంచాయతీ సెక్రటరీ కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి గ్రామపంచాయతీలో బ్లీచింగ్ , ఫాగింగ్ లాంటి ప్రత్యేకమైన కార్యక్రమాలు చేపిస్తూ ఎలాంటి విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేస్తున్నారు ఎప్పటికప్పుడు ఏ మాత్రం చిన్న జ్వరం ఉన్నా డెంగ్యూ ఫీట్ల ద్వారా పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన ఔషధాలు సమకూరుస్తూ గ్రామాలలో సేవలు చేస్తున్నారు. అవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచనలు చేస్తున్నారు ఏదైనా చిన్నపాటి ఇబ్బంది కలిగినా కానీ ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించాలని సూచనలు ఇస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రహమాన్, హెచ్ ఈ ఓ రామయ్య, ఏఎన్ఎం నాగవేణి, సీత, అనిత, ఎం ఎల్ హెచ్ పి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## వీధి కుక్కల నియంత్రణకు ఇటీవల సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన ఆదేశాలను గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో అమలు చేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు బ్రాంచ్ సభ్యులు కోరారు



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు : సోమవారం ఉదయం గుంటూరు నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) లో, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర నాని గారు, కమిషనర్ పులి శ్రీనివాసులు గార్లకు వీధి కుక్కల సమస్యల పరిష్కారానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్స్ మాట్లాడుతూ, నగరంలో వీధి కుక్కలు అధికంగా ఉంటున్నాయని, వాటి వలన వివిధ పనుల పై రోడ్ల పైకి వస్తున్న విద్యార్థులు మరియు ప్రజల పై దాడి చేసి గాయపరచుట కరణంగా ఎంతో మంది రేబిస్ వ్యాధిన బారిని పడుతున్నారన్నారు. సదరు సమస్యను నియంత్రించుటకు గౌరవ సుప్రీమ్ కోర్ట్ వీధి కుక్కలకు షెల్టర్ హెూంస్ ఏర్పాటు చేసి, అవి రోడ్ల పైకి రాకుండా చర్యలు తీసుకోవాలనిఆదేశాలు ఇచ్చిందన్నారు. సదరు ఆదేశాలను గుంటూరు నగర పాలక సంస్థ పరిధిలో అమలు చేసి కుక్కలక్కు షెల్టర్ హెూంస్ ఏర్పాటు చేసి, వీధి కుక్కలు రోడ్ల పై తిరగకుండా చేసి, నగర ప్రజలను వీధి కుక్కలా బారిన పడైకుండా చర్యలు తీసుకోవాలని కోరగా, స్పందించిన మేయర్, కమిషనర్లు గౌరవ సుప్రీమ్ కోర్ట్ ఆదేశాలను పరిశీలించి, అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారాయుడు యార్లగడ్డ, డాక్టర్ రామ్ తారకనాథ్, డాక్టర్ సతీష్ కుమార్, బి. సుబ్బయ్య, కే. వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అధికార దుర్వినియోగంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు హై కోర్టు నోటీసులు!

అమరావతి నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హెూదాలో ఉన్న పవన్ కళ్యాణ్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. మంత్రిగా రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ పరిపాలనను గాలికొదిలేసి, రాష్ట్రానికి చుట్టం చూపుగా వస్తు, సినిమాలపైనే శ్రద్ధ వహిస్తూ, ఎక్కువ కాలం హైదరాబాద్‌లోనే గడుపుతున్నారని ఏకంగా రాష్ట్ర అత్యున్నత ధర్మాసనంలో పిటిషన్ వేశారు మాజీ ఐఏఎస్ అధికారి విజయ్‌కుమార్. జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌పై విజయ్‌కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు వాదనలు జరిగాయి. మంత్రి పదవిలో కొనసాగుతూ సినిమాల్లో నటించడం చట్టబద్ధమేనా? అనే ప్రశ్నపై కోర్టు విచారణ చేపట్టింది. అయితే ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) అప్పీరవుతారని ప్రభుత్వం తరపు న్యాయవాది తెలుపగా, ఇది పూర్తిగా ఏసీబీ (యాంటీ - కరప్షన్ -బ్యూరో) పరిధిలోకి వచ్చే విషయం కాబట్టి, ఏసీబీ స్టాండింగ్ కౌన్సిల్ స్పందించాలని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టుకు స్పష్టం చేశారు. మంత్రి పదవిలో ఉన్న వ్యక్తి సినిమాల్లో నటించడం వల్ల ప్రజాస్వామ్య నిబంధనలు, రాజ్యాంగ విలువలు దెబ్బతింటాయని వాదించారు. ఈ కేసులో హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. హెూమ్ డిపార్ట్‌మెంట్, జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ (జి ఏ డి), ఏసీబీకి నోటీసులు జారీ చేసింది. అలాగే, సీబీఐ పేరును కూడా రికార్డులో పొందుపరచాలని రిజిస్ట్రీని ఆదేశించింది. కేసును వారం రోజులకు లేదా వచ్చే వారం లిస్టింగ్‌లో మరోసారి విచారణకు తీసుకురానున్నట్లు హైకోర్టు వెల్లడించింది.

ఏపీలో విస్తారంగా వర్షాలు.. హైదరాబాద్‌లో పవన్..!

పవన్ కళ్యాణ్ కీలక శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తూ నెలలో అతి కొద్దిరోజులు మాత్రమే ఏపీలో ఉంటున్నారని, తన శాఖలపై సమీక్షలు కూడా చేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న సమయంలో పవన్ హైదరాబాద్‌లో సేద తీరుతున్నారని, వరద కారణంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు, ముఖ్యంగా ఏజెన్సీ ఏరియాల్లోని గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా.. పవన్ పట్టింపు లేకుండా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఆదివాసీలు. తప్పక హాజరవ్వాల్సిన కార్యక్రమాలకు మాత్రం స్పెషల్ ఫ్లైట్స్‌లో వస్తూ తిరిగి వెళ్తున్నారని, సినిమా షూటింగ్స్ వంటి పర్సనల్ కార్యక్రమాలకు ప్రజాధనంతో ప్రత్యేక విమానాల్లో విహరిస్తున్నారని నెట్టింట్లోనూ పవన్‌పై ట్రోలింగ్స్ ఎక్కువయ్యాయి

## నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా చేయాలన్నదే ఎమ్మెల్యే సత్యప్రభ లక్ష్యం..

### టిడిపి ప్రత్తిపాడు మండల సోషల్ మీడియా అధ్యక్షుడు పోల్నాటి భగవాన్



కాకినాడ జిల్లా/ప్రత్తిపాడు, ఆగస్టు 18 (నేటి శుభోదయ): రాష్ట్రంలోనే ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని రోల్ మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పని చేస్తున్నారని ప్రత్తిపాడు మండల టిడిపి సోషల్ మీడియా అధ్యక్షులు పోల్నాటి భగవాన్ అన్నారు.అదేవిధంగా సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సారథ్యంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కూడా విజయవంతం కావడంతో కూటమి శ్రేణులు ఫుల్ జోష్ లో ఉన్నారన్నారు. ఈ సందర్భంగా భగవాన్ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో చెరువులను తలపించేలా గుంతల మయంగా ఉన్న పలు రహదారులను ఎమ్మెల్యే సత్యప్రభ విశేష కృషి చేసి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.అలాగే స్వర్గీయ వరుపుల రాజా ఆశయ సాధనకై పలు సేవా కార్యక్రమాలను ఎమ్మెల్యే సత్యప్రభ చేస్తున్నారన్నారు. టిడిపి,బిజెపి,జనసేన పార్టీలో నాయకులను,కార్యకర్తలను సమన్వయ పరుచుకుంటూ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలలో ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ప్రత్యేక స్థానంలో నిలబెట్టారన్నారు.చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్,బిజెపి నాయకులు తయారు చేసిన మేనిఫెస్టో సూపర్ సిక్స్ లో భాగంగా తల్లికి వందనం,మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ పంపిణీ,రైతులకు అన్నదాత సుఖీభవ,ఇప్పుడు స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు.పథకాలతో పాటుగా మొదటి సంతకం మెగా డీఎస్సీ పై సంతకం పెట్టడం జరిగిందన్నారు. అదే కాకుండా పేదవానికి కడుపునిండా అన్నం పెట్టే అన్న క్యాంటీన్ లను రాష్ట్రమంతటా నిర్వహించడం ఎంతో సంతోష దాయకమన్నారు.రాబోయే రోజుల్లో ఆడబిడ్డ నిధికి 1500 రూపాయలు, నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి కూటమి ప్రభుత్వం అందించే విధంగా ప్రణాళికలు చేపడుతుందన్నారు.ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలు ఏ ఎన్నిక వచ్చినా ఎమ్మెల్యే సత్యప్రభకి జై కొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఒక మహిళ ఎమ్మెల్యేగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడంలో రాష్ట్రంలోనే టాప్-5లో ఉండడం టిడిపి కార్యకర్తగా గర్వంగా ఉందని టిడిపి మండల సోషల్ మీడియా అధ్యక్షుడు పోల్నాటి భగవాన్ సంతోషం వ్యక్తపరిచారు.

## ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ జయంతి



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): ఔరంగజేబుకు తెలంగాణా దెబ్బ రుచి చూపించిన తెలంగాన సాయుధ పోరాట యోధుడు, బహుజన రాజ్యాధికారం కోసం పోరాడిన ధీశాలి. దొరల అరాచకాలను, మొగలాయి దౌర్జన్యాలను ఎదిరించి తెలంగాన ప్రాంతాన్ని కాపాడిన వీరుడు.శ్రీ సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ గారి జయంతి సందర్భంగా ఆయనకి ఇవే మా ఘన నివాళులు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్,శేఖర్ గౌడ్ , నర్సింలు గౌడ్ , లింగం గౌడ్ , గౌతపురం శ్రీకాంత్ గౌడ్,సుధాకర్ గౌడ్ ,మరియు గౌడ సంఘం యువజన నాయకుల తో పాటు తదితరులు ఉన్నారు

## గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: సోమవారం గోరంట్ల, ఇన్నర్ రింగ్ రోడ్, రవీంద్ర నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి, మౌలిక వసతుల కల్పన, త్రాగునీటి సరఫరా, ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాలను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర శివారు ప్రాంతాల్లో డ్రైన్లు, రోడ్లు, త్రాగునీటి కుళాయి కనెక్షన్ల వంటి మౌలిక వసతుల కల్పనకు ఇంజినీరింగ్ అధికారులు దృష్టి సారించాలన్నారు. నూతనంగా నిర్మాణం చేసే డ్రైన్లు తప్పనిసరిగా లెవల్స్ ఉండేలా, నాణ్యత పాటించేలా పర్యవేక్షణ చేయాలని, తమ పరిశీలనలో లోపాలు గుర్తిస్తే సంబందిత అధికారులు, కార్యదర్శులపై కఠిన చర్యలు తీసుకుంటా మని స్పష్టం చేశారు. ప్రస్తుతం కృష్ణా నదికి వరద నీరు వస్తున్నందున నగరంలో ప్రజలు త్రాగునీటిని కాచి చల్లార్చి వాడుకోవాలని తెలియచేస్తూ, ప్రతి సచివాలయం పరిధిలో శ్యాంపిల్స్ తీయాలని ఎమినిటి కార్యదర్శులను ఆదేశించారు. గోరంట్ల, ఇన్నర్ రింగ్ రోడ్ చుట్టుపక్కల నివాసాలు పెరుగుతున్నందున ఆయా ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో నీరు నిలిచి నివాసితులకు దోమలు, పురుగులతో ఇబ్బందులు పడుతున్నామని తమ దృష్టికి తెస్తున్నారని, సదరు ఖాళీ స్థల యజమానులచే స్థలాన్ని శుభ్రం చేసుకునేలా తెలియచేయాలని, స్పందించని వాటికి జిఎంసి బోర్డ్ లను ఏర్పాటు చేయాలని ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం రవీంద్ర నగర్ లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసుకున్న భవనాన్ని పరిశీలించి, నిబందనల మేరకు నిర్మాణాలు జరిగేలా పట్టణ ప్రణాళిక కార్యదర్శులు, అధికారులు పర్యవేక్షణ చేయాలని, అనధికార, అక్రమ నిర్మాణాలను తొలిదశలోనే అడ్డుకోవాలన్నారు. పర్యటనలో డిఈఈ శ్రీనివాస్, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కే.బి దొడ్డి వయ రాయన్నా గూడ వెళ్లే రోడ్డు సమస్య పరిస్కారించలని ఎమ్మెల్యే కు వినతి:మాజీ సర్పంచ్ దండు ఇస్తారి



రాజేంద్ర నగర్,ఆగస్టు18(నేటి శుభోదయ):రోడ్డు బాగాలేక ఇరుగు పొరుగు గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వివరించడం జరిగిందని సుల్తాన్ పల్లి గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ దండు ఇస్తారి తెలిపారు.సోమవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిసి కే.బి దొడ్డి వయ రాయన్నా గూడ వెళ్లే రోడ్డు పూర్తిగా ద్వంసమై నందున రాకపోకలకు ఆటంకం కలుగుతుందని సూచించారు.అంతే కాకుండా ప్రజలందరూ రోడ్డు వెంబడి ప్రయనించలంటే తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు.వెంటనే పెద్ద మనసు చేసుకొని సమస్య పరిస్కారించలని కోరడం జరిగిందని సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి తెలిపారు.ఈవిషయమై సుల్తాన్ పల్లి నాయకులు మైలారం బిక్షపతి,జి.మల్లికార్జున్,ఏ.గోపాల్ రిపోర్టర్,క్యామా సాయి సుమన్ తదితరులు కలవడం జరిగిందన్నారు.దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సంబంధిత అధికారుల తో మాట్లాడారు.త్వరలో సమస్య పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు.

## వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించిన - బలసాని, అంబటి.



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు ప్రత్తిపాడు నియోజకవర్గం,: కాకుమాను మండలంలో పర్యటించి, గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, దెబ్బతిన్న పంట పొలాలను మరియు ప్రాంతాలను పరిశీలించిన, గుంటూరు జిల్లా వై.యస్.ఆర్.సీ.పీ అధ్యక్షులు అంబటి రాంబాబు మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి "శ్రీ బలసాని కిరణ్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బారి వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాల నష్టాన్ని అంచనా వేసి, రైతులకు తగిన నష్ట పరిహారం అందించి, రైతులను ఆదుకోవాలని, ప్రభుత్వం వారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మరియు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల మరియు గ్రామ స్థాయిలో వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు, తదితరులు పాల్గొన్నారు. "ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం."



## ఉపాధి హామీ కార్యాలయాన్ని పరిశీలించిన ఏపీడి





ఏన్కూరు, నేటి శుభోదయం:: ఏన్కూర్ మండల కేంద్రంలో ని ఉపాధి హామీ కార్యాలయంలో గత రెండు రోజుల క్రితం అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనను ఏపీ డి చలపతిరావు పరిశీలించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగిందా లేదా మరేదో కారణం అయి ఉంటుందా అనే అనుమానం వ్యక్తం అవుతున్న నేపథ్యంలో సమగ్రంగా పరిశీలించారు. ప్రమాదం జరిగిన సంఘటన పై పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఏపిఓ చిత్తలూరి సూరయ్య, ఎంపీడీవో జీవీఎస్ నారాయణ, విద్యుత్ శాఖ ఏఈ ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుమాళ్ళ కృష్ణమూర్తికి పితృవియోగం

### పలువురు సంతాపం ఘన నివాళులు
### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం



వైరా, నేటి శుభోదయం ::: వైరా సాకేత్ కృష్ణ హాస్పిటల్ చైర్మన్ లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి తండ్రి పెరుమాళ్ళ అనంతరాములు (91) సోమవారం ఉదయం తన స్వగృహంలో కన్నుమూశారు. కుటుంబ సభ్యులు అనుమతితో ఖమ్మం నేత్రనిధికి వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానానికి ముందుకు వచ్చి అందించారు. పెరుమాళ్ళ అనంత రాములు మృతి పట్ల ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ, వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, లగడపాటి ప్రభాకర్ రావు, ఉంద్రు శ్యాంబాబు, నూకల శ్రీనివాసరావు, నూకల ప్రసాదరావు, పెనుగొండ ఉపేందర్ రావు, మిట్టపల్లి వెంకటరమణ, చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, కొల్లా రాంబాబు, రంగా సత్యనారాయణ, కొమిరిశెట్టి శ్రీధర్, గజ్జల కృష్ణమూర్తి, మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి సత్యంబాబు, కాటేపల్లి రామకృష్ణ, మిట్టపల్లి పల్లి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ల రంగారావు, కట్ల నాగరాజు నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.




## అకాల వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి

### సీజనల్ వ్యాదులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి
### వాగులపై హై లేవల్ వంతెనలు నిర్మించాలి
### కాలువల సైడ్ వాల్స్ నిర్మాణంలో లోపాలపై విచారణ జరపాలి.
### స్థానిక సమస్యల పరిష్కారానికి సిపిఐ(ఎం) కృషి
### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం



రాథోడ్, వైరా, నేటి శుభోదయ, ఆగస్ట్ 17 :: వైరా నియోజకవర్గంలో అకాల వర్షాల ప్రభావంతో వివిధ రకాల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, పెసర, పత్తి, వరి రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. వర్షాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు తీవ్రమయ్యాయని, మురుగునీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చేంది ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, సీజనల్ వ్యాదులు ప్రబలే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి, వైద్య శిబిరాలు గ్రామ గ్రామాన నిర్వహించాలని కోరారు. పల్లిపాడు -ఏన్కూర్ రహదారిలోని లాలాపురం - తీగల బంజర - అంజనాపురం - జన్నారం గ్రామాల మధ్య వాగులపై హై లెవెల్ వంతెనలు లేకపోవడంతో రాకపోకలు స్తంభించిపోతున్నాయని గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వంతెనల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, వైరా రిజర్వాయర్ కాలువల సైడ్ వాల్స్ నిర్మణ పనుల్లో నాణ్యత లోపాలు ఉన్నాయని, వరదలతో విప్పలమడక - లింగన్నపాలెం మధ్య సైడ్ వాల్ కూలిపోయిందని ఆరోపించారు. కోట్ల రూపాయలతో మంజూరైన కాల్వల ఆధునీకరణ పనుల్లో జరిగిన లోపాలపై జిల్లా అధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వైరా మున్సిపాలిటీ పరిధిలో అనేక వార్డుల్లో వర్షపు నీరు నిల్వ ఉండి, సైడ్ డ్రైనేజీలు పనిచేయకపోవడం, వీధి లైట్లు పనిచేయకపోవడం వంటి సమస్యలను సిపిఐ(ఎం) సర్వేలో గుర్తించినట్లు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులు, ప్రజా ప్రతినిధులు సమగ్ర కృషి చేయాలని, ఇప్పటికే సిపిఐ(ఎం) ప్రజా సమస్యలపై కృషి చేస్తుందని, ప్రభుత్వం స్పందించి దెబ్బతిన్న రోడ్లను ఆర్-బి అధికారులు వెంటనే మరమ్మతు చేయాలని ఆయన కోరారు.

## వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



**ఆన్లైన్ ద్వారా సమాచారం అందించాలి**
**నిబంధనలకు లోబడి నడుచుకోవాలి**
**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**

మంథని/రామగుండం, ఆగష్టు -18 (నేటిశుభోదయ): ఈ నెల 27న బుధవారం వినాయక చవితి పండుగ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల్ జోన్ పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని, ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు. ఈ https://policeportal.tspolice.gov.in/index.htm ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని పట్టణాలలో మరియు గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు. మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు తప్పని సరిగా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సీపీ తెలిపారు.

## ఉత్తమ అధికారులకు జర్నలిస్టులు సన్మానం







ఏన్కూర్, నేటి శుభోదయం:: ఏన్కూరు మండలం నుంచి ఉత్తమ పురస్కారాలు అందుకున్న పలువురు అధికారులను సోమవారం జర్నలిస్టులు సన్మానించారు. ఎస్సై రఫీ, తహసిల్దార్ సిహెచ్ శేషగిరిరావు, ఏవో నరసింహారావు, సూపరింటెండెంట్ తుమ్మలపల్లి కృష్ణ, ఏపీఓ సూరయ్య కు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ జుజ్జురి కృష్ణమాచారి, జర్నలిస్టులు ఎలుగోటి అశోక్ రెడ్డి, బానోతు గోపికృష్ణ, బాల బత్తుల శివకుమార్, చెరుకు రాంబాబు, ఎమ్మెస్ గోపాలరావు, గుగులోత్ బావ్ సింగ్, ఇస్లావత్ నరసింహారావు, మోదేపల్లి గోపికృష్ణ,జె సుందర్రావు, ఫోటోగ్రాఫర్ బజారు సాయి తదితరులు పాల్గొన్నారు



## వైరాలో పాపన్న గౌడ్ జయంతి ఘన నివాళి



వైరా, నేటి శుభోదయ ::: వైరా పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మాజీ మార్క్ ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ గౌడ్ పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గౌరవనికి ధీరత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ రాజకీయ సామాజిక సమానత్వానికి ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని. కుల మత వివక్ష లేకుండా అన్ని వర్గాలు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కావాలని ఆ కాలంలోనే పోరాడిన తెలంగాణ బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ పరిసర గౌడ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు నివాళులు అర్పించారు.

## పది టాపర్ కు నగదు ప్రోత్సాహకం అందజేత





నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి లో మండల ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థిని ను ప్రత్యేకంగా అభినందించారు. మండల పరిషత్ కార్యాలయం లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో నగదు ప్రోత్సాహకం ను అందించారు. మండల విద్యాశాఖాధికారి బీ. చలపతిరావు తల్లి బాలిన శాంతమ్మ జ్ఞాపకార్థం ప్రతీ ఏటా మండల స్థాయిలో ర్యాంకు సాధించిన వారికి ప్రోత్సాహకం అందిస్తారు. ఈ ఏడాది మండల ప్రథమ ర్యాంకు సాధించిన గురుకుల పాఠశాల విద్యార్థిని గ్రేషిత కు రూ.10,116 నగదు ప్రోత్సాహకం ను అందించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ యం.యర్రయ్య, తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయాధికారి యం.రాధ, సీఆర్పీలు ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న సేవలు మరవలేనివి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: సర్దార్ సర్వాయి పాపన్న సేవలు మరవలేనివి అని పలువురు కొనియాడారు. మండలం లోని పైనంపల్లి, బోదులబండ, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం తదితర గ్రామాలలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమం ను నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లేబోయిన గోవిందరావు, రామకృష్ణ. కొండా హర్షవర్ధన్, దేశబోయిన వేణుబాబు, మూడు రమేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాసాని నాగేశ్వరరావు, ఈదయ్య, కడియాల నరేష్, మాదాసు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పేదల చిరకాల వాంఛ నెరవేరుతోంది

- భద్రాద్రి రాముని సాక్షిగా చరిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం
- లక్ష మందితో జరగనున్న ఇందిరమ్మ గృహప్రవేశ మహోత్సవం
- బెండలంపాడు గ్రామంలోసీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 27 ఇళ్ల గృహప్రవేశం
- పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేదలకు ఇళ్లు అందజేస్తున్న ప్రభుత్వం
- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



ఖమ్మం, చంద్రుగొండ, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి , అక్షిత మీడియా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామంలో ఈనెల 21న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు



హాజరుకానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజు , అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టరాగమయి తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గడిచిన పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇల్లు అన్న కల కలగానే మిగిలిపోయింది అని అన్నారు. అయితే, గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఇందిరమ్మ పథకాన్ని పునఃప్రారంభించి, మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇండ్ల మంజూరుతో పేదవాడి చిరకాల వాంఛను ఈ పేదోడి ప్రభుత్వం అయినా ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. ఈ శ్రావణ మాసం 21వ తేదీన శుభ ముహూర్తంలో ముఖ్యమంత్రి స్వయంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చంద్రుగొండ మండలం బెండలంపాడు గ్రామం లో గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు అని తెలిపారు. ఈ గ్రామంలో మొత్తం 312 ఇండ్లు మంజూరయ్యాగా, వాటిలో 72 ఇండ్లు పూర్తి అయ్యాయి. అందులో 27 ఇండ్లకు ముఖ్యమంత్రి చేతుల మీదగా గృహప్రవేశం జరగనుంది. గతంలో ఏ పేదవాడికీ అందని ఇళ్లను ఇప్పుడు ఈ ప్రభుత్వం పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి అర్హునికి అందజేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 22,500 కోట్ల రూపాయలతో 4.5 లక్షల ఇళ్లలో, సుమారు 2.5 లక్షల ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణంలో



ఉన్నాయి. మిగిలిన ఇళ్లు కూడా ఇందిరమ్మ కమిటీల ద్వారా పారదర్శకంగా అర్హులైనవారికి ఎంపిక చేసి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. భద్రాద్రి రాముని సన్నిధిలో గతంలో ఈ పథకాన్ని ప్రారంభించాం. ఈరోజు అదే భద్రాద్రి నేలపై ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరగడం ఒక చారిత్రక ఘట్టం అని తెలిపారు. జిల్లాలో జరిగే ఈ మహోత్సవానికి సుమారు ఒక లక్ష మంది ప్రజలు పాల్గొంటారని అంచనా. కాబట్టి, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని గొప్ప విజయవంతం చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను అన్నారు. 20వ తేదీ మధ్యాహ్నం నుంచే ఇక్కడ ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తాను అని మంత్రి తెలిపారు . అధికారులు చిన్నచిన్న తప్పిదాలు కూడా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పేదవాడి కలలను నిజం చేసే ఈ గృహప్రవేశోత్సవాన్ని ఘనవిజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్



మాట్లాడుతూ ఆగస్టు 21 మధ్యాహ్నం రెండు గంటలకు చంద్రుగొండకు ముఖ్యమంత్రి చేరుకుంటారని, 2:10 బెండలంపాడు చేరుకుని 2:20 కు లబ్ధిదారుల ఇళ్ల వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారని, ఒక్కో ఇంటి వద్ద 15 నిమిషాలపాటు లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 2:50 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 3:00 గంటల నుంచి ప్రజాసభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. ఈ సందర్భంలో పోలీస్ బందోబస్తు, వీఐపీల ప్రోటోకాల్, ప్రజా రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై ఎస్పీ వివరాలు తెలియజేశారు. రెవెన్యూ శాఖ అదనపు కలెక్టర్ మొత్తం సమన్వయం చేపడతారని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే సమీపంలోని 30 కిలోమీటర్ల పరిధిలోని మండలాల నుండి ముఖ్యంగా మహిళా స్వయం సహాయక సంఘాల (ఎస్ ఎస్ జిఎస్) సభ్యుల రాకపోకలపై ప్రత్యేక మొబిలైజేషన్ ప్రణాళిక రూపొందించామని తెలిపారు. ప్రధాన శాఖలవారీగా తగిన ఏర్పాట్లు చేయాలని, బాధ్యతలు విభజించినట్లు కలెక్టర్ వివరించారు. రోడ్ల మరమ్మత్తులు, బురద తొలగింపు, పిచ్చి మొక్కల నివారణ, డోజర్ల వినియోగం, స్టోన్ డస్ట్ వేసే పనులు సమయానికి పూర్తిచేయాలని, వర్షాల వలన మళ్లీ సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. 19వ తేదీ సాయంత్రానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. హెలిప్యాడ్, లైటింగ్, తాగునీరు, పార్కింగ్, ప్రజా సౌకర్యాలు, దయాస్ ఏర్పాటు, మీడియా కోసం ప్రత్యేక వేదిక, బారికేడింగ్, భద్రత వంటి అంశాలన్నీ విభాగాలవారీగా సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున ఎక్సైజ్, సిపిఓ, పోలీసు అధికారులు సమగ్రంగా



పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్వయంగా విచ్చేసి గృహప్రవేశాలలో భాగస్వాములు కావడం గిరిజనుల పట్ల ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం అని పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వలన ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలని ఆయన అన్నారు. అధికారులందరూ తమ విధి బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మంత్రి కలెక్టర్, ఎస్పీ శాసన సభ్యులతో కలిసి హెలిపాడ్ మరియు సభా ప్రాంగణం, ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ్ బాబు,అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైన్ కలెక్టర్ సౌరబ్ శర్మ, స్థానిక సంస్థల ఆదరణ పథకం విద్యాచందన, ఆర్డీవో మధు, అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీడీఓ యర్రయ్య కు ఘన సన్మానం



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య జిల్లా ఉత్తమ ఎంపీడీఓ అధికారిగా అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు ఘనంగా సన్మానించారు.మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన కు ఘన సన్మానం చేశారు. మోటాపురం సోసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ల కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడారు. మండలం ను అన్ని రంగాలలో ఆదర్శంగా పాలన సాగించేలా చర్యలు తీసుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి అవార్డులు మరెన్నో అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బెల్లం శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణారావు చావా కృష్ణమూర్తి, ' భాగం ప్రభాకర్రావు, భాగం హనుమంతరావు, గుగులోత్ చంటి, భూక్యా లక్ష్మణ్, టీడీపీ నాయకులు భాగం మురళీ తదితరులు పాల్గొన్నారు. గ్రీవెన్స్ లో ఎంపీడీఓ ను ఘనంగా సన్మానించారు. తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖాధికారి బీ,చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## గగన్ పహాడ్ డ్రీమ్ వ్యాలీ పరిసర ప్రాంతాల్లో నూతన భూగర్భ డ్రైనేజ్,నూతన సీసీ రోడ్డు పనుల కోసం పర్యటన:శ్రీనివాస్ రెడ్డి.



రాజేంద్ర నగర్,ఆగస్టు18(నేటి శుభోదయ):డివిజన్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగా కుండా అధిభి వృధి పనులు చేపట్టాలని అధికారులకు మైలర్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.సోమవారం మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ లో డ్రీమ్ వ్యాలీ పరిసర ప్రాంతాల్లో నూతన భూగర్భ డ్రైనేజ్,నూతన సీసీ రోడ్డు కొరకై రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిఎచ్ ఎంసి,వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...త్వరితగతిన అభివృద్ధి పనుల కోసం నూతన వాటర్ పైప్ లైన్లు,నూతన మంజూరు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని అధికారులను ఆదేశించారు.విలు అయినంత త్వరగా పై అధికారులతో మాట్లాడి పనులను ముందుకు సాగే విధంగా కృషి చేస్తానని బస్తి వాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జోగి రవి,తలారి చిన్న,వల్లూరు శ్రీనివాస్,పుస్తకాల నందు,టీ.అజయ్ కుమార్,శ్రీనివాస్,పవన్,బబ్లూ,ఏన్నూ శంకర్ రెడ్డి,జిఎచ్ ఎంసి,వాటర్ వర్క్స్ అధికారులు మేనేజర్ ప్రసాద్,ఎఇ నరసింహ మూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్,బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ పోరాట స్ఫూర్తి ని కొనసాగించాలి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన పోరాట మార్గం ను కొనసాగించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపునిచ్చారు. మండలం లోని చెరువుమాధారంలో చంద్రబోస్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఆయన విగ్రహం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...దేశ స్వాతంత్ర కోసం భోస్ చేసిన పోరాట స్ఫూర్తి నేటి తరంకు ఆదర్శమని పేర్కొన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, రామకృష్ణ. కొండా హర్షవర్ధన్, దేశబోయిన వేణుబాబు, మూడు రమేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వి.ఆర్.పురాన్ని చుట్టుముట్టిన వరదలు!...

**శబరి గోదావరి నదులు ఉగ్రరూపం!...**

**ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్న వాగులు వంకలు!...**



వి.ఆర్.పురం,ఆగస్టు 18(నేటి శుభోదయ (ప్రతినిధి): గత మూడు రోజులుగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్న శబరి, గోదావరి నదులు జల్లివారిగూడెం వాగు, అన్నవరం వాగు,బారీగా ప్రవహిస్తుండటంతో చుట్టూ నాలుగు దిక్కులా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.అక్కడక్కడ భారీ వృక్షాలు నెలకొరగటంతో భద్రాచలం "టూ" వి.ఆర్.పురం, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. అధికారుల ఆదేశాలతో వృక్షాన్ని తొలగించారు. చెరువులు, కాలువలు,చిన్న చిన్న వాగులు పొంగి పొర్లుతున్నాయి.జిల్లా కలెక్టర్ ఆదేశాలతో స్కూల్ సెలవులు ఇచ్చారు. వ్యాపార వర్గాలు, వ్యవసాయ కూలీలు, రైతులు,చాలా చాలా ఇబ్బందులు పడుతున్నారు.



వ్యవసాయ పనులు చేసేందుకు అన్నవరం వాగు అడ్డంకిగా మారింది. గంట గంటకు గోదావరి, శబరి నదులవద్ద ప్రవాహం పెరుగుతుంది.ఛత్తీస్గఢ్, ఒరిస్సా రాష్ట్రాల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. భద్రాచలం వద్ద గోదావరి ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహిస్తుంది.ఎప్పటికప్పుడు అధికారులు,వరద పై సమాచారం ఇస్తూనేఉన్నారు. చింతూరు ఐ.టి.డి.ఎ, ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్(ఐ.ఎ.ఎస్) భారీ వర్షంలో తడిసిన లెక్కచేయకుండా! కూనవరం, వరరామచంద్రాపురం, మండలంలో వరద ఉధృతి, అన్నవరం వాగు, గోదావరి, శబరి, నదులవద్ద ప్రవాహం పరిశీలించారు.



అన్నవరం వాగు వద్ద భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ప్రాజెక్టుఅధికారి అపూర్వ భరత్,వెంట తహసిల్దార్ సరస్వతి,డి.టి రాంబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.గంగ పుత్రులు గోదావరిలో వేటకు వెళ్ళొద్దని హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఏది ఏమైనా లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



## ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం

# చిన్న జిల్లాలకు వర్తింపజేయాలి

### నిరుద్యోగ యువత కోసం పార్లమెంట్ లో ప్రస్తావించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




న్యూఢిల్లీ, నంద్యాల, నేటి శుభోదయ ::: ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం చిన్న జిల్లాలకు కూడా వర్తింప జేసి నిరుద్యోగ యువత, విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉండాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సోమవారం పార్లమెంట్ లో నిరుద్యోగ యువత, విద్యార్థుల కోసం ప్రశ్నించారు. పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ పథకం (పిఎం ఐఎస్) లో యువత, విద్యార్థుల నుండి భారీ ఆసక్తి ఉన్నప్పటికీ, దానిలో తక్కువ భాగస్వామ్యం ఉందన్న కారణంగా అర్హులైన వారికీ న్యాయం జరగడం లేదన్నారు. ఈ పథకంలో ఉన్న ప్రస్తుత స్టైపెండ్ నిర్మాణం సరిపోదని, ముఖ్యంగా టైర్-1 నగరాల్లో ఉందని హైలైట్ చేసి, మద్దతును సవరించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. టైర్-2 నగరాలు, చిన్న జిల్లాలకు కూడా ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం వర్తించేలా సవరణ చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె కోరారు, దీంతో ఎక్కువ మంది విద్యార్థులు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా 7 లక్షల మంది అర్హులు కాగా, 6 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా కేవలం 8 వేల మందికి మాత్రమే అవకాశాలు ఉన్నాయని, నా నంద్యాల జిల్లాలో 372 ఆపర్లకు గాను 3000 వేల దరఖాస్థులు చేసుకోగా, 30 మందికి మాత్రమే అవకాశం ఉందని, నెలకు రూ. 5 వేల స్టైఫండ్ సరిపోదని, వీటిని కూడా పెంచాలని, వీటివల్ల అర్హులైన యువతకు సరైన న్యాయం జరగదని, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకంలో సవరణలు చేసి, చిన్న జిల్లాలకు వర్తింపజేసి, నిధులు పెంచి అర్హులైన వారందరికీ సహాయం చేయాలని యువత కోసం పార్లమెంట్ లో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు.

## కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో

# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భేటీ



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: న్యూఢిల్లీలో సోమవారం కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సమావేశమయ్యారు. ఆంధ్ర రాష్ట్రానికి చెందిన పలు సమస్యలు, నంద్యాల జిల్లాకు కేంద్ర ప్రభుత్వం నుంచి విడుదల కావాల్సిన నిధులపై ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తెచ్చారు. అదేవిధంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ మీకు మంచి ఆరోగ్యం, ఆనందం, దేశానికి అంకితభావంతో సేవ చేయడానికి నిరంతర శక్తి ఆ దేవుళ్ళు ప్రసాదించాలని కోరుకుంటున్నానన్నారు.

## ఢిల్లీలో మంత్రి నారా లోకేష్ కు ఘన సన్మానం





న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: ఢిల్లీలో ఏపీ మంత్రి నారా లోకేష్ సోమవారం కేంద్రమంత్రులు అశ్వినీ వైష్ణవ్, నితిన్ గడ్కరీ, హర్దీప్‌సింగ్, సోనావాల్, పీయూష్ గోయల్, జైశంకర్ లతో విడివిడిగా భేటీ అయ్యేందుకు వచ్చి తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ కార్యాలయం సందర్శించారు. ఢిల్లీ కి వచ్చి పార్లమెంట్ ఆవరణలోని టీడీపీ ఎంపీ కార్యాలయంకు వచ్చిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ను టీడీపీ, జనసేన ఎంపీలు ఘనంగా సత్కరించారు. ఏపీకి సంబంధించిన పలు ప్రతిపాదనలు కేంద్ర మంత్రులకు నారా లోకేష్ బృందం అందజేయ నున్నది.

## అత్తాపూర్ చిన్న అనంతగిరి శివాలయంలో హెూమయజ్ఞులు

### మోంగ్ర నర్సింహా.



రాజేంద్ర నగర్,ఆగస్టు18(నేటి శుభోదయ): శ్రావణమాసంలో ఆ పరమశివుడిని ఆరాధిస్తే సకల పాపాలు హరించి కుటుంబం సుభిక్షంగా ఉంటుందని శ్రీ ప్రణవభక్త సమాజం హైదర్ గూడ అధ్యక్షులు మోంగ్ర నర్సింహా తెలిపారు.సోమవారం అత్తాపూర్ డివిజన్ లోని చిన్న అనంతగిరి శివాలయంలో శ్రీ ప్రణవభక్త సమాజం హైదర్ గూడ అధ్యక్షులు మోంగ్ర నర్సింహా ఆధ్వర్యంలో ఆలయ పూజారి వెంకటేష్ పంతులు కరకములముంచే శ్రావణమాసం ఆఖరి సోమవారం గణపతి పూజ,పరమశివునికి అభిషేకం, ఉమామహేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన తదుపరి గణపతి హెూమము,రుద్రహెూమము,నవగ్రహాల పూజలు, ఆంజనేయ స్వామికి పూజలు పూర్ణాహుతి తర్వాత అన్నప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తకాల అశోక్,ఎస్.బీ.హరినాథ్,బర్ల మల్లారెడ్డి,కొండమీది హరినాథ్,నారగూడెం మల్లారెడ్డి,మ్యాడం రామేశ్వరరావు, మ్యాడం మధుసూదన్,మోంగ్ర అయిలయ్య, చెట్టిగారి నరేందర్ రావు(చిన్న), ఎం.బాలు, ఎస్.జయానంద్ రెడ్డి,యూ.శ్రీకాంత్, మ్యాడం రాము,హెూమములో పాల్గొన్న దంపతులు పెంటల భబిత సుధాకర్ రెడ్డి,సాబాద స్వప్న విజయ్ కుమార్,కాకులారం రాణీ కృష్ణ దంపతులు ఎస్.బీ శ్రీనాథ్, ఎస్.అశోక్ సులిగే మల్లేష్,కే.కిరణ్ చారి,సత్యనారాయణ, ఎల్.వెంకటేష్,గొరిగె రాజు,రావుల జగన్,శెట్టి గారి శేఖర్,కైలా రవీందర్ రెడ్డి,జి.సురేందర్ రెడ్డి,జీ.బల్వంత్ రెడ్డి,పుస్తకాల శేఖర్,రమేష్,కే.రాజు,సంతోష్, రఘునందన్, శ్రీకాంత్,సులిగే రమేష్,సులిగే శ్రీనివాస్, ఇంద్రారెడ్డి,నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.






## గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న చలపాటి వెంకటేశ్వరరావు ఈడే. అశోక్ కుమార్ గౌడ్



నేటి శుభోదయ బ్యూరో వంశీ: ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న గారి జయంతిని పురస్కరించుకొని పడమట కౌంటిన్య నగర్ విజయవాడ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిస్తున్న చలపాటి. వేంకటేశ్వరరావు మరియు ఈడే. అశోక్ కుమార్ గౌడ్ ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు అధికారులు పాల్గొన్నారు. చలపాటి. వేంకటేశ్వరరావు మరియు ఈడే. అశోక్ కుమార్ గౌడ్, వీరంకి నాగేశ్వరరావు, గోపాలరావు, వీరంకి దాంగ్ కుమారి, మాదు శివయ్య, చిట్టిబొమ్మ శ్రీహరి, యార్లగడ్డ శ్రీనివాస్, చిట్టిబొమ్మ దీపక్, వీరంకి మోహనరావు,మరియు గౌడ్ పెద్దలు.

# రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు

### జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు
### అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరణ
### మద్యం మత్తులో పట్టుబడిన వారిపై కేసులు నమోదు

ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల రాత్రివేళలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు పర్యవేక్షణలో ఆదివారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులపై కేసులు నమోదు చేశారు. వారికీ న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు పడేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు. జాతీయ రహదారులపై నియంత్రణ లేని నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్, హెల్మెట్ ధరించకపోవడం, మద్యం మత్తులో డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయడం ద్వారానే ద్విచక్ర వాహనదారులు ఎక్కువ సంఖ్యలో



ప్రమాదానికి గురై మరణిస్తున్నారని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో




అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రతి రోజు ఖచ్చితంగా డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్లు ధరించని వాహన దారులుపై చట్ట ప్రకారం




చర్యలు తీసుకోవాలని, తద్వారా ప్రమాదల సంఖ్య తగ్గించవచ్చని పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశించారు.ముఖ్యంగా మద్యం మాత్తులో రోడ్లపైకి వస్తున్న కొందరు వాహనదారులు, ఇతరుల ప్రాణాలకు ముప్పు తెస్తున్నారని, ఈ క్రమంలోనే ఇలాంటి వారిపై పోలీసులు స్పెషల్ ఫోకస్? పెట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయిన అప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహానాలను ఢీకోట్టడం జరుగుతోందని, దానివల్ల కూడా ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది అన్నారు.. ఈ ఏడాది జనవరి నుండి ఆగస్టు 17వ తేదీ వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 10,141 మంది వాహనదారులు పట్టుబడ్డారు. వారిపై పోలీసులు వివిధ కోర్టుల్లో ఛార్జ్‌షీట్లు దాఖలు చేశారు. ఈ ఏడాది ఏడు నెలలలో టూ, త్రీ వీలర్స్, 4 వీలర్స్, ట్రాక్టర్లు, టెంపోలు, టిప్పర్లు, బస్సు,లారీలు తదితర 607 రోడ్డు ప్రమాదాలు సంభవించగా,225మంది మృతిచెందగా, 526 మంది గాయపడ్డారని వివరించారు.ఇందులో 150 ద్విచక్ర వాహన ప్రమాదల్లో 69మంది మృతి చెందారు.

# ఓట్ల గల్లంతుతో ప్రజాస్వామ్యం అపహాస్యం

### బీహార్ లో ప్రజల ఓట్లు తొలగించడం రాజ్యాంగ విరుద్ధం : సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎం పి తమ్మినేని వీరభద్రం.

భద్రాద్రి కొత్తగూడెం, నేటి శుభోదయ ::: బీహార్లో ప్రతిపక్షాలు మైనార్టీల ఓట్లను గల్లంతు చేయడానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఓటు సవరణ పేరుతో స్పెషల్ ఇంసెంటివ్ రివిజన్ విధానాన్ని తీసుకొచ్చిందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎం పి తమ్మినేని వీరభద్రం అన్నారు. స్థానిక మంచి కంటి భవన్ లో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీహార్లో అధికారంలోకి రావడం కోసం తమకు వ్యతిరేకంగా ఓట్లు పడతాయి అనుకున్న వారిని తొలగించే కుట్టలు కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. స్వతంత్ర సంస్థగా పనిచేయాల్సిన ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వానికి తొత్తుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తరపున మద్దతుగానే ఎన్నికల కమిషన్ ప్రకటనలు కూడా ఉంటున్నాయని ఆయన ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రత్యేక సమగ్ర సవరణ విధానం నేడు బీహార్ రేపు భారతదేశమంతట విస్తరిస్తుందని ఆరోపించారు ఇది నకిలీ ఓటర్లను తొలగించడం మాత్రమే కాదని భారత రాజ్యాంగంలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఓటు హక్కును తొలగించడమేనని ఆయన అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి పౌరుడు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని ఆయన గుర్తు చేశారు. అభ్యుదయవాదులు ప్రజాస్వామిక వాదులు భారత రాజ్యాంగాన్ని రక్షించాలని అభివృద్ధి కాముకులు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఓటు సవరణ విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ విధానం భారత రాజ్యాంగ స్పూర్తి అయిన ప్రజాస్వామ్యంపై దాడి తప్ప మరొకటి కాదని ఆయన అన్నారు. ప్రజల హక్కు అయిన ఓటు హక్కును కాలరాస్తూ భారత రాజ్యాంగ స్పూర్తికి విఘాతం కలిగించే విధంగా కేంద్ర ఎన్నికల సంఘం కేంద్ర ప్రభుత్వం కలిసి




వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. సమగ్ర సవరణ పేరుతో ఓట్లు తొలగించడం మీద కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన సమాధానం సహేతుకంగా లేదని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడుకోవడం ప్రజల బాధ్యత అని ఆ హక్కును కాలరాసే ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మోడీ ట్రంప్ ఇద్దరు స్నేహితులే అయితే భారత్ పై పదేపదే సంకలు ఎందుకు విధిస్తున్నారో మోడీ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అమెరికా భారత్ వాణిజ్యంలో భాగంగా సుంకాల విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన మోడీ ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన ప్రశ్నించారు. భారతదేశ సార్వభౌమాధికారాన్ని స్వావలంబనను అమెరికా సామ్రాజ్యవాదానికి తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలన్నింటిలో ప్రత్యేకించి అమెరికాలో కూడా నిరసన వెల్లువలు కొనసాగుతున్నాయని ఇది శుభ పరిణామమని అన్నారు. ప్రజా తిరుగుబాటులో సామ్రాజ్యవాద పెట్టుబడుదారి శక్తులు తోక ముడవక తప్పదని అన్నారు. రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలకు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రత్యేకించి ఏజెన్సీ ప్రాంతాలలో వైద్య సదుపాయం ప్రజలకు అందుబాటులో ఉండేలాగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రం ఆసుపత్రులతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా డాక్టర్లను ఏర్పాటుచేసి సరిపడ మందులు అందుబాటులో ఉంచాలని కోరారు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నుండి ఏజెన్సీ ప్రాంత ప్రజలను కాపాడడానికి ప్రభుత్వం తగిన సౌకర్యాలు కల్పించడంతోపాటు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, బండారు రవికుమార్, జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. జ్యోతి, ఎంబి నర్సారెడ్డి, కారం పుల్లయ్య, లిక్కి బాలరాజు, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు కె.ధర్మ , కొండపల్లి శ్రీధర్, ఎస్ ఏ నబీ, గడ్డం స్వామి, మోరంపూడి శ్రీనివాస్, చిరంజీవి నాయుడు, చంద్రయ్య,వంశీ, చిలకమ్మ, అర్జున్, భూక్య రమేష్, వీర్ల రమేష్, రాంబాబు, నరేష్,మోరంపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేంద్ర పన్నుల నికర ఆదాయంలో గత ఆర్థిక సంవత్సరానికి

# రాష్ట్రాలకు రావాల్సిన వాటా ఎంత..?

### 15వ ఆర్థిక సంఘం సూచన, కేంద్రం చేపట్టిన అధికార వికేంద్రీకరణ స్థాయి, రాష్ట్ర నిర్దిష్ట గ్రాంట్ల వివరాలు తెలపండి
### లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
### లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి



న్యూఢిల్లీ, ఖమ్మం, నేటి శుభోదయ ::: కేంద్ర పన్నుల నికర ఆదాయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రాలకు రావాల్సిన వాటా ఎంత..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా సోమవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ. రాష్ట్రాలకు వాటా పై 15వ ఆర్థిక సంఘం సూచన, ప్రభుత్వం చేపట్టిన అధికార వికేంద్రీకరణ స్థాయి, రాష్ట్ర నిర్దిష్ట గ్రాంట్ల వివరాలను తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

**రాష్ట్రాల వాటా రూ. 12.86లక్షల కోట్లు**

2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్నులు, సుంకాల నికర ఆదాయంలో రాష్ట్రాల వాటా మొత్తం రూ. 12,86,885.44కోట్లు ఉన్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి తెలిపారు. 41 శాతం తక్కువగా ఉందా..? అని ఎంపీ ప్రశ్నించగా 15వ ఆర్థిక సంఘం ఆమోదించబడిన సిఫార్సుల ప్రకారం ఉన్నట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థలకు కేంద్రం నేరుగా ఎలాంటి పన్ను కేటాయించలేదని తెలిపారు.

**రాష్ట్ర నిర్దిష్ట గ్రాంట్లను కేంద్రం విడుదల చేయట్లేదు.**

15వ ఆర్థిక సంఘం చేసిన సిఫార్సులపై తీసుకున్న చర్యలకు సంబంధించిన మెమోరాండంలో రాష్ట్ర-నిర్దిష్ట గ్రాంట్లను ప్రత్యేకంగా అంగీకరించలేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి పేర్కొన్నారు. దీని ప్రకారం రాష్ట్ర - నిర్దిష్ట గ్రాంట్లను విడుదల చేయడం లేదని వివరించారు.

## ట్రాఫిక్ డైవర్షన్ ప్రాంతాలను ఆకస్మికంగా పరిశీలించిన గుంటూరు 2 ఎమ్మెల్యే గళ్ళా మాధవి




నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు: గుంటూరు నగరంలో శంకర్ విలాస్ బ్రిడ్జి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ డైవర్షన్ చేసిన క్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ట్రాఫిక్ పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి ద్విచక్రవాహనం పై స్వయంగా ప్రయాణిస్తూ పట్టాభిపురము, గుజ్జనగుండ్ల, కోరిటిపాడు, బ్రాడిపేట, శ్యామల నగర్ రైల్వే గేట్, కంకరగుంట ఆర్‌యూబి, జేకేసి కాలేజీ రోడ్డు, ఐటీసీ వంటి ప్రాంతాలను ఆకస్మికంగా సందర్శించారు. ట్రాఫిక్ డైవర్షన్ అమలులో ఉన్న విధానాన్ని గమనించి స్థానికులతో కూడా సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని పశ్చిమ ట్రాఫిక్ సిఐ సింగయ్యకు సూచించారు. ముఖ్యమైన రోడ్డు జంక్షన్ల వద్ద అదనపు సిబ్బందిని నియమించడంతో పాటు, వాహనాల రాకపోకలు సజావుగా సాగేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ...**

శంకర్ విలాస్ బ్రిడ్జి విస్తరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. పనులు పూర్తయిన తర్వాత గుంటూరు నగరంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. అప్పటివరకు ప్రజలు కొంత సహనం పాటించి, సహకరించాలని కోరుతున్నాను. ప్రజలు ఎదుర్కొంటున్న చిన్నచిన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులను నిరంతరం మానిటరింగ్ చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి భరోసా ఇచ్చారు.

# ఉద్యోగ సంసిద్ధత పై ఎస్.బీ.ఐ.టీ లో వర్క్ షాప్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇంజనీరింగ్ విద్యార్థులు తృతీయ సంవత్సరం నుండే ఉద్యోగాలకు సంసిద్ధంగా ఉండాలని ఎస్.బీ.ఐ.టీ చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఇంటర్న్షిప్, ప్రిప్లేస్మెంట్ ఆఫర్ లు ఊపందుకున్న తరుణంలో విద్యార్థులు తమను తాము మెరుగు పరచుకోవాలని సూచించారు. కళాశాల ఆవరణలో సోమవారం నిర్వహించిన వర్క్ షాప్ లో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇటువంటి వర్క్ షాప్స్ ద్వారా విద్యార్థులకు ఉద్యోగ అన్వేషణ మెళకువల పై అవగాహన కలుగుతుందని తెలిపారు. తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్(టాస్క్), 1ఎం1బీ ఫౌండేషన్ వారు సంయుక్తంగా నిర్వహించిన వర్క్ షాప్ కు తమ కళాశాల లోని తృతీయ సంవత్సర విద్యార్థులందరికీ అవగాహన కలిగించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి తెలిపారు. ఈ వర్క్ షాప్ ద్వారా రెసుమే బిల్డింగ్, ఏ టీ ఎస్ స్కోర్ ను పెంచే విధానం వంటి కీలక విషయాలతో పాటు విద్యార్థులు వ్యక్తిగత ప్రొఫైల్స్ దృఢపరచడం పై ప్రత్యేకంగా శిక్షణను అందించినట్లు తెలిపారు. ఐ. బీ.ఎం మరియు ఈ.వై. కంపెనీలు స్పాన్సర్స్ గా కలిగిన ఈ వర్క్ షాప్ లో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, ఆగ్మెంటేడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ వంటి ఆధునిక కోర్సులతో పాటు ఇంటర్న్షిప్, సర్టిఫికేషన్స్ లు కూడా ఉంటాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రాజ్ కుమార్ తెలిపారు. యునైటెడ్ నేషన్స్ ద్వారా 2014 లో స్థాపించబడి ఒక మిలియన్ యువతకు శిక్షణను అందించడం ద్వారా ఒక బిలియన్ జీవితాలలో మార్పు తీసుకురావాలనే సదుదేశం తో 1ఎం1బీ గా నామకరణం చేశారని, ఈ మిషన్ లో తమ కళాశాల భాగస్వామ్యం కావడం తమకు గర్వకారణం అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో 1ఎం1బీ ఫౌండేషన్ ట్రైన్స్ తమన్నా శ్వేత, విఠల్ నవ్భేతు, కార్తికేయ ఉయ్యూరు, కళాశాల డైరెక్టర్లు గుండాల ప్రవీణ్ కుమార్, డాక్టర్ ఏ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ రవీంద్ర బాబు, గంధం శ్రీనివాస్, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి కేరాఫ్ గుంటూరు ఎమ్మెల్యే నసీర్

## నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణంలో రాజీ లేదు

## 8 నెలల్లో పూర్తి చేసేందుకు తీవ్రంగా కసరత్తు

## వర్షాకాలమైనా పనులు వేగవంతం

## బ్రిడ్జి నిర్మాణాన్ని పరిశీలించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు గుంటూరు నగరాన్ని అభివృద్ధికి కేరాఫ్ గా తీర్చిదిద్దుతున్నామని, ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు శరవేగంగా పరుగులు పెడుతున్నాయని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. పాత గుంటూరులోని నందివెలుగు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. ఇప్పటి వరకు పనులు ఎంత వరకు పూర్తయ్యాయి ? ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారు ? వర్షాకాలంలో పనులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి ? వంటి అంశాలను కాంట్రాక్టర్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ నందివెలుగు ఫ్లైఓవర్ నిర్మాణం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టామని తెలిపారు. ఎనిమిది నెలల కాలంలో బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు పట్టుదలగా ఉన్నామని వెల్లడించారు. బ్రిడ్జి క్వాలిటీ విషయంలో కొంచెం కూడా రాజీ లేదని స్పష్టం చేశారు. బ్రిడ్జి నిర్మాణ సందర్భంగా వాహనదారులు ఈ ప్రాంత ప్రజలు పూర్తిగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. అధికారులు బ్రిడ్జికి ఇరువైపులా రోడ్లు నిర్మించారని, దీంతో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వంలో బ్రిడ్జి నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, దీంతో ప్రజలు అవస్థలు పడ్డారని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నందివెలుగు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు.



# మేమున్నామని.. మీకేంకాదని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే భరోసా..

## నేటి శుభోదయ బ్యూరో వంశీ గుంటూరు:

## ముగ్గురికి రూ.9 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు

## స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేసిన ఎమ్మెల్యే నసీర్

## సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ కు రుణపడి ఉంటామన్న లబ్ధిదారులు



పేదల గుండెకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తోంది. చిన్న కష్టమొచ్చినా తానున్నానంటూ ఆపన్నహస్తం అందిస్తోంది. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదల ఆరోగ్యానికి భరోసా లభిస్తోంది. ఎమ్మెల్యే నసీర్ సోమవారం స్వయంగా సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారుల గృహాలకు వెళ్లి రూ.9 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. పాత గుంటూరుకు చెందిన పుప్పుల సంజన, బాలాజీ నగర్ పదో లైనుకు చెందిన మల్లాది కాంతారావు, గౌడాస్ కాలనీకి చెందిన షేక్ మాబు చాన్ అనారోగ్యానికి గురి కావడంతో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స తీసుకున్నారు. వీరికి వైద్యానికి లక్షల రూపాయలు ఖర్చు కావడంతో అప్పులు చేశారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే నసీర్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆయా కుటుంబాలను ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం వీరికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు కావడంతో ఎమ్మెల్యే నసీర్ స్వయంగా లబ్ధిదారుల స్వగృహాలకు వెళ్లారు. పప్పుల సంజనకు రూ.5 లక్షలు, మల్లాది కాంతారావుకు రూ. 2 లక్షలు, షేక్ మాబు చాన్ కు రూ.2 లక్షలు చొప్పున సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ అపర సంజీవని అని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు కూడా కొర్రీలు పెట్టేవారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వైద్యానికి పెద్ద పీట వేశారని తెలిపారు. ఎవరికి ఆపద వచ్చినా తాము అండగా నిలుస్తామని, అనారోగ్యంతో ఏ ఒక్కరూ బాధ పడకూడదని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం సమానంగా ప్రగతి పథంలో పయనిస్తున్నాయని తెలిపారు. లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కుటుంబాలను దేవుడిలా ఆదుకున్న సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే నసీర్ కు రుణపడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ అబ్జర్వర్ గంజం రాఘవేంద్ర, కార్పొరేటర్ యల్లావుల అశోక్, డివిజన్ అధ్యక్షులు బట్ట రాజా, మాదాసు శేఖర్, కొండలు, కొలగాని కృష్ణ, మల్లాది కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాకాలంలో వాగులు దాటుట, చేపలు పట్టడం వంటి కార్యక్రమాలకు దూరంగా ఉండండి..!



## సెప్టెంబర్,అక్టోబర్ నెలలలో బ్రిడ్జి శాశ్వత నిర్మాణం పనులు ప్రారంభం ఔతాయి..!

## ముంపు మండలాలను సందర్శించిన ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ (ఐ. ఏ.ఎస్.)...!

వి.ఆర్.పురం, ఆగస్టు 18(నేటి శుభోదయ ప్రతినిధి ):- గోదావరి,శబరి నదులు వరదల వలన తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో చింతూరు ఐ.టి.డి.ఏ, ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ ,, అసిస్టెంట్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, చింతూరు డివిజన్ లో ఉన్న రోడ్డుబ్లాక్ పాయింట్స్ ను సందర్శించి, మొదట సోకులేరు వాగు బ్లాక్ పాయింట్ సందర్శించి అక్కడ ఒక కంట్రీ బోట్ ను, పోలీస్, రెవెన్యూ సిబ్బందిని,ఆప్రాంతంలో నియమించటం జరిగింది. తదుపరి వారు కూనవరం బ్రిడ్జి సందర్శించి శబరి,గోదావరి, నదుల కదలికలను పరిశీలించి,మూడు మండలాలకు పెద్ద బొట్స్ ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఈవర్షకాలంలో ఎవరు కూడా వాగులు దాటడం, చేపలు పట్టడం వంటి కార్యక్రమాలు చేయకూడదని,దీనికి సంబంధించి ఒక సర్క్యులర్ జారీ చేయటం జరుగుతుందని వారు పేర్కొన్నారు. వి.ఆర్.పురం,మండలంలోని అన్నవరం బ్రిడ్జి ను సందర్శించి , వర్షంప్రభావంవలన వాగునీటి ఉధృతి చాలా ఎక్కువ ఉన్నదని గమనించారు. రాజుపేట, వడ్డిగూడెం గ్రామలప్రజలు ఉమ్మడివరం వైపు కూలీపనులకు వెళ్లి ఉమ్మడివరం వైపు ఆగిపోయిన ప్రజలకు భోజన సదుపాయం కల్పించాలని స్థానిక తహశీల్దార్,వారికి ఆదేశించడమైనది. అన్నవరం వాగు దాటి కూలీ పనులకు వెళ్లటం విరమించుకోవాలని ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఏ, అపూర్వ భరత్, సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నవరం బ్రిడ్జి నిర్మాణంకు సంబంధించిన డిజైన్ మంజూరు ఉత్వరులు త్వరలోనే వస్తాయని సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెల నుంచి శాశ్వత బ్రిడ్జి నిర్మాణం పనులు ప్రారంభం అవుతాయని, వివరించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, ఎస్సై సంతోష్ కుమార్, రెవిన్యూ సిబ్బంది,ఎం.డి.వో, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# నేలకొండపల్లి లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 375వ జయంతి వేడుకలు



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహరాజ్ 385 వ జయంతి వేడుకలను సోమవారం నేలకొండపల్లి లో మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర నాయకులు కాసాని నాగేశ్వరరావు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ స్ఫూర్తితో బహుజన రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తొలుత సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, అనంతు సత్యనారాయణ, జెర్రిపోతుల అంజని, కాసాని సతీష్, ఎడవల్లి నాగరాజు, మక్తాల రామకృష్ణ, ఎడవల్లి హుస్సేన్, గుణగంటి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కనీస వసతులు లేని నూతన పిహెచ్ సి పల్లె దవాఖాన

## వర్షం వస్తే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవుతున్న పాతర్లపాడు పి హెచ్ సి సెంటర్

## పబ్లిక్ హెల్త్ సెంటర్ అయితే ఇచ్చారు గాని వసతులను మరిచారు

## నలుగురు ప్రధాన వైద్యాధికారులు ముగ్గురు ఎం ఎల్ హెచ్ పి లు సిబ్బంది ఘనంగా ఉన్నారు వైద్యం

## వైద్యానికి తగ్గ వసతులు కరువు

## ఇది నూతన పాతర్లపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిస్థితి







తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండల పరిధిలోని వైద్య విధాన పరిషత్ లో నూతనంగా ఏర్పడిన పల్లె దవాఖాన లలో పాతర్లపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లెదవ ఖానకు కనీస వసతులు కరువై ఇబ్బందులు పడుతున్న వైద్యాధికారులు ప్రజల సౌకర్యార్థం ప్రజలకు సేవ చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రభుత్వం తిరుమలయపాలెం మండలంలో మరో పల్లె దవఖానను ఏర్పాటు చేసింది. కానీ ఆ పల్లెదవఖానకు సరైన వసతులు లేక ప్రజలకు సేవ చేయటానికి ఇబ్బందులకు గురవుతున్న డాక్టర్లు చిన్నపాటి బిల్డింగ్ లోనే ఏ వసతులు లేక అందులోనే ఇమిడి ఉండవలసిన పరిస్థితి ఏర్పడింది పల్లెదవఖానకు కావలసిన మౌలిక వసతులను ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థం ఉంచవలసిన ప్రభుత్వ అధికారులు ఉండవలసిన రీతిలో సౌకర్యాలు లేక డాక్టర్లు నానా ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితి నూతనంగా ఏర్పాటుచేసిన పి హెచ్ సి కావలసిన బిల్డింగ్ సౌకర్యం లేదు వర్షం వస్తే బిల్డింగు



కురుస్తుంది పరిస్థితి తద్వారా కరెంటు వ్యవస్థ సరిగలేక బిల్డింగ్ మొత్తం కరెంటు ఎక్కడ ముట్టుకున్న గాని కరెంట్ షాక్ తో ఇబ్బంది పడుతున్న డాక్టర్లు. పి హెచ్ సి కావలసిన బిల్డింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకొని బిల్డింగ్ మంజూరు చేయవలసిందిగా ఇక్కడి డాక్టర్లు కోరుచున్నారు. నలుగురు డాక్టర్లు ముగ్గురు ఎమ్ ఎల్ హెచ్ పి లు పదిమంది ఏఎన్ఎంలు రికార్డ్ అసిస్టెంట్ 30 మంది ఆశా వర్కర్లు ఇద్దరు అటెండర్లు స్టాఫ్ నర్సులు ఉన్న పల్లె దవాఖానకు మౌలిక వసతులు కరువై సరైన వైద్యం అందించలేక బిల్డింగ్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న వైనం పాతర్లపాడు పీహెచ్ సి సెంటర్ నుండి మెరుగైన సేవలు అందించేందుకు పిండిప్రోలు కొక్కిరేణి దమ్మాయిగూడెం జల్లేపల్లి ,హైదర్ సాయి పేట ,చంద్రు తండా, జోగులపాడు ,అజ్మీర తండా ,రావిచెట్టు తండా ,మద్రి తండా, జింకల గూడెం, గ్రామాలను కలుపుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించుటకు గాను ఇక్కడ ఏర్పాటు చేసిన పి హెచ్ సి కి ఎంత మాత్రం సౌకర్యాలు లేక ఉన్న చిన్నపాటి బిల్డింగులోనే వైద్య సేవలు అందిస్తూ ఇబ్బందులకు గురి అవుతున్న డాక్టర్లు. ప్రస్తుతము ఉన్న బిల్డింగ్ లో మంచినీటి సౌకర్యము లేదు, డాక్టర్లకు ఉండవలసిన ల్యాబ్ రూము లేదు, డ్రెస్సింగ్ రూమ్ ,లేదు పేషెంట్లు వస్తే ఉండటానికి అసలు రూమే లేదు ,మరుగుదొడ్డి వ్యవస్థ లేదు, కనీసం డాక్టర్లు వస్తే పేషెంట్లు చేతులు కడుక్కుందానికి కూడా బయటి నుంచి నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి, బిల్డింగ్ ఎక్కడికి అక్కడ పెచ్చులు ఊడి పడిపోతున్న దుస్థితి ,కరెంటు పరిస్థితి అగమ్య గోచారం ఎక్కడ పట్టుకున్నా గాని బిల్డింగ్ అంతా కరెంటు షాక్ తో నిండుకొని ఉన్న ఉన్నది. వర్షాకాలం వస్తే ఇక్కడ వైద్యం చేయటానికి అనుకూలంగా లేదు అని డాక్టర్లు గ్రామ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తపరిచినారు. పి హెచ్ సి సెంటర్ ని జల్లే పల్లి కి తరలించి ప్రజల సౌకర్యార్థమై అక్కడ నుంచి ప్రజలకు సేవలు అందిస్తే చుట్టూ ఉన్న గ్రామాలకి సెంటర్ గా ఉంటుందని ఆయా గ్రామాల ప్రజలు తమ వాదనను వినిపిస్తున్నారు పాతర్ల పాడు గ్రామం రోడ్డుకు దగ్గరగా ఉన్నది అక్కడ నుంచి వైద్య సేవలు అందించాలంటే సుదూర ప్రాంతాలకు కిలోమీటర్ల మేర చేరవలసి ఉంటుందని అదే జల్లేపల్లి లో అయితే అన్ని రకాలుగా సౌకర్యార్థం బాగా ఉంటుందని ప్రజలు వ్యక్తపరుస్తున్నారు. ఏది ఏమైనా ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన పల్లె దావకానాలను మెరుగైన వసతులు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా డాక్టర్లకు కూడా అందుబాటులో ఉండే విధంగా అన్ని హంగులతో ప్రజా వైద్యశాలను నిర్మించాలని ఇక్కడ ప్రజలు కోరుకుంటున్నారు.



# రూ.904 కోట్లతో రాజధాని గ్రామాల్లో మౌలిక వసతుల పనులు

## అమరావతిలోని కీలక ప్రాజెక్టులకు ఎస్పీవీ

## మంగళగిరిలో 'గోల్డ్ క్లస్టర్' కోసం భూ సమీకరణ

## సీఆర్డీఏ అథారిటీలో 9 ప్రతిపాదనలకు ఆమోదం

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం





నేటి శుభోదయ బ్యూరో వంశీ అమరావతి: రాజధాని అమరావతిని అనుసంధానిస్తూ కృష్ణా నదిపై నిర్మించే ఐకానిక్ వంతెనకు అద్భుతమైన డిజైన్ ఎంపిక చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంప్రదాయ కూచిపూడి నృత్య భంగిమ సహా వేర్వేరు నూతన డిజైన్లను పరిశీలించాలని సూచించారు. సోమవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 51వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం 9 ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. రాజధాని అమరావతిలో చేపట్టే వివిధ ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు ప్రత్యేక వాహక సంస్థ ఏర్పాటుకు సీఆర్డీఏ అథారిటీ తన ఆమోదాన్ని తెలియచేసింది. రాజధానిలో చేపట్టనున్న గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు, ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు, స్పోర్ట్స్ సిటీ , స్మార్ట్ ఇండస్ట్రీస్, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్డు, రోప్ వే లాంటి ప్రాజెక్టులకు ఎస్పీవీ ఏర్పాటు చేసేందుకు అంగీకారాన్ని తెలిపింది. మంగళగిరిలో గోల్డ్ క్లస్టర్ లో జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్కు ఏర్పాటుకు ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కింద భూ సమీకరణ చేసేందుకు కూడా అథారిటీ అమోదించింది. మంగళగిరిలోని ఆత్మకూరు వద్ద 78 ఎకరాల్లో గోల్డ్ క్లస్టర్ ను ఏర్పాటు చేసేందుకు భూ సమీకరణ చేయాలన్న సీఆర్డీఏ ప్రతిపాదనకు అథారిటీ అమోదాన్ని తెలియచేసింది. దీని కోసం ప్రత్యేకంగా ఎల్పీఎస్ నిబంధనలకు కూడా అథారిటి ఆమోదించింది. మరోవైపు గోల్డ్ క్లస్టర్ వద్ద ప్రత్యేక ఎకో సిస్టం వచ్చేలా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రూ.5 వేల కోట్ల మేర పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని.. 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయని సీఆర్డీఏ అథారిటి అభిప్రాయం వ్యక్తం చేసింది. రాజధాని అమరావతి పరిధిలోని 29 గ్రామ పంచాయితీల్లో డ్రెయిన్లు, నీటి సరఫరా ఇతర మౌలిక సదుపాయాల కోసం ఎల్పీఎస్ జోన్స్ క్రిటికల్ ఇన్ ఫ్రా అండ్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ కింద రూ.904 కోట్లతో పనులు చేపట్టేందుకు అథారిటీ ఆమోదం తెలిపింది. భూసమీకరణ పథకం కింద ఇచ్చే యాజమాన్య ధృవీకరణ సర్టిఫికెట్లో అసైన్డ్ అనే పదాన్ని తొలగిచేందుకు కూడా సీఆర్డీఏ అథారిటి ఆమోదాన్ని తెలిపింది. అమరావతి రాజధాని నగరంలో సివరేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు రూ. 411 కోట్లు, అలాగే వాటర్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను రూ. 376.60 కోట్లతో ఏర్పాటు చేసేందుకు అథారిటీ అంగీకరించింది. విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలకు కూడా అదనపు భూ కేటాయింపులు చేసేందుకు సీఎం అధ్యక్షతన అథారిటీ ఆమోదం తెలిపింది. విట్‌కు 100 ఎకరాలు, ఎస్ఆర్ఎంకు 100 ఎకరాల చొప్పున అదనపు భూ కేటాయింపులకు సీఆర్డీఏ అథారిటీ ఆమోదాన్ని తెలియచేసింది.

### ఈ సీజన్‌లోనే రాజధానికి ఒక రూపం

రాజధానిలో చేపట్టే నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. పనుల వివరాలను ఎప్పటికప్పుడు తెలియచేసేలా ఆన్ లైన్ లో ఉంచాలని అన్నారు. ఈ సీజన్‌లోనే నిర్మాణాలు పూర్తి చేసి రాజధానికి ఒక రూపం తీసుకురావాలన్నారు. ప్రత్యేక వాహక సంస్థ ద్వారా చేపట్టే స్పోర్ట్ సిటీ లాంటి ప్రాజెక్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు. రివర్ ఫ్రంట్ , రోప్ వే, ఇన్నర్ రింగ్ రోడ్డులను అనుసంధానించాలని సీఎం సూచించారు. రాజధాని ప్రాంతంలో కాలుష్య రహిత పరిశ్రమలు, పెట్టుబడులు వచ్చేలా చూడాలని స్పష్టం చేశారు. త్వరలోనే ప్రతిష్టాత్మక బయో ఇంజినీరింగ్ యూనివర్సిటీ కూడా అమరావతికి రానుందని సీఎం పేర్కోన్నారు. దేశంలో మరే ప్రాంతానికీ లేని భౌగోళికపరమైన సానుకూలతలు అమరావతికి ఉన్నాయని... అందుకే ఇక్కడ చేపట్టే నిర్మాణాలన్నీ ఐకానిక్ గా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతీ ప్రాజెక్టు పరిధిలోనూ ఆర్ధిక కార్యాకలాపాలు జరిగేలా ప్రణాళికలు ఉండాలని సీఎం సూచించారు. సీఆర్డీఏ అథారిటీ సమావేశానికి పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, సీఎస్ కె.విజయానంద్, పురపాలక, సీఆర్డీఏ, ఏడీసీకి చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# గణేష్ మండపాల నిర్వాహకులు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

## గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మండపాల ఏర్పాటు కొరకు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: జిల్లాలో గణేష్ మండపాల నిర్వహణకు ఉత్సవ కమిటీ సభ్యులు తెలంగాణ పోలీసు శాఖ వారు రూపొందించిన పోర్టల్ https://policeportal.tspolice.gov.in/నందు ధరఖాస్తు చేసుకోవాలని, ఆన్లైన్ ఇన్ఫర్మేషన్ అనేది కేవలం మండపాల నిర్వహణ, మండపానికి సంబంధించిన సమాచారం కొరకు మాత్రమేనని,ఈ సమాచారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత , పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడానికి పోలీసులకు సులభంగా ఉంటుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. పోలీసు శాఖ ఆన్లైన్ ద్వారానే అనుమతి మంజూరు చేయడం జరుగుతుందని, ఆ తరువాతనే వినాయక మండపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

### గణేష్ ఉత్సవ కమిటీలు పాటించవలసిన నియమ నిబంధనలు

గణేష్ మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వహకులదే. ప్రతీ మండపం వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తి చేయాలి. గణేష్ మండపాలు ప్రజా రవాణాకు,ఎమర్జెన్సీ వాహనాలకు, ట్రాఫిక్ నకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం యజమాని మరియు సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. మండపాల కమిటీ వివరాలు,బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో , శోభాయాత్ర సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలను ఏర్పాటు చేయరాదు. మండపం వద్ద 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలి. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించుకోవాలి. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా దగ్గరలో ఇసుక మరియు నీటిని అందుబాటులో ఉంచుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యంసేవించడం,పేకాట ఆడటం,అసభ్యకరమైన నృత్యాలు,అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు/పాటలు పూర్తిగా నిషేధం. మండపం వద్ద పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి,విధిగా పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. అనుమానాస్పదమైన బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు,వస్తువులు,వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి వదంతులను నమ్మకూడదని,ఎవరికైనా ఎలాంటి సందేహాలు ఉంటే వెంటనే సంబంధిత పోలీసు అధికారులను లేదా డైల్ 100 నంబర్‌ను సంప్రదించాలని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సూచించారు.

# సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు నిర్ణీత నమూనాలో సమర్పించాలి

**– స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై సమీక్షించిన అదనపు కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు నిర్ణీత నమూనాలో సమర్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రభుత్వ కార్యాలయాలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల పై విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, మన జిల్లాలో ప్రతి ప్రభుత్వ కార్యాలయ భవనాలపై, వీలున్న ప్రదేశాల్లో సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన విద్యుత్ బిల్లుల వివరాలు, రూఫ్ టాప్ ఏరియా, బిల్డింగ్ ఏజ్, యూ.ఎస్.సి. నెంబర్, క్యాటగిరి (ఎల్.టి/హెచ్.టి) వంటి వివరాలను నిర్ణీత ప్రొఫార్మాలో సమర్పించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఖమ్మం జిల్లాలో 4 వేల 700 కు పైగా ప్రభుత్వ కనెక్షన్ లు ఉన్నాయని, 30 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవకాశాలు ఉన్నట్లు విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారని అన్నారు. ప్రతి అధికారి తమ కార్యాలయ భవనం, రూఫ్ టాప్, జి.పి.ఎస్. కో ఆర్డినేట్స్, ఎలక్ట్రికల్ ప్యానెల్ వంటి అంశాల ఫోటోలు సమర్పించాలని అన్నారు. విద్యా శాఖ పరిధిలోని విద్యా సంస్థలు, సంక్షేమ శాఖ పరిధిలోని హాస్టల్స్, పర్యాటక శాఖ రిసార్ట్స్, అటవీ శాఖ కార్యాలయాలు, దేవాదాయ శాఖ పరిధిలో, పంచాయతీ రాజ్, కార్పోరేషన్ మొదలైన వివిధ శాఖల అధికారులు సోలార్ విద్యుత్ ప్యానల్ ఏర్పాటు వివరాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# “అన్నదాత సుఖీభవ”విజయోత్సవ ర్యాలీ ని జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు

**మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి**



నేటి శుభోదయ 19: మాచర్ల పట్టణంలో నిర్వహించిన “అన్నదాత సుఖీభవ” పథకాన్ని సమగ్రంగా, సమర్థవంతంగా, దిగ్విజయంగా అమలు చేసి, రైతన్నల పాలిట కల్పతరువుగా మారిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపేందుకు వందలాది ట్రాక్టర్లతో పోటేత్తి.., భారీ ర్యాలీలో పాల్గొని.., విజయవంతం చేసిన మాచర్ల నియోజకవర్గ రైతులకు, మహిళా రైతులకు, కూటమి పార్టీల నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలియజేసిన మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి. ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ రద్దు చేసిన రైతుల సంక్షేమ పథకాలన్నీంటిని కూటమి ప్రభుత్వంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అమలు అవుతున్నాయి అని అన్నారు ఈ కార్యక్రమం లో మాచర్ల నియోజకవర్గం నాయకులు మరియు కార్యకర్తలు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నాగార్జున సాగర్కు వరద ప్రవాహం



**(నేటి శుభోదయ):** భారీ వర్షాల నేపథ్యంలో శ్రీశైలం నుంచి మాచర్ల మండలం నాగార్జున సాగర్కు వరద ప్రవాహం పోటెత్తుతోంది. దీంతో అధికారులు ఆదివారం సాగర్ 22 గేట్లను ఐదడుగుల మేర పైకి ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుతం 587.50 అడుగులకు చేరింది. ప్రాజెక్టులోకి 1,99,544 క్యూసెక్కుల నీరు చేరుతుండగా 2,12,723 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# అనాథలకు పండ్లు ,పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కు చెందిన అనీఫ్ తల్లి ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఖమ్మం నాయుడుపేట చర్చిలోని అనాథాశ్రమం లో నివసిస్తున్న అనాథలకు, అంగన్వాడి కేంద్రంలోని పేద తల్లిదండ్రులకు పండ్లు రొట్టెలు నిత్యవసర సరుకులు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనీ యాంటీ కరప్షన్ డిస్టిక్ చీట్ కోఆర్డినేటర్ డాక్టర్ తోటకూర అంజమ్మ, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు గన్నజూ గోవిందమ్మ, అంగన్వాడి టీచర్ విజయ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయింపు కొరకు ప్రయత్నాలు ప్రారంభ



మాచర్ల న్యూస్ః**(నేటి శుభోదయ):** మాచర్ల పట్టణంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం కేటాయింపు కొరకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా ఈరోజు మాచర్ల మండల తహశీల్దార్ బందెల కిరణ్ కుమార్ కు ఏపీయూడబ్ల్యూజే యూనియన్ తరపున గ్రీవెన్స్ లో అర్జీని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ప్రెస్ క్లబ్ భవన ఆవశ్యకత, పడుతున్న ఇబ్బందులు గురించి తహశీల్దార్ కు వివరించారు. ఈ విషయంపై తహశీల్దార్ కిరణ్ కుమార్ సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజెయు సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి విద్యాధరణి మురళి, జిల్లా సహాయ కార్యదర్శి మాగులూరి రాంబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు పఠాన్ జాన్ ఖాన్, పులుసు శ్రీనివాసరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ దాసరి రాధాకృష్ణమూర్తి, నంద్యాల చెన్నారెడ్డి,కోవూరి శ్రీనివాసరావు, షేక్ సుభాని తదితరులున్నారు.



# గతం కంటే 6 వేల మెట్రిక్ టన్నుల అధికంగా యూరియా రైతులకు సరఫరా

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రస్తుత అవసరాలకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలి
- ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపు
- నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుంది
- ఆగస్టు 26న విదేశాలలో ఉద్యోగ అవకాశాల పై యువతకు అవగాహన కల్పన
- టాస్క్ కోర్సులలో నిరుద్యోగ యువత రిజిస్టర్ చేసుకోవాలి
- యూరియా లభ్యత, ఇందిరమ్మ ఇండ్ల, యువతకు ఉపాధి తదితర అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ఆగస్టు -18 (నేటిశుభోదయ): గత సంవత్సరం కంటే 6000 మెట్రిక్ టన్నులు అధికంగా నేటికీ రైతులకు యూరియా సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా లభ్యత, టామ్ కామ్, ఏటిసి/ఐటిఐ సీట్ల లభ్యత, టాస్క్, ఎన్.ఎ.సి వివరాలు, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డుల జారీ వంటి పలు అంశాల పై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ప్రస్తుత వానాకాలం సీజన్ లో గత సంవత్సరం కంటే నేటికీ 6 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అధికంగా సరఫరా చేశామని అన్నారు. మన జిల్లాలో వానాకాలం సీజన్ పంటకు 28 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు అ19 వేల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా చేశామని, ప్రస్తుతం మన వద్ద 2500 మెట్రిక్ టన్నుల స్టాక్ అందుబాటులో ఉందని , రేపటి వరకు 300 మెట్రిక్ టన్నుల, ఆగస్టు 24న మరో 100 మెట్రిక్ టన్నులు ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి వస్తాయని అన్నారు. రాబోయే రోజులలో జిల్లాకు యూరియా రేక్ మూమెంట్ ద్వారా కూడా స్టాక్ వస్తుందని, అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని , ముందస్తుగా స్టాక్ కొనుగోలు చేసి పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. రైతులు యూరియా బ్యాగ్ పొలాలలో ఒకేసారి కాకుండా 15 రోజులు గ్యాప్ ఇచ్చి చల్లితే మరింత మెరుగ్గా ఫలితాలు ఉంటాయని కలెక్టర్ తెలిపారు. గత పది రోజులుగా ఆర్.ఎఫ్.సి.ఎల్ నుంచి 1500 మెట్రిక్ టన్నులు రోడ్డు మార్గం ద్వారా ప్రత్యేకంగా తెచ్చుకున్నామని అన్నారు. ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాలలో మహారాష్ట్రా లకు అక్రమంగా కొంత యూరియా తరలి వెళ్తుందని సమాచారం అందిందని, ఆ నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా పెద్దపల్లి జిల్లాలో కూడా అవసరమైన చోట చెక్ పోస్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో 6400 పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని, ఇప్పటి వరకు 3926 లబ్దిదారులు ఇండ్లకు ముగ్గు పోసుకున్నారని, 1466 వరకు బేస్మెంట్ వరకు నిర్మాణాలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆధార్ నెంబర్ ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని, ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాలలో డబ్బులు జమ అవుతున్నాయని, ఇప్పటివరకు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఖాతాలలో 19 కోట్ల 52 లక్షలు జమ అయ్యాయని అన్నారు .పేద ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించేందుకు వీలుగా స్వశక్తి మహిళా సంఘాల నుంచి 4 కోట్ల 9 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, మహిళా సంఘం లో సభ్యత లేని 10 మంది నిరు పేద కుటుంబాలకు కలెక్టరేట్ నుంచి లక్ష రూపాయలు చొప్పున రుణం కింద అందించామని కలెక్టర్ తెలిపారు. మన జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుక 5 రూపాయల 50 పైసలకే సరిపడా చేస్తున్నామని , మేస్త్రి కూడా ఎక్కువగా డబ్బులు తీసుకోకుండా జాగ్రత్తలు పాటించామని, ఇసుక, మట్టి ఉచితంగా సరఫరా చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకొని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణం పనులు గ్రౌండ్ చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో నూతనంగా మంజూరు చేసిన 12 వేల 165 మంది కుటుంబాలకు రేషన్ కార్డులు జారీ చేశామని, మరో 30 వేల సభ్యుల కొత్తగా రేషన్ పరిధిలోకి చేర్చడం జరిగిందని, మీసేవ కేంద్రాలు, ప్రజా పాలన కేంద్రాల ద్వారా వచ్చే నూతన దరఖాస్తులను కూడా పరిశీలిస్తున్నామని, నిరంతర ప్రక్రియల రేషన్ కార్డుల జారీ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం జిల్లాలో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. అగ్ని వీర్ క్రింద సైన్యంలో ఎంపిక అయ్యేందుకు ఆసక్తి గల 200 అభ్యర్థులకు సింగరేణి ఎన్టీపీసీ సహకారంతో ఉచితంగా శిక్షణ అందిస్తున్నామని అన్నారు. టామ్ కామ్ క్రింద విదేశాలలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాల కోసం ఆసక్తి గల యువకులు ముందుకు వస్తే జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. విదేశాలలో ఉన్న ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఆగస్టు 26న కలెక్టరేట్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశామని, దీని జిల్లాలోని నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. న్యాక్ కేంద్రం ద్వారా వినోద రంగంలో మూడు నెలల అందిస్తున్నామని, దీనికి చెల్లించాల్సిన ఫీజులో జిల్లా యంత్రాంగం నుంచి కొంత సబ్సిడీ అన్నారు. పెద్దపల్లి రీజినల్ టాక్ కేంద్రం ద్వారా కోర్సులు నేర్చుకున్న యువతకు మల్టీనేషనల్ కంపెనీలలో 3 నుంచి 7 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగాలు లభిస్తున్నాయని, డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాల నుంచి పాసైన నిరుద్యోగులు ముందుకు వచ్చి కోర్సులకు టాస్క్ కోర్సులలో రిజిస్టర్ కావాలని అన్నారు. ఐటిఐ, ఏటీసీ కేంద్రాలలో అవసరమైన ఆధునిక యంత్రాలను అందుబాటులో పెట్టామని, ఈ కోర్సులలో సీటు కోసం ఆగస్టు దరఖాస్తుల స్వీకరిస్తామని, టాటా గ్రూప్ సహకారంతో ఏటీసీ కేంద్రాలను నడుపుతున్నామని, ఈ కోర్సులు చేసిన యువతకు మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని అన్నారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అప్రమత్తతో అధికార యంత్రాంగం ఉందని, 4 కల్వర్టు లు వరదల్లో మునగగా, 2 దెబ్బతిన్నాయని వీటి మరమ్మత్తుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఎల్లంపల్లి నుంచి వస్తున్న వరదను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, వివిధ పాత్రికేయులు,తదితరులు పాల్గొన్నారు.

# వెండికొండ సిద్దేశ్వర స్వామికి అభిషేకం:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్ర నగర్,ఆగస్టు18(నేటి శుభోదయ): శ్రావణమాసంలో శివాలయంలో శివయ్యను కొలిస్తే కుటుంబం సుబ్బక్షంతో పాటు యావత్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. సోమవారం శంషాబాద్ మున్సిపాలిటీలోని సిద్దుల గుట్ట శ్రీ వెండికొండ సిద్దేశ్వర స్వామిని శ్రావణమాసం చివరి సోమవారం జాతర,ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు. ఈ పూజలో ఆయన శివయ్యకు అభిషేకము నిర్వహించి,ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పండితులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా భక్తులకు అన్న ప్రసాదాన్ని స్వయంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా,చంద్రారెడ్డి,శంషాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,మాజీ పిఎస్ ఇఎస్ చైర్మన్ కోలన్ మహేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,ఆర్ జిఐ ఏసిపి శ్రీకాంత్ గౌడ్,సీఐ బాలరాజ్,మాజీ కౌన్సిలర్లు పిల్లనగ్రావి సంజయ్ యాదవ్,ఆయిల్ కుమార్,శ్రీకాంత్,శ్రీనివాస్ గౌడ్,కొలమొన్ని శ్రీనివాస్,మేకల వెంకటేష్,చేవెళ్ల ప్రసాద్,పడ పతి పరమేశ్వరి నరేందర్,కొత్త నరసింహ,అడియాల అరుణ్ కుమార్,శంకర్ రెడ్డి,చక్రధర్ రెడ్డి,మడుగు పండరి గుప్తా,స్థానిక నాయకులు,కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ హామీలకు పూర్తిస్థాయిలో కార్యరూపం..!



**మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి**

నేటి శుభోదయ 19: కూటమి ప్రభుత్వ మంత్రులు ఇచ్చిన హామీలన్నీ పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చుతున్నాయని ప్రభుత్వ హామీల కమిటి సభ్యులు, మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మీడియాకు తెలిపారు. సోమవారం ఏపీ అసెంబ్లీ కమిటీ సమావేశ మందిరంలో ప్రభుత్వ హామీల కమిటీ చైర్మన్ కామినేని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. శాసన సభలో మంత్రులు అభివృద్ధి పనులపై ప్రజలకు ఇచ్చిన హామీలు, చేసిన వాగ్దానాలపై తయారు చేసిన ప్రణాళికలపై చర్చిచడం జరిగిందని ఆయన వెల్లడించారు. అభివృద్దే ధ్యేయంగా ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని.., ఇచ్చిన ప్రతి హామీ అమలు అవుతోందిని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇచ్చిన హామీల్లో దాదాపు 90 శాతం పైగా అమలైయ్యాయని వివరించారు. అలానే ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని.., మౌళిక వసతులు, మానవనరుల కల్పనలో సింహభాగం నిధులు ఖర్చు చేస్తోందని ఆయన చెప్పారు.

# కనుల పండుగగా పోచమ్మ బోనాలు



ఆమనగల్లు,ఆగస్ట్18(నేటి శుభోదయ):ఆమనగల్లు పట్టణ కేంద్రంలో మాల కులస్థుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోనం కుండలను అలకరించి మహిళలు నూతన వస్త్రాలు ధరించి బోనాలను నెత్తిన పెట్టుకొని పుర వీధుల గుండా ఊరేగిస్తూ కనుల పండుగగా డప్పు వాయిద్యాలతో, పూనకాలతో ఆడపడుచులు అమ్మ వారి ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో కుల సంఘం నాయకులు కాలే మల్లయ్య,చెన్నకేశవులు, ఏనుముల్ల రమేష్,గోరటి దేవేందర్,గోరటి యాదగిరి, వడ్డెమోని శివకుమార్,కాలే శివ,ప్రకాష్,చెన్నకేశవులు,తలారి కుమార్,లండం శేఖర్,ప్రశాంత్,మహేష్,ప్రవీణ్, భక్తులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# రేపు వినుకొండ మార్కెట్ యార్డు వేదికగా మెగా కిసాన్ మేళా

**సాగు సమస్యలకు పరిష్కారాలు చూపడమే లక్ష్యమన్న చీఫ్ విప్ జీవీ**



**(నేటి శుభోదయ):** సాగు రంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు చూపడమే లక్ష్యంగా వినుకొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వేదికగా మంగళవారం మెగా కిసాన్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. వసాయ రంగంలో నూతన పద్ధతులు, యాంత్రీకరణ ప్రాధాన్యం తెలియజెప్పేలా ఈ సరికొత్త వేడుకకు ఏర్పాట్లు చేస్తున్నామన్నా రు. సాగు, రైతుల సమస్యలకు సంబంధించిన వివిధ అంశాల్లో నిపుణులైన శాస్త్రవేత్తల్ని ఒకే వేదికపైకి తీసుకొచ్చి పరిష్కారాలు చూపిస్తామన్నారు. సోమవారం ఈ మేరకు వీడియో విడుదల చేసిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆధునిక వ్యవసాయం, రైతుల ఆర్థిక ప్రగతి ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు, వారి తలసరి ఆదాయం పెంచడం, అప్పు తీర్చి ఆనందంగా ఉంచాలన్నదే తన ఆలోచనని తెలిపారు. మెగా కిసాన్ మేళాకు ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి సీనియర్ శాస్త్రవేత్తలు హాజరవుతున్నారని, వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలు, పండ్ల తోటల పెంపకంలో మెళుకువలు, ఆధునిక యంత్రాలు, సాగుపద్ధతులు, కొత్త వంగడాలు, అధిక దిగుబడి సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలు తెలియజేస్తారన్నారు. సస్య రక్షణ, వ్యవసాయ అనుబంధ రంగాలైన డెయిరీ, ఫౌల్ట్రీ, మత్స్యకారుల, గొర్రెల పెంపకం, నేత, గీత కార్మికులకు ఆయా రంగాల్లో అధిక లాభాలు సాధించడం ఎలా అనే అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రకృతి వ్యవసాయం, పశుసంవర్ధక, పట్టుపరిశ్రమ, బిందుసేద్యం, ఉద్యాన తదితర శాఖలు, వివిధ రకాల ఆధునిక యంత్రాలు, రైతులకు అవసరమైన పరికరాలు, ఎరువులు, బ్యాంక్ సేవలు, డ్రోన్లకు సంబంధించి 150 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. డ్రోన్, ట్రాక్టర్ స్ప్రేయర్లతో మందుల పిచికారీపై అవగాహన కల్పించడమే కాక రైతుల సందేహాలు శాస్త్రవేత్తలు నివృత్తి చేస్తారని చెప్పారు. వేలాది మంది రైతు సోదరులు తరలివచ్చి మెగా కిసాన్ మేళాను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు రైతులతో కలిసి ట్రాక్టర్లతో ర్యాలీగా వెళ్లడం జరుగుతుందన్నారు. ఉదయం 10 గంటలకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు మెగా కిసాన్ మేళా ప్రారంభిస్తారని పేర్కొన్నారు. రైతులకు విజ్ఞానం, అధిక దిగుబడులు సాధించి ఎక్కువ లాభాలు పొందడానికి ఈ మెగా కిసాన్ మేళా ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

# వరద పరిస్థితిపై ముందస్తు అంచనాకు సిసి కెమెరా ల ద్వారా పర్యవేక్షణ

**– జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి – 24/7 సిసి కెమెరాలతో పటిష్ట నిఘా**

**ఆకేరు, మున్నేరు వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: గత సంవత్సర అనూహ్య వరదలను దృష్టిలో పెట్టుకొని ముందస్తు జాగ్రత్తలకు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆకేరు, మున్నేరు ల వద్ద ఏర్పాటుచేసిన సిసి కెమెరా ల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ గత సంవత్సర అనూహ్య వరదల దృష్ట్యా ముందస్తుగానే వరద పరిస్థితి తెలుసుకొని, సహాయక చర్యలు చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై వరదల గురించి, ముందస్తుగా తెలియడానికి ఆకేరు వాగుకు సంబంధించి తిరుమలాయపాలెం మండలం తిప్పారెడ్డిగూడెం వద్ద, మున్నేరు కు సంబంధించి డోర్నకల్ వద్ద సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరాలు ఏర్పాటుచేసి, 24/7 గంటలు పర్యవేక్షణ చేయనున్నట్లు తెలిపారు. ఇట్టి కెమెరా లను కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్, కలెక్టర్ ఛాంబర్ కు అనుసంధానం చేసి, 24 గంటలు నీటి ప్రవాహం ప్రత్యక్షంగా చూస్తూ, ప్రమాద పరిస్థితిని ముందస్తుగా అంచనా వేసి, అవసరమైతే ముంపు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా నష్టం వాటిల్లకుండా సురక్షిత ప్రాంతానికి లేదా పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లేలా చర్యలు చేపట్టవచ్చన్నారు. ఇట్టి కెమెరా తో అధికారులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా పరిస్థితి ని పర్యవేక్షణ చేయవచ్చన్నారు. ఇప్పటికే మున్నేరు, ఆకేరు నదుల పరివాహక ప్రాంతాల సంబంధిత అధికారులతో వర్షం, వరద పరిస్థితిపై సమాచారం ఎప్పటికప్పుడు సేకరిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. సిసి కెమెరాల ఏర్పాటుతో అధికారులు, లష్కర్ తదితర సిబ్బంది క్షేత్రస్థాయిలో ఉంటూ, ప్రమాద పరిస్థితులను ఎదుర్కొనే అవసరం ఉండదన్నారు. ఖమ్మం కాల్వ ఒడ్డు లోని ఇదే తరహా సోలార్ డే అండ్ నైట్ విజన్ కెమెరా ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. నిరంతరం ఆకేరు, మున్నేరు ప్రవాహం, నీటి మట్టం కెమెరాల ద్వారా చూస్తూ, ముంపు ప్రాంతాల ప్రజలకు వరదల వల్ల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎంతో వెసులుబాటు కలుగుతుందని, అధికారులకు ముందస్తుగా సహాయ చర్యలు చేపట్టుటకు, ప్రజలు సురక్షితంగా ఉండే అవకాశం వుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఇర్రిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు తదితరులు ఉన్నారు.





## తెలంగాణ విశ్వవిద్యాలయ పరిధిలో పిజి పరీక్షలను పరిశీలించిన వైస్ ఛాన్సలర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు18(నేటి శుభోదయ): తెలంగాణ యూనివర్సిటీలో జరుగుతున్న రెండవ రోజు ఎం.ఏ/ ఎం కాం/ ఎం.ఎస్సీ / ఎంబీఏ/ ఎల్.ఎల్.బి /ఇంటగ్రేటెడ్ పీజీ కోర్సుల రెండవ,నాల్గవ సెమిస్టర్ పరీక్షలను ఈ రోజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో వైస్- ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.యాదగిరి లు ఆకస్మిక తనిఖీ చేసి పరీక్ష నిర్వాహణ ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేసినారు.ఈ తనిఖీ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ప్రవీణ్ మామిడాల,కంట్రోలర్ ప్రొఫెసర్ కే.సంపత్ కుమార్,ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ వాసం చంద్రశేఖర్ తదితరులున్నారు.ఉదయం జరిగిన పరీక్షకు 2357మంది విద్యార్థులకు గాను 2228 మంది విద్యార్థులు హాజరైనారు 129 మంది విద్యార్థులు గైరాజరైనారు. మధ్యాహ్నం జరిగిన బి.ఎడ్/ బి.పి ఎడ్ పరీక్షకు 1487 మంది విద్యార్థులకు గాను 1418మంది విద్యార్థులు హాజరైనారని 69మంది విద్యార్థులు గైరాజ రైనారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఘంటా చంద్రశేఖర్ తెలిపారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### ఏఓ ఆధ్వర్యంలో సొసైటీ లో యూరియా పంపిణీ

### రైతులు అవసరం మేరకే యూరియా ఉపయోగించాలి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని



వ్యవసాయ అధికారిణి యం రాధ హెచ్చరించారు. సోమవారం మండలంలోని రాజరాంపేట పిఏసిఎస్ లో పలు రికార్డులను పరిశీలించారు. సొసైటీ లో ఏఓ ఆధ్వర్యంలో యూరియా పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏఓ వాణి మాట్లాడుతూ స్టాక్ బోర్డు ప్రతి రోజూ అప్డేట్ చేయాలని ఆదేశించారు. రిజిష్టర్ లను సక్రమంగానిర్వహించాలన్నరు. అవసరం మేరకే రైతులు యూరియా ఉపయోగించాలన్నారు. ఎక్కువ మోతాదులో యూరియా వినియోగిస్తే భూసారం తగ్గిపోయి పంట దిగుబడి తగ్గుతుందన్నారు. పైనంపల్లి, మంగాపురంతండా బోదులబండ సొసైటీల్లో యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లు దుర్గాభవాని, అవినాష్, శ్రీకాంత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎడ్మ కిష్టన్న వర్ధంతి



ఆమనగల్లు,ఆగస్ట్18(నేటి శుభోదయ):రైతు భాంధవుడు,కరెంటు కిష్టన్నగా పిలుచుకునే మా అభిమాన నాయకుడు,మాజీ శాసనసభ్యులు దివంగత ఎడ్మ కిష్టా రెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా అమనగల్లు పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తి బాలస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్,బిఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షులు, గిరిజన సంఘాల రాష్ట్ర నాయకులు డా.పత్య నాయక్,మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్,యూత్ వింగ్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్,వైస్ ప్రెసిడెంట్ పూసల భాస్కర్,ఎస్సి సెల్ ప్రెసిడెంట్ లందం యాదయ్య,బిఆర్ఎస్ మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్,ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ రమేష్ నాయక్,విఠాయిపల్లి రమేష్,కుద్దుస్,మణిపాల్,మల్లేష్,రావుఫ్,వడ్డె జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 21 లోపు భవిత కేంద్రాలలో ఫిజియో థెరపిస్టు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి



మంథని /పెద్దపల్లి, ఆగస్టు -18 (నేటిశుభోదయ): ఆగస్టు 21 లోపు భవిత కేంద్రాలలో ఫిజియో థెరపిస్టు సేవలు అందించేందుకు దరఖాస్తుల ఆహ్వానం ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. అంతర్గాం, ఎలిగేడు, జూలపల్లి , ఓదెల, పెద్దపల్లి రామగిరి,రామగుండం ,శ్రీరాంపూర్ ,సుల్తానాబాద్ మండల భవిత కేంద్రాలలో విద్యార్థులకు ఫిజియోథెరపీ సేవలు అందించేందుకు ఆసక్తి, అర్హత గల ఫిజియోథెరపీస్టు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఫిజియోథెరపీ డిగ్రీ (బిపీటీ)/ఎంపీటీ విద్యార్హత ఉన్న స్థానికులు అర్హులు అవుతారని, క్యాంపు 1:00 కి వెయ్యి రూపాయలు చొప్పున నిర్వహించే విధంగా అవర్స్ బేస్ గా పని చేయాల్సి ఉంటుందని, ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 21 లోపు తమ దరఖాస్తులను సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రూమ్ నెంబర్ 320 లో ఉన్న జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని, మరిన్ని వివరాలకు సమన్వయకర్త 9502746161 నెంబర్ నందు సంప్రదించాలని విద్యాశాఖ అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రామదేవతలకు బోనంతో నైవేద్యం సమర్పించడం మన ఆచారం

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

### కేశంపేట మండల కేంద్రంలో పోచమ్మ బోనాల మహోత్సవం





కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): గ్రామదేవతలకు బోనంతో నైవేద్యం సమర్పించడం మన ఆచారమని బోనాల సమర్పణ వల్ల గ్రామ దేవతలు శాంతించి అంటువ్యాధులు రాకుండా కాపాడుతారని మనందరి విశ్వాసమని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి అన్నారు. కేశంపేట మండల కేంద్రంలో పోచమ్మ బోనాల మహోత్సవం సందర్భంగా అమ్మవారి బోనాల ఊరేగింపులో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తలసాని వెంకటరెడ్డి, పోమల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,లింగందాన ఉప సర్పంచ్ సుదర్శన్ గుప్తా,నాగిల్ల వెంకటేష్,ప్రవీణ్ రెడ్డి,మురళి,సతీష్, నక్క గోపాల్,పిల్లి అమరేష్, బైకని శేఖర్, దశరథ్,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం
- రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి
- పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు
- యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల




మంథని/పెద్దపల్లి, ఆగస్టు- 18 ( నేటి శుభోదయ): వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు తో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు. చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు. మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు. రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు.

### ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నుల

యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. యూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు.



యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం వంటి కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కొరత ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు. రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన ,పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు. యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులు ముందస్తుగా కొనుగోలు చేసి స్టాక్ పెట్టుకోవద్దని, ప్రస్తుత అవసరాల కోసం మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు. యూరియా అవసరం ఉన్న పరిశ్రమలు జిల్లాలో ఉంటే వాటిని ఆకస్మిక తనిఖీ చేయాలని, వ్యవసాయ సంబంధిత ఎరువులను పరిశ్రమల కోసం వినియోగిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు. జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డి.సి.పి.కరుణాకర్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి. శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లాలో యూరియా కొరత లేదు : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### గతం కంటే అధికంగా 3250 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా

### ప్రస్తుత అవసరాలకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలి

### 15 రోజులకు ఒకసారి 2 దఫాలుగా యూరియా చల్లితే మెరుగైన ఫలితాలు

### యూరియా సరఫరాపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో సమృద్ధిగా యూరియా అందుబాటులో ఉందని, గత సంవత్సరం కంటే నేటికీ 3250 మెట్రిక్ టన్నుల యూరియా అదనంగా రైతులకు సరఫరా చేసామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోనీ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో యూరియా లభ్యత, సరఫరాపై సంబంధిత జిల్లా, మండల వ్యవసాయ అధికారులు, ఏఈఓలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్ అధికారులు, పోలీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుతం 2700 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని, రైతులు అనవసరంగా గందరగోళానికి గురి కావద్దని అన్నారు. రైతులు ప్రస్తుత అవసరాలకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలని అన్నారు. ఎకరం భూమికి బస్తా యూరియా వేయాల్సి వస్తే ఒకేసారి వేయకుండా 15 రోజులలో 2 దఫాలుగా యూరియా చల్లడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని, దీనిపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల నుంచి రైతుల అవసరం మేరకు మాత్రమే యూరియాను అమ్మేలా చూడాలని అన్నారు. కల్లూరు, తల్లాడ ప్రాంతంలో మరింత మానిటరింగ్ అవసరమని అన్నారు. ఏ.ఈ.ఓ లతో సమన్వయం చేసుకుంటూ లైన్లు లేకుండా సజావుగా యూరియా అమ్మాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు తన పరిధిలో రైతులు ఒకేసారి రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులు చెప్పులు లైన్ లో పెడ్తున్నారు అనే పరిస్థితి ఉంటే సంబంధిత సొసైటీ అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని, రైతులు నిర్దేశించిన టైంలో వచ్చి 10 నుంచి 15 నిమిషాలలో యూరియా తీసుకొని వెళ్లేలా ఉండాలని అన్నారు. యూరియాను అధికంగా కొంటున్న, తరచుగా కొంటున్న వారిని గుర్తించాలని అన్నారు. సన్న, చిన్నకారు రైతులకు యూరియా బ్యాగుల సరఫరాను ప్రాధాన్యతగా చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా డైవర్ట్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి రోజు యూరియా స్టాక్ వివరాలు అందరికి తెలియజేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా ఒక చోట అధిక సంఖ్యలో రైతులు యూరియా కోసం వస్తే ఇతర ప్రాంతాల నుంచి స్టాక్ తీసుకుని వచ్చి పంపిణీ చేయాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ రైతులు ధర్నా చేయాల్సిన అవసరం లేదని అన్నారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా సేల్ పెంచాలని అన్నారు. యూరియా అందుబాటులో ఉన్న కొంత మంది కావాలని తప్పుడు ప్రచారాలు చేసి రైతులతో ధర్నా చేయించాలని చూస్తున్నారని, అవసరం ఉన్న చోట స్టాక్ కేటాయించి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య,జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

### పాపన్న గౌడ్ ఆశయాలు కొనసాగిస్తాం వెల్జాల్ గౌడ సంఘం నాయకులు

నేటిశుభోదయ/తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళుల్లు అనిపించారు.వెల్జాల్ గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ... సామాన్య కుటుంబంలో పుట్టి చరిత్ర సృష్టించిన బహుజన వీరుడు నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించిన అలుపెరగని పోరాట యోధుడు భూస్వాముల దోపిడీకి వ్యతిరేకంగా అసమాన పోరు చేసిన ధీరుడు మొఘలాయిల పెత్తనంపై సమర శంఖారావాన్నిపూరించి గోల్కొండ కోటాపై జెండాను ఎగరేసిన తొలి తెలుగు చక్రవర్తి! వందల ఏండ్ల క్రితమే అణగారిన ప్రజల ఆత్మ గౌరవాన్నివెలుగెత్తి చాటుతూ, సామాజిక న్యాయాన్నిఅమలు చేసిన సమరసేనాని, తొలి బహుజన చక్రవర్తి శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా ఆమహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన గౌడ సంఘం నాయకులు త్వరలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్జాల్ గ్రామ గౌడ నాయకులు ఆయిల్ నరేందర్ గౌడ్, తిరుమణి ప్రకాష్ గౌడ్,గోవర్ధన్ గౌడ్,లచ్చయ్య గౌడ్, కృష్ణయ్య గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ గౌడ్,వెంకటేష్ గౌడ్,యుగేందర్ గౌడ్,రాఘవేందర్ గౌడ్,అభిలాష్ గౌడ్,సత్యం గౌడ్,తిరుపతయ్య గౌడ్,సాయికుమార్ గౌడ్,శ్రీశైలం గౌడ్, మారుతి గౌడ్,రవి గౌడ్,అనిల్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, అజయ్ గౌడ్,గ్రామ పెద్దలుమల్లకేడి అంబాజీ,అజీజ్, సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పొద్దుటూరు అశోక్,,రాజు,ఆరిఫ్ విజయ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620